PEOPLES DAIRY
RNI NO: TEL/TEL/2009/28544
# పీపుల్స్ డైరీ
విలువలతో కూడిన నిఖార్సయిన జర్నలిజం

WANTED
రిపోర్టర్స్ కావలెను
తెలుగు రాష్ట్రాల్లో పీపుల్స్‌డైరీ దినపత్రికలో పనిచేయుటకు మండలాలు, నియోజకవర్గాల వారీగా విలేకరులు కావలెను.
తెలుగు భాషపై పట్టు ఉండి రాజకీయ, సామాజిక అంశాలపై రాయగల నేర్పు కలిగిన అభ్యర్థులు క్రింది నెంబర్‌లలో సంప్రదించండి.
Cell : 6309623380, 9618509859

సంపుటి : 15 సంచిక : 165 | Vol : 15 Issue : 165 | Editor : KONDAPARTHI KIRAN CELL : 6309623380 | కరీంనగర్, గురువారం 6 నవంబర్ 2025 Karimnagar, Thursday 6 November 2025 | TELANGANA & ANDHRA PRADESH | పేజీలు : 08 వెల రూ : 4-00 | Pages : 08 Price : 4-00

# 'పచ్చ' ఓట్లపై ఆశలు..

- జూబ్లీహిల్స్‌లో టీడీపీ సానుభూతి పరుల ఓటు ఎవరికో?
- ఈ నియోజక వర్గంలో భారీగా టీడీపీ సపోర్టర్స్
- వీళ్ల ఓట్లపై కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ నజర్
- గెలుపు, ఓటములను డిసైడ్ చేసే ఛాన్స్
- తమవైపే ఉంటారని ఎవరికి వారే ధీమా...




పీపుల్స్‌డైరీ-పొలిటికల్ బ్యూరో : జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక పోరు హోరా హోరీగా మారుతోంది. మూడు ప్రధాన పార్టీలు గెలుపును ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్నారు. సీఎం రేవంత్ ఎలాగైనా ఈ సీటు గెలిచేందుకు మంత్రులను బరి లోకి దించారు. తానే స్వయంగా ప్రచారం చేస్తున్నారు. ప్రతీ వర్గం ఓట్లు కీలకం అవుతున్నాయి. దీంతో, సామాజిక వర్గాల వారీగా ఆకట్టుకునేందుకు నేతలు ప్రయత్నాలు చేస్తున్నారు. జూబ్లీహిల్స్ లో టీడీపీ.. జనసేన సానుభూతి పరులు ఉన్నారు. వీరి మద్దతు ఎవరికి అనేది ఇప్పుడు కీలకంగా మారుతోంది. ఫలితంలో వీరి నిర్ణయం కీలక భూమిక పోషించనుంది. జూబ్లీహిల్స్ లో సామాజిక సమీకరణాలు కీలకంగా మారాయి. ప్రధాన పార్టీలు వర్గాల వారీగా ఓటర్ల ను ఆకట్టుకునేందుకు అన్ని వర్గాల నేతలను ప్రచారంలోకి దించాయి. సామాజిక వర్గాల వారీగా ఓటర్ల వద్దకు నేతలు వెళ్తున్నారు. మద్దతు కోరుతున్నారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో టీడీపీ పోటీ చేయకపోవటంతో.. రేవంత్ కోసం ఆ పార్టీ సానుభూతి పరులు కాంగ్రెస్ కు అండగా నిలిచారు. ఇక, ఇప్పుడు జూబ్లీహిల్స్ లో టీడీపీ సానుభూతి పరుల సంఖ్య ఎక్కువగానే ఉంది. (మిగతా 2లో...)

## భక్తి యాత్రలో విషాదం

కర్ణాటకలో కారు-వ్యాన్ ఢీ..

నలుగురు తెలంగాణవాసుల మృతి

విషాదాన్ని నింపుతున్న వరుస ప్రమాదాలు



పీపుల్స్‌డైరీ-బీదర్ : కర్ణాటక రాష్ట్రంలోని బీదర్ జిల్లా హల్లిఖేడ్ సమీపంలో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. కారు, వ్యాన్ ఢీ కొన్న ఘటనలో నలుగురు తెలంగాణ వాసులు ప్రాణాలు కోల్పోగా.. మరొకరు తీవ్రంగా గాయపడ్డారు. వీరంతా గణగాపూర్‌లోని శ్రీ దత్తాత్రేయ స్వామి ఆలయానికి వెళ్లి.. తిరిగి స్వగ్రామానికి వస్తుండగా ఈ ప్రమాదం సంభవించిందని తెలుస్తోంది. ఈ అనూహ్య దుర్ఘటనతో తీవ్ర విషాదం నెలకొంది. కారు వేగంగా వస్తున్న వ్యాన్‌ను ఎదురెదురుగా ఢీకొట్టడంతో ప్రమాదం జరిగినట్టు చెబుతున్నారు. కారు కూడా పూర్తిగా ధ్వంసమైనట్టు తెలుస్తోంది. మృతులు సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ మండలం జగన్నాథ్‌పూర్ గ్రామానికి చెందినవారుగా గుర్తించారు. వీరంతా దత్తాత్రేయ స్వామి ఆలయానికి వెళ్లి తిరిగి స్వగ్రామానికి వస్తుండగా ఈ ప్రమాదం జరిగినట్టు వాపోతున్నారు. హల్లిఖేడ్ పోలీసు అధికారులు ఘటన స్థలానికి చేరుకుని, మృతదేహాలను వెలికి తీసి పోస్ట్‌మార్టం కోసం ఆసుపత్రికి తరలించారు. (మిగతా 2లో...)

## మొదలైన పులుల లెక్కింపు కార్యక్రమం

**ఆసక్తి ఉన్న వారు దరఖాస్తు చేసుకోవాలని ప్రకటన**

**పూర్తి వివరాల కోసం వెబ్‌సైట్‌ను దర్శించండి**

పీపుల్స్‌డైరీ-హైదరాబాద్ : మీకు వన్యప్రాణులంటే ఇష్టమా.. అడవిలో తిరిగి రావాలని భావిస్తున్నారా.. అయితే మీలాంటి వారి కోసం తెలంగాణ ప్రభుత్వం సరికొత్త కార్యక్రమాన్ని తీసుకు వచ్చింది. అడవిలో తిరుగుతు.. పులలతో పాటు ఇతర వన్యప్రాణులను లెక్కించే అవకాశం కల్పిస్తోంది. ఈమేరకు వన్యప్రాణుల సంరక్షణ అధికారి ఈలు సింగ్ మేరు మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ కార్యక్రమం కోసం నవంబర్ 3 నుంచే దరఖాస్తుల స్వీకరణ ప్రారంభం అయ్యింది. నవంబర్ 22వ తేదీతో గడువు ముగియనుంది. ఆసక్తి ఉన్నవారు ఆ లోపు దరఖాస్తు చేసుకోవాలని అధికారులు తెలిపారు. అఖిల భారత పులుల లెక్కింపు (ఏఐటీఈ) 2026లో భాగంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ఈలు సింగ్ తెలిపారు. యువత, విద్యార్థులు, వన్యపాణి అభిమానులు.. వాలంటీర్లుగా ఈ కార్యక్రమంలో పాల్గొనాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమం ప్రపంచంలోనే అతిపెద్ద వన్యప్రాణి సర్వేగా రికార్డు సృష్టించనుందన్నారు. 2022 లెక్కల ప్రకారం.. దేశంలో పులుల సంఖ్య 3,967గా ఉంది.

ఈ సారి రాష్ట్రంలోని సుమారు 26,000 చదరపు కిలోమీటర్ల అటవీ ప్రాంతంలో ఈ వన్య ప్రాణి సర్వే కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. వచ్చే సంవత్సరం అనగా 2026, జనవరి 17వ తేదీ నుంచి ఈ పులుల గణన కార్యక్రమం ప్రారంభం (మిగతా 2లో...)

## అంచనాలను మించి ఆదాయం

- జీఎస్టీ వసూళ్లలో తెలంగాణ ముందంజ ..
- 10 శాతం వృద్ధి, దేశంలోనే టాప్ 2 స్టేట్‌గా రికార్డ్

పీపుల్స్‌డైరీ-హైదరాబాద్ : సవరించిన వస్తు, సేవల పన్ను (జీఎస్టీ) రేట్ల కారణంగా వస్తువుల ధరలు దిగివచ్చాయి. కొన్ని వస్తువులపై జీఎస్టీని పూర్తిగా తొలగించగా.. మరికొన్నింటి శ్లాబులు తగ్గించారు. అయితే దీనివల్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు పన్నులు తగ్గుతాయని.. నష్టాలు కూడా వచ్చే అవ కాశం ఉందని నిపుణులు అంచనాలు వేశారు. అయితే జీఎస్టీ పన్ను రేట్లు తగ్గినా.. వసూళ్లు మాత్రం తగ్గట్లేదు. జీఎస్టీ రేట్ల హేతుబద్ధీకరణ వల్ల లబ్ధి పొందిన అతిపెద్ద రాష్ట్రాలలో తెలంగాణ ఒకటిగా నిలిచింది. తాజా 'ఎకోరాప్' నివేదిక ప్రకా రం.. జీఎస్టీ వసూళ్లలో అనూహ్య వృద్ధిని నమోదు చేసి దేశంలోనే రెండో స్థానం దక్కించుకుంది.

జీఎస్టీ రేట్ల పునర్వ్యవస్థీకరణ తర్వాత ఆదాయంలో 7 శాతం నష్టాన్ని అంచనా వేసిన తెలంగాణ రాష్ట్రం.. దానికి భిన్నంగా 10 శాతం వృద్ధిని నమోదు చేసింది. 2025 అక్టోబర్ నెలలో తెలంగాణ జీఎస్టీ ద్వారా రూ.5,726 కోట్లు వసూలు చేసింది. ఇది అంతకుముందు సంవత్సరం (2024 అక్టోబర్) వసూలు చేసిన రూ.5,211 కోట్లతో పోలిస్తే 10శాతం అధికం. రాష్ట్రం అంచనా వేసిన నెలవారీ రూ.583 కోట్ల నష్టానికి బదులు.. ఏకంగా రూ.783 కోట్ల లాభాన్ని నమోదు చేసింది. ఎకోరాప్ నివేదిక ప్రకారం.. 2025-26 ఆర్థిక సంవత్సరంలో తెలంగాణ 8-9 శాతం వార్షిక జీఎస్టీ వృద్ధి రేటును

(మిగతా 2లో...)



## పట్టాలపై పారిన నెత్తురు..

- రైల్వే ట్రాక్ దాటుతున్న యాత్రికులను ఢీకొన్న రైలు..
- ఆరుగురు మృతి.. యూపీలో దారుణం..

పీపుల్స్‌డైరీ-వెబ్‌డెస్క్ : కార్తీక పౌర్ణమి పవిత్ర స్నానాల కోసం గంగానదికి వెళ్తున్న యాత్రికులకు ఉత్తర ప్రదేశ్‌లో ఘోర ప్రమాదం సంభవించింది. యూపీలోని మిర్జాపూర్ జిల్లా చునార్ రైల్వే స్టేషన్‌లో ప్లాట్‌ఫాం వైపు కాకుండా పొరపాటున ట్రాక్‌లపై దిగి దాటుతున్న ఆరుగురు మహిళా యాత్రికులను హౌరా-కల్కా నేతాజీ ఎక్స్‌ప్రెస్ అతి వేగంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఆరుగురు మహిళలు అక్కడికక్కడే మృతి చెందారు. అయితే ఈ ఘటనపై ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ దిగ్భ్రాంతి వ్యక్తం చేయగా.. మరోవైపు రైల్వే భద్రతా చర్యల లోపంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. యాత్రికుల బృందం చోపాన్ నుంచి చునార్ రైల్వే స్టేషన్‌కు చోపాన్-ప్రయాగ్‌రాజ్ ఎక్స్‌ప్రెస్ రైలులో (మిగతా 2లో...)

## అశోకుడు @ 2 కోట్లు?

### ఎర్రజెండా పేరుతో అక్రమ వసూళ్లు

- గొర్రెకుంట శివారు సర్వే నంబర్ 120లో అక్రమాలకు తెరలేపిన సీపీఐ నాయకుడు
- ప్రైవేట్ భూమిలో గుడిసెలు వేయించి లక్షల్లో వసూళ్లు
- దళిత మహిళకు చెందిన స్థలంలో జెండాలు పాతిన దేశముదురు
- పేదల సొమ్మును కాజేసి మిద్దెలు కడుతున్న వైనం
- సిపిఐ పార్టీని అప్రతిష్ట పాలు చేస్తున్న ఘటికుడు
- ఇతర జిల్లాల వ్యక్తులను పురమాయించి వసూళ్లు, బెదిరింపులు
- గుడిసె, స్థలం, కరెంట్, బోరు, వాటర్ ట్యాంక్, మీటింగులు అంటూ మరీ దోపిడీ
- దాదాపు రెండున్నర కోట్లు వసూళ్లకు పాల్పడ్డట్టు ఆరోపణలు
- నాయకులకు తెలిసే జరుగుతుందనే ఆరోపణలు...
- పార్టీ పెద్దలు న్యాయం చేయాలని బాధిత గుడిసె వాసుల వేడుకోలు

పూర్తి వివరాలు... వచ్చే సంచికలో

## అక్రమార్కులపై పడగవిప్పండి...!



### వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు గారు జర కరుణించండి...

- మీ పేరు చెబుతూ భయబ్రాంతులకు గురి చేస్తున్నారు...
- అప్పటి సబ్ రిజిస్ట్రార్, మండల తహసీల్దార్‌లతో కాంగ్రెస్ నాయకుల కుమ్మక్కు
- సర్వే నంబర్ మార్చి వ్యవసాయ భూమిని హౌస్‌సైట్ గా మార్చారు
- ఎమ్మెల్యే అనుచరులమంటూ బెదిరింపులకు పాల్పడుతున్నారు
- ఉన్నతాధికారులకు మొర పెట్టుకున్నప్పటికీ లాభం లేదు...
- ఎమ్మెల్యేకు తెలిసే జరుగుతుందా? లేదంటే అభాసు పాలు చేస్తున్నారా..
- కబ్జా దారులను చల్లగా చూస్తున్న తహసీల్దార్
- వార్తలు రాస్తే కేసులు పెడతాం అంటూ కబ్జా దారుల బెదిరింపులు.
- సామాన్యుల భూములు హరిమనిపిస్తున్న డివిజన్ అధ్యక్షుడు,కాబోయే కార్పొరేటర్
- పూర్తి విచారణ చేపట్టి మాకు న్యాయం చేయండి
- హసన్‌పర్తి మండలం వంగపహాడ్ భూ బాధితుల మొర

2వ పేజీలో..

# అక్రమార్కులపై పడగవిప్పండి...!


» వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు గారు జర కరుణించండి... » ఎమ్మెల్యేకు తెలిసే జరుగుతుందా? లేదంటే అభాసు పాలు చేస్తున్నారా..





చల్లా అక్రమాలు...

'చల్లగా' అక్రమాలు


అంజాదుపై చర్యలేవి?


తీరని వేదన...



**పీపుల్స్‌డైరీ ప్రతినిధి వరంగల్**

వర్ధన్నపేట నియోజకవర్గంలోని హసన్‌పర్తి మండలం వంగపహాడ్ గ్రామ శివారు భూమిలో కాంగ్రెస్ నాయకులమంటూ పాగావేసి నియోజక వర్గ ఎమ్మెల్యే పేరు చెప్పుకుంటూ తమను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని బాధితులు వాపోతున్నారు. కోట్ల రూపాయల భూమి కొల్లగొట్టి అధికారులతో కుమ్మక్కై వ్యవసాయ భూమిని వ్యవసాయేతర భూమిగా సర్వే నంబర్ మార్చి ఆన్ లైన్లో హౌస్ సైట్ గా పొందు పరిచారు. భూ యజమానులు కార్యాలయాల చుట్టూ తిరిగి అధికారులకు తప్పుడు పత్రాలు సృష్టించారని విన్నవించుకున్నప్పటికీ ఫలితం లేకుండా పోయింది. ఇందుకు కారణం అధికార బలం చూపిస్తూ అప్పటి సబ్ రిజిస్ట్రార్ అంజద్, ప్రస్తుత తహసీల్దార్ చల్ల ప్రసాద్ సంబంధిత సిబ్బందే కారణమని బాధితులు వాపోతున్నారు. ఆర్డీవో, అడిషనల్ కలెక్టర్, కలెక్టర్, వరంగల్ పోలీస్ కమిషనర్ సంబంధిత పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేస్తే కేసు నమోదు చేసినప్పటికీ ఫలితం శూన్యమని, ఇదంతా అధికార బలంతోనే ప్రజా ప్రతినిధుల అండ దండలతో మా భూమిని మాకు కాకుండా చేసే ప్రయత్నాలు జరుగుతున్నాయని బాధితులు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. ఉన్నతాధికారులను సంప్రదించినప్పటికీ నామ మాత్రంగానే స్పందించి సదరు భూమిపై విచారణ చేపట్టాలని అనంతరం బాధితులకు న్యాయం చేయాలని చెబుతున్నారే తప్ప సర్వే చేసి విచారణ జరపటానికి ఏ ఒక్క అధికారి ముందుకు రావటం లేదని పేర్కొంటున్నారు. గత కొన్నేండ్లుగా అనుభవిస్తున్న మా భూమిపై కన్నేసి అక్రమంగా అధికారులతో చేతులు కలిపి దోచేయటానికి ప్రయత్నం కొనసాగిస్తున్నారని బాదితులు వాపోతున్నారు. ఇక మీరే మాకు దిక్కు అంటూ వర్ధన్నపేట నియోజక వర్గ ఎమ్మెల్యేకు బాధితులు మొర వినిపించడానికి సిద్ధం అవుతున్నారు. న్యాయం జరగకుంటే కుటుంబ సభ్యులతో ఆత్మహత్యలకు పాల్పడాల్సిన పరిస్థితి ఉందని బాధితులు హెచ్చరిస్తున్నారు.

**నాగరాజు కరుణించేనా..?**

వర్ధన్నపేట నియోజక వర్గంలోని హసన్ పర్తి మండలం వంగపహాడ్ గ్రామ శివారు సర్వే నెంబర్ 639/బి లో గల వ్యవసాయ భూమిని హౌస్ సైట్ గా మార్చి కాంగ్రెస్ పార్టీ పెద్దల పేరుతో పాటు నియోజక వర్గ ఎమ్మెల్యే నాగరాజు పేరు చెబుతూ భయభ్రాంతులకు గురిచేస్తున్న విషయం ఎమ్మెల్యేకి తెలిసే జరుగుతుందా.. లేదా? అనేది ప్రశ్నార్థకంగా మారింది. తప్పు చేసిన అధికారులు... అది నిర్ధారించుకున్న ఉన్నతాధికారులు సైతం కనీసం స్పందించక పోవటంపై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. కాబోయే కార్పొరేటర్ అంటూ ఒకరు, ఆ కార్పొరేటర్‌కి... ఎమ్మెల్యేకు అనుచరులమంటూ మరి కొందరు వ్యవసాయ దారులను ఎమ్మెల్యే పేరు చెప్పి భయభ్రాంతులకు గురి చేస్తున్నారని తెలిసింది. తమ నియోజక వర్గ ఎమ్మెల్యే ఇలాంటి తప్పులు చేయరని కొందరు చెబుతున్నప్పటికీ అనుచరులమంటూ ప్రచారంలో ఉంటూ ఎమ్మెల్యే పేరు చెప్పి ఇలాంటి పనులకు పూనుకంటున్నారని మరి కొందరి వాదన వినిపిస్తుంది. కోట్ల రూపాయల వ్యవసాయ భూమిని హౌస్ సైట్ గా మార్చి కూడా అనుమతులు లేకుండా అటు ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతూ, ఇటు ప్రజా ప్రతినిధుల పరువు తీస్తూ నియోజక వర్గంలో కాలర్ ఎగరేసుకు తిరుగుతూ కాబోయే కార్పొరేటర్‌ను అంటూ బాహాటంగానే ప్రచారం చేసుకుంటూ సామాన్య పేద వ్యవసాయదారులను, ప్రజల భూములను 'హరీ'మనిస్తూ మోసాలు చేస్తూ పొట్ట నింపుకుని లక్షలు కూడగట్టుకుంటున్న వారిని ఎమ్మెల్యే హెచ్చరిస్తారా... లేదా ప్రజా నాయకుడిగా ప్రజలకు సేవలందిస్తూ మంచి పేరున్న వర్ధన్న పేట ఎమ్మెల్యే నాగరాజు రారాజుగా నిలిచి పోతాడా వేచి చూడాలి. ఇప్పటికైనా అధికారులతో న్యాయం జరగకపోగా తిరిగి తిరిగి వేసారి పోయిన బాధితులను వర్ధన్నపేట నియోజక వర్గ ఎమ్మెల్యే నాగరాజు కరుణిస్తాడనే ఆశిస్తున్నారు. ప్రజా ప్రతినిధుల పేరు బదానం చేస్తున్న వారిని, వారికి సహాయ సహకారాలు అందిస్తున్న అధికారులపై చర్యలు తీసుకుని బాధితులకు న్యాయం జరిగేలా చూడాలని విజ్ఞప్తిచేస్తున్నారు.

## 'పచ్చ' ఓట్లపై ఆశలు...

(మొదటి పేజీ తరువాయి)

టీడీపీ ప్రస్తుతం ఎన్డీఏలో భాగస్వామిగా ఉంది. అయితే.. ఎక్కడా పార్టీ అధికారికంగా బీజేపీకి మద్దతు ఇవ్వాలని నిర్ణయం వెల్లడించ లేదు. పవన్ మాత్రం బీజేపీ అభ్యర్థికి మద్దతుగా ప్రచారానికి వస్తారని పార్టీ నేతలు చెబుతున్నారు. ఇక్కడ సెటిలర్లు.. సినీ పరిశ్రమకు చెందిన వారు కూడా అధికంగా ఉండటంతో వీరి ఓట్ల కోసం మూడు పార్టీలు ప్రయత్నిస్తున్నాయి. టీడీపీ సానుభూతి పరులో పాటుగా కమ్మ వర్గానికి చెందిన ఓటర్లు తమకే మద్దతు ఇస్తారని బీజేపీ భావిస్తోంది. అయితే.. రేవంత్ తో ఇప్పటికే కమ్మ వర్గానికి చెందిన పెద్దలు సమావేశం అయ్యారు. ఈ ఎన్నికలో కాంగ్రెస్ కే మద్దతు ఇస్తామని హామీ ఇచ్చారు. మైత్రీవనం వద్ద ఎన్టీఆర్ విగ్రహం ఏర్పాటు చేయాలని కోరగా.. సీఎం రేవంత్ అంగీకరించారు. ఇక.. మాగంటి గోపినాథ్ రాజకీయ ప్రస్థానం టీడీపీలోనే స్టార్ట్ అయింది. ఆయన ఎన్టీఆర్ హయాం నుంచి టీడీపీలో పనిచేశారు. తెలుగు యువత అధ్యక్షుడిగా పనిచేసిన గోపినాథ్.. మొదటిసారి 2014లో టీడీపీ ఎమ్మెల్యేగానే గెలిచారు. ఆ తర్వాత ఆయన బీఆర్ఎస్‌లో చేరి వరుసగా రెండుసార్లు ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. టీడీపీ నుంచి బీఆర్ఎస్‌లో చేరినప్పటికీ.. టీడీపీ సానుభూతిపరులు, కమ్మ ఓటర్లు మాగంటి గోపినాథ్‌కు ఆయన వెంటే నడిచారు. ఇప్పుడు అదే మద్దతు తమకు ఉంటుందని గులాబీ పార్టీ నేతలు భావిస్తున్నారు. కమ్మ వర్గానికి దాదాపు 22 వేల ఓట్లు ఉన్నాయి. ఇటు రేవంత్ తో భేటీ తరువాత కమ్మ వర్గం పూర్తిగా కాంగ్రెస్ కే మద్దతుగా నిలుస్తుందనే అంచనాలు పెరుగుతున్నాయి. ఖమ్మం జిల్లా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కాంగ్రెస్ తరఫున కమ్మ నేతలతో టచ్‌లోకి వెళ్లారు. వారి మద్దతు కోసం మంతనాలు చేస్తున్నారు. అయితే కమ్మ నేతలంతా సీఎం రేవంత్‌ను కలవడంతో.. బీఆర్ఎస్ నేతలు అలర్ట్ అయ్యారు. తమ పార్టీకి చెందిన కమ్మ వర్గ నాయకులను రంగంలోకి దింపారు. కాగా.. కమ్మ వర్గం మెజార్టీ ఓటింగ్ కాంగ్రెస్ కే ఉంటుందని ఆ పార్టీ నేతలు ధీమా వ్యక్తం చేస్తున్నారు. టీడీపీ ఎన్డీఏ లో భాగస్వామిగా ఉన్నా.. ఏపీకే పరిమితమనే విశ్లేషణలు మొదలయ్యాయి. దీంతో.. ఇప్పుడు టీడీపీ మద్దతు దారుల ఓటింగ్ ఎవరి వైపు నిలుస్తుందీ.. ఎవరు ఎటు మద్దతు ఇచ్చారనేది 14న వెల్లడి కానున్న ఫలితాల్లో తేలిపోనుంది.

## పది రోజులుగా మంచినీళ్లు రావడం లేదు

### పట్టించుకోని స్పెషల్ ఆఫీసర్

చిట్యాల, నవంబర్ 5 (పీపుల్స్ డైరీ) : టేకుమట్ల మండలంలోని సోమనపల్లి గ్రామపంచాయతీ శివారు దళిత కాలనీకి పది రోజులుగా మంచినీళ్లు రాక బోరు నీళ్లు తాగుతున్నామని సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ జయశంకర్ భూపాలపల్లి జిల్లా కార్యదర్శి మారేపల్లి మల్లేష్ అన్నారు. ఈ సందర్భంగా కాలనీవాసులతో కలిసిన ఆయన బుధవారం మాట్లాడుతూ బోరు నీళ్లు తాగడంతో జ్వరాలు జలుబు దగ్గు వస్తున్నాయని గ్రామపంచాయతీకి సంబంధించినటువంటి పంచాయితీ కార్యదర్శి స్పెషల్ ఆఫీసర్ గాని పట్టించుకున్న పాపాన పోవడం లేదన్నారు. సంబంధిత పై అధికారులు తక్షణమే వారిపై చర్యలు తీసుకొని మంచినీళ్లు అందించాలని డిమాండ్ చేశారు. దళిత కాలనీలో ఎలాంటి సమస్య ఉన్న అధికారులు కాలయాపన చేస్తూ పట్టించుకోవడం లేదని తక్షణమే సమస్యను పరిష్కరించాలని లేకపోతే ఆందోళన చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో దళిత కాలనీవాసులు మారపల్లి కొండయ్య జీడి సమ్మయ్య అంబాల సమ్మయ్య జీడి సృజన రామ్ యాకూబ్ జీడి రాజు అంబాల రమ పాల్గొన్నారు.



# పౌర్ణమి జ్యోతి... పుణ్య కాంతి...

» దీపాల కాంతులతో "గణపురం" కనువిందు » వేల వెలుగుల కాంతిలో ఆలయాలు » పౌర్ణమి పుణ్యవేళలో ఘనంగా దీపోత్సవం » రెడ్డిగుడి ఆలయంలో వెలుగుల హారం » ఆలయాలు ప్రాంగణం దీపాలతో అలంకరణ » ఉసిరి, మేడి, జమ్మి వృక్షాల వద్ద దీపారాధన » క్షణాల్లో ప్రకాశపూరితమైన ఆలయ ప్రాంగణం » పవిత్ర పౌర్ణమి రాత్రి భక్తి గీతాలు » మండల వ్యాప్తంగా దీపాల సోయగం » చిన్నారుల ఉత్సాహం ఆకట్టుకుంది » ఫోటోలు తీసుకుంటూ కాంతిలో సంబరాలు

గణపురం, నవంబర్ 05 (పీపుల్స్ డైరీ): కార్తీక పౌర్ణమి సందర్భంగా మండల వ్యాప్తంగా గుళ్ళు జిగేల్‌మన్నాయ్. వేలాది దీపాలతో ఆలయాలు వెలుగుల మేళవింపుతో కనువిందు చేశాయి. సాయంత్ర వెలిగిన దీపాల కాంతుల్లో గణపురం పరిసరాల ఆకాశం కూడా అయోధ్య వాతావరణాన్ని తలపించింది. భక్తులు భక్తి భావంతో దీపాలను వెలిగిస్తూ కార్తీక కాంతులలో తన్మయత్వం పొందారు. బుధవారం కార్తీక పౌర్ణమి సందర్భంగా మండల కేంద్రంలోని శ్రీ నాగలింగేశ్వర స్వామి ఆలయం (రెడ్డిగుడి), గణపేశ్వరాలయం కోటగుళ్ళు, చెల్పూర్ గ్రామంలోని శ్రీ సాంబమూర్తి ఆలయం, బుద్ధారం గ్రామంలోని శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయాలలో కార్తీక దీపోత్సవం భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. తెల్లవారుజామునే ఆలయ ద్వారాలు భక్తుల రాకపోకలతో సందడిగా మారాయి. ఉదయం 5 గంటలకు గణపతి పూజతో కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. అనంతరం స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు, నైవేద్యాలు, అర్చనలు నిర్వహించారు. అర్చకులు అధిక భక్తిశ్రద్ధలతో వేదమంత్రోచ్చారణల మధ్య పవిత్ర పూజలు చేశారు. ఆలయానికి తరలి వచ్చిన భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. మండలమంతా మహిళల రద్దీ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. పెద్దెత్తున తరలి వచ్చిన మహిళలు ఆలయ ప్రాంగణమంత దీపాలతో అలంకరించి భక్తి భావంతో మొక్కులు చెల్లించుకున్నారు. ఉసిరి, మేడి, జమ్మి, మారేడు వృక్షాల వద్ద దీపప్రదర్శనలు నిర్వహించి దీపధాన పుణ్యకార్యాలు చేశారు. సాయంత్రం 6 గంటలకు ఆలయంలో ఏర్పాటు చేసిన లక్షలాది దీపాలను అర్చకులు, భక్తులు కలసి వెలిగించారు. క్షణాల్లోనే ఆలయ ప్రాంగణం మొత్తం ప్రకాశపూరితంగా మారింది. ఆ వెలుగుల అంబరంలో కుటుంబ సభ్యులు, చిన్నారులతో కలిసి ఫోటోలు దిగుతూ భక్తులు ఆనందం వ్యక్తం చేశారు. కార్తీకమాసంలో ఒక్కసారి దీపమును వెలిగించడం కోటిదీపాలు వెలిగించిన పుణ్యఫలంతో సమానమని అర్చకులు తెలిపారు.









## వెలుగుల కాంతిలో ఎల్లమ్మ ఆలయం

**- గౌడ సంఘం ఆధ్వర్యంలో ప్రత్యేక ఆరాధన**

గణపురం, నవంబర్ 05 (పీపుల్స్ డైరీ): మండల కేంద్రంలోని శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి దేవాలయంలో కార్తీక పౌర్ణమి పర్వదినం కార్యక్రమాలు ఉత్సాహంగా జరిపారు. బుధవారం గౌడ సంఘం నాయకులు అమ్మవారికి ప్రత్యేక పూజలతో ఆరాధన జరిపారు. ముందుగా ఆలయ ప్రాంగణాన్ని శుభ్రపరచి, అమ్మవారిని వైభవంగా అలంకరించి భక్తులను ఆహ్వానించారు. సాయంత్రం సమయంలో ఆలయ ప్రాంగణంలో పెద్ద ఎత్తున కార్తీకదీపాలతో వెలుగుల మహోత్సవం నిర్వహించి, పౌర్ణమి రాత్రి ప్రత్యేక పవిత్ర వాతావరణాన్ని సృష్టించారు.

## మొదలైన పులుల లెక్కింపు కార్యక్రమం

(మొదటి పేజీ తరువాయి)

అవుతుంది. ఈ కార్యక్రమం జనవరి 23 వరకు అనగా వారం రోజుల పాటు కొనసాగనున్నది. ఈ మెగా సర్వేలో వాలంటీర్లదే కీలక పాత్ర అన్నారు ఈలు సింగ్ మేరు. ఫారెస్ట్ ఆఫీసర్లతో కలిసి పులుల ఉనికిని గుర్తించాల్సి ఉంటుందన్నారు. ఏడు రోజుల పాటు అడవుల్లో 'ట్రాన్సక్ట్ వాక్స్' చేయాల్సి ఉంటుందని తెలిపారు. ఎంపికైన వాలంటీర్లకు ప్రత్యేక శిక్షణ ఇస్తామన్నారు.

వాలంటీర్లుగా పాల్గొనాలని భావించిన వారి వయసు 18 నుంచి 60 ఏళ్ల మధ్య ఉండాలని.. రోజుకు 10-15 కిలోమీటర్లు నడిచే సామార్థ్యం ఉండాలని తెలిపారు. అలానే రిమోట్ ఫారెస్ట్ క్యాంపుల్లో వారం రోజుల పాటు ఉండటానికి సిద్ధమై రావాలని తెలిపారు. అలానే ఈకార్యక్రమం పూర్తిగా ప్రో-బోనో (సేవా)అని.. అంటే దీనిలో పాల్గొన్నందుకు ఎలాంటి జీతభత్యాలు ఇవ్వరని వెల్లడించారు. వసతి, ఫీల్డ్ ట్రాన్స్‌పోర్ట్ వంటి వాటి గురించి మాత్రమే రాష్ట్ర అటవీశాఖ చూసుకుంటుందని ఈలు సింగ్ స్పష్టం చేశారు. ఆసక్తి ఉన్న అభ్యర్థులు వెంటనే దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. రిజిస్ట్రేషన్ లింక్: https://tinyurl.com/aite2026tg. ఆసక్తి ఉన్న అభ్యర్థుల ఆలస్యం చేయకుండా వెంటనే అప్లై చేసుకొండి.

## పట్టాలపై పారిన నెత్తురు..

(మొదటి పేజీ తరువాయి)

చేరుకున్నారు. అయితే వారు రైలు దిగిన తర్వాత సాధారణంగా ప్రయాణికులు దిగే ప్లాట్‌ఫాం వైపు కాకుండా మరోవైపు ఉన్న పట్టాలపై దిగారు. అక్కడి నుంచి ఎదురుగా ఉన్న ప్లాట్‌ఫాంపైకి వెళ్లడానికి ప్రయత్నిస్తున్న సమయంలో.. ఊహించని విధంగా అదే ట్రాక్‌పైకి వేగంగా దూసుకొచ్చిన హౌరా-కల్కా నేతాజీ ఎక్స్‌ప్రెస్ వారిని బలంగా ఢీకొట్టింది. యాత్రికులు ట్రాక్ దాటుతున్నప్పుడు రైలు కూత వినిపించకపోవడం, లేదా వారు రైలు వేగాన్ని అంచనా వేయలేకపోవడం వల్లే ఈ దుర్ఘటన జరిగిందని అధికారులు అనుమానిస్తున్నారు.

ఈ ఘోర ప్రమాదంపై ఉత్తర ప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్య నాథ్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతి చెందిన వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. గాయపడిన వారికి మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా అధికారులను, రైల్వే అధికారులను ఆయన ఆదేశించారు. ప్రమాదం జరిగిన వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్న రైల్వే భద్రతా దళాలు (%ాఖీ%), పోలీసులు, స్థానిక అధికారులు సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను వెంటనే సమీపంలోని ఆసుపత్రులకు తరలించారు. మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని వైద్యులు చెబుతున్నారు. క్షతగాత్రుల్లో అనేక మందికి తీవ్ర గాయాలు అయ్యాయని.. దాని వల్లే మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని పేర్కొన్నారు. పండుగ సందర్భంగా జరిగిన ఈ విషాదకర ఘటన మిర్జాపూర్ ప్రాంతంలో తీవ్ర విషాదాన్ని నింపింది. ఈ ఘటనపై రైల్వే శాఖ మరియు స్థానిక పోలీసులు విచారణకు ఆదేశించారు.

## అంచనాలను మించి ఆదాయం

(మొదటి పేజీ తరువాయి)

నమోదు చేసే అవకాశం ఉంది. ఈ జాబితాలో కర్ణాటక 10 శాతం వృద్ధితో అగ్రస్థానంలో నిలవగా.. ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం కూడా తెలంగాణకు సమానంగా 8%-%9శాతం వృద్ధిని సాధిస్తుందని అంచనా. కర్ణాటక రాష్ట్రం నెలవారీ రూ.7,083 కోట్ల నష్టాన్ని అంచనా వేసినా.. అది కూడా 10శాతం వృద్ధిని చూసింది. పంజాబ్ 4 శాతం వృద్ధిని నమోదు చేసింది. పశ్చిమ బెంగాల్‌లో స్వల్పంగా 1 శాతం క్షీణత కనిపించగా.. కేరళలో జీఎస్టీ ఆదాయం 2 శాతం తగ్గింది.

జీఎస్టీ కౌన్సిల్ డేటా ప్రకారం.. ధరల సవరణల తర్వాత చాలా రాష్ట్రాలు సానుకూల వృద్ధిని కనబరిచాయి. దేశీయ జీఎస్టీ వసూళ్ల అంచనాల ఆధారంగా చూస్తే.. రాష్ట్రాలు అక్టోబర్ 2025లో చూపిన వృద్ధిని ఇలాగే కొనసాగిస్తే.. 2025-26 ఆర్థిక సంవత్సరానికి మొత్తం జీఎస్టీ ఆదాయాలు కేంద్ర బడ్జెట్‌లో అంచనా వేసిన ప్రొజెక్షన్లను మించిపోయే అవకాశం ఉందని ఎకోరాప్ నివేదిక పేర్కొంది. గతంలో 2018 జూలై, 2019 అక్టోబర్ నెలల్లో జీఎస్టీ రేట్ల మార్పుల తర్వాత కూడా స్వల్ప సర్దుబాటు దశ అనంతరం.. ఆదాయాలు నెలవారీ 5-6శాతం వృద్ధి చెందాయని నివేదిక గుర్తు చేసింది. ప్రస్తుత రేట్ల తగ్గింపు వల్ల స్వల్పకాలంలో 3%-%4 శాతం క్షీణత ఉన్నప్పటికీ.. మొత్తం జీఎస్టీ పన్ను పరిధిని బలోపేతం చేసిందని, భవిష్యత్తులో స్థిరమైన వృద్ధికి ఇది మార్గం సుగమం చేస్తుందని నివేదిక వెల్లడించింది.

## భక్తి యాత్రలో విషాదం

(మొదటి పేజీ తరువాయి)

ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన మరోవ్యక్తిని సమీపంలోని బీదర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. చనిపోయిన వారంతా కుటుంబ సభ్యులు, బంధువులే కావడంతో వారి స్వగ్రామంలో విషాదం నెలకొంది.

ఇక ఇటీవల వరుస ప్రమాదాలు ప్రజలను తీవ్ర ఆందోళనకు గురి చేస్తున్నాయి. కర్నూలు జిల్లాలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదం దేశవ్యాప్తంగా విషాదం నింపిన సంగతి తెలిసిందే. హైదరాబాద్ నుంచి బెంగళూరు వెళ్తున్న ఓ ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు బైక్‌ను ఢీకొట్టి, అనంతరం మంటలు చెలరేగి పూర్తిగా దగ్ధమైంది. ఈ అగ్నిప్రమాదంలో బస్సులో ప్రయాణిస్తున్న 19 మంది సజీవ దహనమైన విషయం తెలసిందే.



మంగళవారం నాడు నల్గొండ జిల్లా వేములపల్లి మండలం బుగ్గబావిగూడెం వద్ద కూడా మరో ప్రమాదం సంభవించింది. కావలి నుంచి హైదరాబాద్ వెళ్తున్న ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు.. రహదారిపై వెళ్తున్న ఒక ట్రాక్టర్‌ను వెనుక నుంచి ఢీకొట్టింది. దీంతో ట్రాక్టర్ రోడ్డుపైనే బోల్తా పడగా నలుగురు వ్యక్తులు తీవ్రంగా గాయపడ్డారు. అటు ఏపీలో కూడా చేవెళ్ల సమీపంలో జరిగిన ఆర్టీసీ బస్సు ప్రమాదంలో 19 మంది ప్రాణాలు కోల్పోయారు. అంతే కాకుండా ఏలూరు జిల్లాలో జరిగిన ప్రమాదంలో ఒకరు మృతి, పది మందికి గాయాలు.. శ్రీ సత్యసాయి జిల్లాలో మహిళ మృతి, ఎనిమిది మందికి గాయాలు అయ్యాయి.

## తల్లి కఠిన నిర్ణయం

■ బిడ్డతో కలిసి ట్యాంక్‌బండ్‌లో దూకి ఆత్మహత్య

■ క్షణికావేశంలో దారుణం

పీపుల్స్‌డైరీ-హైదరాబాద్ : క్షణికావేశంలో కొందరు తీసుకుంటున్న నిర్ణయాలు వారి కుటుంబానికి తీరని విషాదాన్ని మిగులుస్తున్నాయి. కుటుంబ కలహాల నేపథ్యంలో ఓ వివాహిత తన రెండేళ్ల చిన్నారితో కలిసి ట్యాంక్ బండ్‌లో దూకి ఆత్మహత్య చేసుకుంది. ఈ విషాద ఘటన హైదరాబాద్ లో చోటు చేసుకోగా రాష్ట్ర వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. చార్టెడ్ అకౌంటెంట్‌గా పనిచేస్తున్న కీర్తిక అగర్వాల్ (28) పాతబస్తీలో నివాసముంటూ వ్యాపారం చేస్తున్న పృథ్వీలాల్ ని వివాహం చేసుకుంది. ఈ జంటకు రెండేళ్ల కుమార్తె బియ్యారా ఉంది. అయితే దంపతుల మధ్య కొంతకాలంగా వ్యక్తిగత విభేదాలు, కలహాలు కొనసాగుతున్నాయని తెలుస్తోంది. ఈ కారణంగా ఏడాదిన్నర కిందట కీర్తిక కుమార్తెతో కలిసి బహదూర్‌పురలోని తన తల్లిదండ్రుల వద్ద నివాసముంటూ వస్తోంది. దీంతో ఈనెల 2న కీర్తిక తన కుమార్తె బియ్యారాతో కలిసి హుస్సేన్‌సాగర్‌లోకి దూకి ఆత్మహత్యకు పాల్పడింది. సోమవారం నెక్లెస్ రోడ్డులోని నీరా కేఫ్ సమీపంలో మృతదేహాలను గుర్తించిన స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. లేక్ పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని మృతదేహాలను బయటకు తీశారు. మొదట గుర్తింపులు లభ్యం కాకపోవడంతో మార్చురీకి తరలించారు. మరోవైపు తమ కుమార్తె, మనుమరాలు కనిపించడం లేదని కీర్తిక తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఆ ఫిర్యాదు ఆధారంగా పోలీసులు దర్యాప్తు జరిపి, మృతదేహం కీర్తిక అగర్వాల్‌దేనని నిర్ధారించారు. మొదట కీర్తిక మృతదేహం లభ్యమవ్వగా.. తర్వాతి రోజు హుస్సేన్‌సాగర్‌లో తేలియాడుతున్న చిన్నారి బియ్యారా మృతదేహాన్ని పోలీసులు గుర్తించారు. తల్లి, కుమార్తె మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు. కుటుంబ కలహాలే ఈ ఆత్మహత్యకు కారణమని పోలీసులు ప్రాథమికంగా భావిస్తున్నారు. పూర్తి స్థాయి దర్యాప్తు కొనసాగుతోందని, కీర్తిక కుటుంబసభ్యుల నుంచి మరిన్ని వివరాలు సేకరిస్తున్నామని పోలీసులు తెలిపారు. ప్రస్తుతం ఈ వ్యవహారం రాష్ట్ర వ్యాప్తంగా హాట్ టాపిక్ గా మారింది.



# బాలల హక్కులు భరించే అధికారం ఎవరికి లేదు

- **బాల కార్మికుడు తిరిగి గురుకులానికి.**

**సంగారెడ్డి నవంబర్ 05 పీపుల్స్ డైరీ :–** ఇంటి కుటుంబం గొడవల వల్ల విద్యార్థి చదువు మధ్యలోనే ఆగిపోయిన బంటు ప్రణయ్ కుమార్ పన్నెండు సంవత్సరాలు 7వ తరగతి టీ.జీ.ఎస్. ఆర్డబ్ల్యూఎస్ కొండాపూర్ గిర్మాపూర్ లోని గురుకుల పాఠశాలలో చదువుతున్నాడు తల్లిదండ్రుల గొడవల మధ్యన తండ్రి కిష్టయ్య తన సొంత కుమారునికి చదవకుండా చేయడానికి చెడు ఆలోచనతో గిర్మాపూర్ గురుకుల పాఠశాల నుండి బలవంతంగా తీసుకెళ్లి తల్లి రమాదేవికి తెలవకుండా వివిధ ప్రదేశాల్లో పనిచేస్తూ సరిగా తిండి పెట్టకుండా నాలుగు నెలల గడిపాడు తల్లి వికలాంగురాలు. ఎంత ప్రయత్నించినా బాలుడు దొరకలేదు. అతి కష్టం మీద కూలి పని చేస్తున్నట్లు తెలిసి తిరిగి బాలుని తీసుకువచ్చి గిర్మాపూర్ టీ జి ఎస్ డబ్ల్యూ ఆర్ ఎస్ పాఠశాలలో చేర్పిద్దాం అని వికలాంగురాలు అయిన తల్లి ఎంత ప్రయత్నం చేసినా పాఠశాలలు చేర్చుకోలేదు. ఈ విషయాన్ని విశ్రాంత మండల విద్యాధికారి మరియు అడ్వకేట్ డి.అంజయ్యకు ఫోన్ ద్వారా తెలిసింది. వెంటనే స్పందించి చౌటకూర్ మండలం సిఆర్పి వినాయ్ కు ఈ విషయాన్ని తెలిపి ఎలాగైనా పాఠశాల సిబ్బందికి బాలల హక్కుల గురించి విద్యా విలువ గురించి తెలిపి తిరిగి గురుకుల పాఠశాలలో చేర్పిద్దామని సంకల్పంతో ప్రణయ్ ని తల్లి రమాదేవిని తీసుకురావాలని కోరడం జరిగింది. సిఆర్పి వినయ్ వారిద్దరిని



గిర్మాపూర్ గురుకుల పాఠశాలకు తీసుకురావడం జరిగింది అయినా అక్కడ సిబ్బంది బాలుడిని పాఠశాలలో చేర్చుకోవడానికి నిరాకరించారు. విశ్రాంత మండల విద్యాధికారి స్వయంగా గిర్మాపూర్ గురుకుల పాఠశాలకు వెళ్లి తప్పనిసరిగా బాల కార్మికుని పాఠశాలలో చేర్చుకోవాలని ఎంత చెప్పినా ప్రిన్సిపాల్ నిరాకరించడం జరిగింది. తల్లిదండ్రి వచ్చి రాతపూర్వకంగా రాసి ఇస్తేనే చేర్చుకుంటాము లేదంటే పాఠశాలలో చేర్చుకోమని తెలపడం జరిగింది. తండ్రి ఎక్కడ ఉంటాడో తెలియదు ఆయన ఫోన్ పనిచేయడం లేదు ఎక్కడినుండి తీసుకురావాలని అడగడం జరిగింది అయినా ప్రిన్సిపాల్ నిరాకరించాడు. తండ్రి నుండి ప్రాణహాని ఉందని తల్లి తెలపడం జరిగింది. ఒకసారి అందరి ముందు బాలుని తండ్రి కిష్టయ్య తీవ్రంగా కొట్టడం కూడా జరిగింది. బాల కార్మికుని జీవితానికి ప్రాణహానే ఉంది చేసేది లేక అత్యవసర పరిస్థితిలలో అత్యవసర అత్యవసర ఫోన్ నెంబర్ అయిన 100 కు మరియు చైల్డ్ లైన్ 1098 కు కాల్ చేయడం జరిగింది వెంటనే 100 నుండి తిరిగి సమాచారం వచ్చింది కొండాపూర్ సబ్ ఇన్స్పెక్టర్ వివరాలను తెలుసుకొని ప్రిన్సిపాల్ కు అడ్మిషన్ తీసుకోమని కోరడం జరిగింది. అయినా కూడా మరుసటి రోజు రావాలని తెలపడం జరిగింది. నుండి కూడా కూడా వెంటనే స్పందన లభించింది. వారు సంగారెడ్డి చేయండి చైల్డ్ వెల్ఫేర్ కమిటీ వెల్ఫేర్ కమిటీ వారికి సమాచారం అందించడం జరిగింది. వారు వివరాలన్నీ తెలుసుకొని రాతపూర్వకంగా ప్రిన్సిపాల్ గారికి ఆదేశాలు ఇవ్వడం జరిగింది. ఏడవ తరగతిలో బాలుని చేసుకోవాలని తెలుపడం జరిగింది. ఈ విధంగా బాల కార్మికుడు తిరిగి గురుకులానికి చేరుకోవడం జరిగింది. ఇలా ఎంతోమంది తల్లిదండ్రులు సరియైన సమాచారం తెలవకపోవడంలో భార్యాభర్తల మధ్య గొడవలు వల్ల పిల్లల జీవితాలు ముడి పెట్టవద్దు. స్వయంగా పాఠశాల సిబ్బంది మరియు ప్రిన్సిపాల్ ప్రధానోపాధ్యాయులు స్పందించవలసిన అవసరం ఉంది.

## మొక్కజొన్న విత్తన కంపెనీలతో జాగ్రత్తలు వహించాలీ

- **కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు చిటమట రఘు**



**ఏటూరునాగారం నవంబర్ 5 (పీపుల్స్ డైరీ)** మొక్కజొన్న రైతులు విత్తన కంపెనీలతో మోసపోవద్దని రఘు రైతులకు విజ్ఞప్తి చేశారు. మొక్కజొన్న ఏజెంట్లను ఎన్నుకునే విషయంలో తగు జాగ్రత్తలు పాటించాలని వారితో అగ్రిమెంట్ రాయించుకోవాలని అన్నారు. అదేవిధంగా మొక్కజొన్న ఏజెంట్ మొక్కజొన్నకు అనువైన భూమిన కాద అని రైతులతో చర్చించాలని మొక్కజొన్నకు అనువైన భూమి అయితే మొక్కజొన్నను పంట పండించేందుకు అగ్రిమెంట్ చేసుకోవాలని అలా కాక రైతులను మోసం చేయాలని చూస్తే ఊరుకునేది లేదని మొక్కజొన్న వెయ్యాలని చెప్పే ఏజెంటు అగ్రిమెంట్ రాసిస్తేనే మొక్కజొన్నను వేసుకోవాలని రైతులను చిటమట రఘు కోరారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి వావిలాల ఎల్లయ్య,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ డొంగిరి మధుబాబు, టౌన్ వర్కింగ్ ప్రెసిడెంట్ సరికొప్పుల శ్రీనివాస్,పోలబోయిన గోపాల్, సాధనపెల్లి లక్ష్మయ్య, తూర్పటి కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

# 4.50కోట్లు అవినీతికి పాల్పడ్డ ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ డాక్టర్ కృష్ణ ప్రసాద్, ఇతర డాక్టర్లు






- **కృష్ణ ప్రసాద్ నుండి 4.50 కోట్లు రికవరీ చేయాలి.**
- **ప్రజావాణిలో ఈరోజు జిల్లా కలెక్టర్ గారికి అద్వర్యలో ఫిర్యాదు.**
- **తెలంగాణా ఆరోగ్య శాఖ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి పిర్యాదు చేస్తాం**

**పిపోల్స్ డైరీ, నవంబర్ 6,కరీంనగర్:** జిల్లా కలెక్టర్ గారికి ఫిర్యాదు అనంతరం ఏ ఎఫ్ బి జిల్లా ప్రధాన కార్యదర్శి బండారు శేఖర్ మాట్లాడుతూ కరీంనగర్ జిల్లా జనరల్ హాస్పిటల్ సూపరింటెండెంట్ మరియు డాక్టర్లపై వచ్చిన ఆరోపణలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, రూ. 4.50 కోట్ల రూపాయల దుర్వినియోగంపై సమగ్ర విచారణ చేసి ఆ డబ్బులను రికవరీ చేయించాలని, బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకొని వారిని సస్పెండ్ చేయాలని ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి బండారి శేఖర్, జిల్లా కమిటీ సభ్యులు బద్రి నేత కరీంనగర్ జిల్లా కలెక్టర్ గారికి ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ అవినీతిపై హైదరాబాద్ లోని ?తెలంగాణా ఆరోగ్య శాఖ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి పిర్యాదు చేస్తాం తెలిపారు.

కరీంనగర్ జిల్లా జనరల్ హాస్పిటల్లో 2021 నుంచి 2024 వరకు జరిగిన అవినీతి అక్రమాలపై అప్పటి లలితదేవి ఎంక్వయిరీ రిపోర్టు ప్రకారం అప్పటి సూపరింటెండెంట్ కృష్ణప్రసాద్, ఇతర డాక్టర్లపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. 4.50కోట్లు కు ఎలాంటి బిల్లులు, రసీదులు మరియు ఓచర్సు లేవని అన్నారు. జనరల్ హాస్పిటల్ ఐసీఐసీఐ, ఐవోబీ మరియు యూనియన్ బ్యాంకు యొక్క 2021 నుంచి 2024 వరకు సమగ్రంగా ఆడిట్ చేయాలని డిమాండ్ చేశారు. ముఖ్యంగా 2021 నుంచి 2024 వరకు ఎంక్వైరీ ఆఫీసర్ ఇచ్చిన రిపోర్టులో హాస్పిటల్ యొక్క హెచ్ డి ఎస్ నిధులు, కాయకల్ప నిధులు, టీవీవీపీ, టీఎస్ఎంఎస్ఐడీసీ, హాస్పిటల్ నిర్వహణకు ఉపయోగించే వాహనాలకు డీజిల్, పెట్రోల్ అయిన ఖర్చులు దాదాపు 4.50 కోట్ల రూపాయలు, వీటికి ఎక్కడ కూడా ఓచర్స్, బిల్లులు, రశీదులు, ఎలాంటివి సబ్మిట్ చేయలేదని ఎంక్వైరీ ఆఫీసర్ రిపోర్టులో పేర్కొన్నారు. ప్రభుత్వ హాస్పిటల్ కు అనేక రూపాలలో వచ్చే నిధులలో పెద్ద ఎత్తున అవినీతి, అక్రమాలు జరిగినట్లు ఆరోపణలు ఉన్నాయని అన్నారు . కానీ ఎంక్వైరీ రిపోర్టు ప్రకారం జనరల్ హాస్పిటల్ సూపరింటెండెంట్పైన గాని, ఇతర డాక్టర్లపైన గాని ఎలాంటి చర్యలు తీసుకోకుండా కేవలం బదిలీ మాత్రం చేయడం దుర్మార్గమని అన్నారు. ఇన్ని కోట్ల రూపాయల అవినీతి, అక్రమాలు జరిగినా వాటిని రికవరీ చేయకుండా డాక్టర్లను బదిలీ చేయడం, ఇప్పటికీ కూడా టీవీవీపీకి సూపరింటెండెంట్గా అవినీతి పరుడైన కృష్ణ ప్రసాద్ కొనసాగడం చాలా బాధకరమైన విషయం అని ఆవేదన వ్యక్తం చేశారు. అవినీతి కంప్యూటర్ ఆపరేటర్ను సస్పెండ్ చేయడం, ఉద్యోగం నుండి తొలగించడం జరిగిందనీ తెలిపారు. కలెక్టర్ గారు జోక్యం చేసుకుని సూపరింటెండెంట్ కృష్ణ ప్రసాద్ను, డాక్టర్లు అజయ్ కుమార్, మహ్మద్ అలీం, రత్నమాల, శ్రీనివాస్, జ్యోతి, నవీనలను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు.

## మొంథా ఎఫెక్ట్ - దేవాదుల కెనాల్ కు గండి

- **తక్షణ మరమ్మత్తులు చేపట్టాలి**
- **బిఆర్ఎస్ మండల అధ్యక్షులు -మండల సురేందర్**



**భీమదేవరపల్లి నవంబర్ 5 (పీపుల్స్ డైరీ):** మొంథా తుఫాను ప్రభావంతో కురిసిన భారీ వర్షాలతో దేవాదుల నార్త్ కెనాల్ తీవ్రంగా కోతకు గురి అయిందని,తక్షణమే అధికారులు మరమ్మతులు చేపట్టాలని బిఆర్ఎస్ మండల అధ్యక్షులు మండల సురేందర్ కోరారు. ఈ సందర్భంగా బుధవారం అయన మాట్లాడుతూ భారీ వర్షాల వల్ల నార్త్ కెనాల్ కు అనేకచోట్ల పెద్ద ఎత్తున గండ్లు పడి అపార నష్టం వాటిల్లిందన్నారు. కెనాల్ పొడువునా పూటిక చేరిందన్నారు. కెనాల్ తూము 6 నుండి 7 మధ్యలో కొత్తపల్లి గ్రామ శివారులోని కొచ్చేరువు వద్ద ఇనుప రాతి గుట్టల నుండి వచ్చే వరద కోత వల్ల మంచిల్ల బండ పైనుంచి వచ్చే వరద ఎక్కువ రావడం వలన దేవాదుల నార్త్ కెనాల్ కు పెద్ద ఎత్తున పలుచోట్ల గండ్లు ఏర్పడ్డాయన్నారు. కెనాల్ లోపల చేరిన ఇసుక మేట సూపర్ పాసేజ్ బాటమ్ లెవెల్ వరకు పేరుకుపోవడంతో మరోపక్క కెనాల్ లో నిండుగా వరద నీరు నిలిచిపోయింద న్నారు. కెనాల్ గండి పడ్డ చోట వెంటనే మంత్రి సర్వే చేయించి ప్రభుత్వం దృష్టికి తీసుకుపోవాలని,తక్షణ మరమ్మతుల కోసం నిధులు విడుదల చేయాలని కోరారు.

## మానవత్వం చాటుకున్న జమ్మికుంట పోలీసులు

- **సమాచారం అందుకున్న తక్షణమే స్పందించిన జమ్మికుంట పట్టణ సీఐ రామకృష్ణ గౌడ్**



**జమ్మికుంట నవంబర్05పీపుల్స్ డైరీ.** జమ్మికుంట మండలానికి చెందిన రాజేందర్ అనే రైతు తను ఆరు గాలం కష్టపడి ధాన్యాన్ని పండించి మార్కెట్ కు తరలిస్తున్న తరుణంలో టాక్టర్ అదుపుతప్పి జమ్మికుంట పట్టణంలోని ఫ్లైఓవర్ పైన బస్తాలు కింద జారీ పడిపోయాయి దిక్కు తోచని స్థితిలో ఉన్న రైతు సమాచారం అందుకున్న జమ్మికుంట పట్టణ సీఐ రామకృష్ణ గౌడ్ తక్షణమే స్పందించి పోలీస్ సిబ్బందిని ఘటన స్థలానికి పంపించారు. నిమిషాల్లో అక్కడికి చేరుకున్న ఎస్ఐ సతీష్ తను స్వయంగా వడ్ల బస్తాలు మోస్తూ టాక్టర్ పై ఎక్కించారు. ఆపద కాలంలో రైతుకు సహాయం చేసి జమ్మికుంట ఎస్సై సతీష్ శభాష్ పోలీస్ అనిపించుకున్నారు.

## కార్తీక పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపిన దేవస్థాన చైర్మన్ ఇంగిలే రామారావు

**ఇల్లంతకుంట నవంబర్ 05 పీపుల్స్ డైరీ:** శివునికి మరియు విష్ణువు కు ప్రీతికరమైన ఈ రోజు కావున ఈ కార్తిక దీపాలను వెలిగించడం వల్ల తెలిసి తెలియక చేసిన తప్పులు హరిస్తాయని ఈ పండుగను శుభదినంగా జరుపుకుంటాం అలాంటి ఈ వెలుగు దివ్వెల కార్తీక పౌర్ణమి మీ ఇంటి లోగిళ్ళని కార్తీక దీపపు కాంతులతో వెలుగు నింపాలని ఆనంద కాంతులు ప్రతి కుటుంబం, ప్రతి ఒక్కరి జీవితంలో వెలుగులు నింపాలని ప్రజలందరికీ కార్తీక పౌర్ణమి శుభాకాంక్షలు తెలియజేసి ఆ దేవదేవుని ఆశీస్సులు ప్రజలపై ఉండాలని కోరుకున్న మాజీ మండల కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం చైర్మన్ ఇంగిలే రామారావు ఈరోజు శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానంలో అభిషేకాలు అర్చనలు చేసిన తదనంతరం దేవస్థానంలో వచ్చినటువంటి భక్తులకు, ప్రజలకు పులిహోర,లడ్డును ప్రసాదంగా ఇవ్వడం జరిగింది . ఈ కార్యక్రమంలో ఈవో సుధాకర్ గారు ధర్మకర్త రామ్ రెడ్డి



ఆలయ అర్చకులు వంశీదరాచార్యులు, నవీన్ ఆలయ అధికారులు మోహన్, మల్లారెడ్డి, గుణసాగర్,రమేష్ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# శ్రీ ఏనే మల్లికార్జున స్వామి కళ్యాణ మహోత్సవం

**హుస్నాబాద్ టౌన్ : (పీపుల్స్ డైరీ) నవంబర్ 5 :** ఈరోజు అనగా బుధవారం రోజున కార్తీక పౌర్ణమి పురస్కరించుకొని శ్రీశ్రీశ్రీ ఎనే మల్లికార్జున స్వామి – బలిజ మేడలమ్మ, గొల్ల కేతమ్మ గార్ల కళ్యాణం అంగరంగ వైభవంగా శ్రీ రేణుక ఎల్లమ్మ చెరువు కట్ట పక్కన గల శ్రీ ఏనే మల్లికార్జున స్వామి దేవాలయం లో పెద్దపట్నం వేసికళ్యాణం అంగరంగ వైభవంగా జరిపినారు. ఈరోజు సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ లో జరిగిన ఈ కళ్యాణం తెలంగాణలోని పుట్టి ఇక్కడే పెరిగిన అపురూప శైవ పూజ "మల్లన్న పట్నాలు" ఇందు కోసం ఆయా కళారూపాల్లో ఉపయోగించే వాయిద్యమే "జగ్గు" జగ్గు అంటే శివుని చేతిలో దమరుకం ఈ పదం తెలంగాణ ప్రాంతంలోనే వినిపిస్తుంది, ఈ వాయిద్యాన్ని మల్లన్న పట్నాలు కళ్యాణానికి ఉపయోగిస్తారు అచ్చమైన శైవ పూజలో మల్లన్న పట్నాలు వేస్తారు. శివ కళ్యాణం శివపురాణం ఈ కథలో ప్రత్యేకంగా కనిపిస్తాయి.



తెలంగాణ జిల్లాలోని అన్ని కులాలు అన్ని వర్గాలు దైవదర్శనానికి వెళ్లి పట్నాలు బోనాలు వేసి మొక్కులు తీర్చుకుంటారు. ఈ కళారూపంలోనే పట్నాలు వేస్తే దైవ కళ్యాణంలో పాల్గొన్న అనుభూతి కలుగుతుంది. ప్రతి మూడు, ఐదు సంవత్సరాలకు మల్లన్న దేవుని పట్నాలు వేసుకొని దేవుని కళ్యాణం జరిపించి మొక్కులు తీర్చుకుంటారు. భక్తులు కార్తిక పౌర్ణమి కావడంతో భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారని దేవాలయ వ్యవస్థాపకులు మేకల పద్మ చేంద్రశేఖర్ యాదవ్ మరియు దేవాలయ కమిటీ తెలిపినారు.

# సరస్వతీ మాత పూజతో మొదలై గీత యజ్ఞంతో పూర్తి







**హుస్నాబాద్ టౌన్ :( పీపుల్స్ డైరీ) నవంబర్ 5** హుస్నాబాద్ శ్రీ సరస్వతీ శిశుమందిర్ పాఠశాలలో కార్తీక పౌర్ణమి సందర్భంగా సరస్వతీ మాత పూజతో మొదలై గీత యజ్ఞం తో పూర్తి అయినది ఈ యజ్ఞం లో ప్రధానాచార్యులు పాలరాం శ్రీలత దంపతులు , పోషకులు మెట్టపల్లి కరుణాకర్ దంపతులు చే జరుపడం జరిగినది ఈ కార్యక్రమానికి సిద్దిపేట్ ఉపాధ్యక్షులు కొత్తపల్లి అశోక్ పాఠశాల అధ్యక్షులు గౌరిశెట్టి ప్రకాష్ వారి సతీమణి కార్యదర్శి బబ్బుల రవీందర్ గవారి సతీమణి ప్రబంధకారిణీ సభ్యులు మాడిశెట్టి హేమ లత ఆచార్యులు మాతాజీలు, పోషకులు హితైషులు మాతలు విద్యార్థి ని విద్యార్థులు పాల్గోని విజయవంతం చేసారని తెలుపుటకు సంతోషితున్నాము

## "హడుప్సా" జిల్లా ఉపాధ్యక్షుడిగా కాశిరెడ్డి ఆదిరెడ్డి



**భీమదేవరపల్లి నవంబర్ 5 (పీపుల్స్ డైరీ):** హనుమకొండ జిల్లా అన్ఎయిడెడ్ ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ (హడుప్సా) జిల్లా ఉపాధ్యక్షులుగా భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ గ్రామానికి చెందిన ఎస్ఆర్కే స్కూల్ చైర్మన్ కాశిరెడ్డి ఆదిరెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మంగళవారం హనుమకొండలో జరిగిన హడుప్సా ఎగ్జిక్యూటివ్ కమిటీ సమావేశంలో ఆయనను జిల్లా ఉపాధ్యక్ష పదవికి ఎంపిక చేసినట్లు హడుప్సా ప్రకటించింది. ఆదిరెడ్డి గతంలో ఉమ్మడి కరీంనగర్ ట్రస్మ మీడియా ఇంచార్జిగా, వడుప్సా జిల్లా ఉపాధ్యక్షుడిగా, రాష్ట్ర ట్రస్మ ఉపాధ్యక్షుడిగా, 15 సంవత్సరాలుగా భీమదేవరపల్లి మండల అధ్యక్షుడిగా కొనసాగుతూ, విద్యా రంగానికి విశేష సేవలందించారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రైవేట్ పాఠశాలలకు నాణ్యమైన విద్య, క్రమశిక్షణ, డిజిటల్ ఎడ్యుకేషన్ విస్తరణకై చేసిన కృషి ఆయనకు జిల్లాలో మంచి గుర్తింపును తీసుకువచ్చింది. పదవి బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఆదిరెడ్డి మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంత పాఠశాలల అభివృద్ధి, ప్రైవేటు పాఠశాల లు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కట్టుబడి పనిచేస్తానని అన్నారు. హడుప్సా కార్యకలాపాలను మరింత బలోపేతం చేస్తానని అన్నారు. తన ఎంపికకు సహకరించిన రాష్ట్ర చీఫ్ అడ్వైజర్ యాదగిరి శేఖర్ రావు, జిల్లా చీఫ్ అడ్వైజర్ వర్ధమాన్ జనార్ధన్, జిల్లా అధ్యక్షులు తక్కల్లపల్లి బుజ్జిబాబు, నాయకులు రవీందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, శంకర్ లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈసీ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి, కోశాధికారులు, హడుప్సా ప్రతినిధులు పాల్గొన్నారు.

# జైలు జీవితం మరిచిపోయి దొంగతనాలకు పాల్పడి పోలీసులకు పట్టుబడ్డ నేరస్తుడు సోమసారయ్య

**జమ్మికుంట నవంబర్05 పీపుల్స్ డైరీ.** కరీంనగర్ జిల్లా జమ్మికుంట మండలం పోలీస్ స్టేషన్లో హుజురాబాద్ ఏసిబి మాధవి మీడియాతో సమావేశపరిచి ఎస్ రామకృష్ణ గౌడ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ జమ్మికుంట తన సిబ్బందితో కలిసి మోత్కులగూడెం గ్రామ శివారు ప్రాంతంలో వాహనాల తనిఖీ నిర్వహిస్తున్న సమయంలో ఒక ఆటో డ్రైవర్ టీజ టీజీ 25 టి 0229 అనుమానాస్పదంగా కనిపించగా దాంతో ఆటోను ఆపి తనిఖీ చేయగా ఆటో లోపల ఎరుపు రంగు గడ్డపార పై భాగం లో కట్టి ఉన్నందున దానిపై అనుమానం రావడంతో డ్రైవర్ను అదుపులోకి తీసుకొని విచారించగా అతను తన పేరు సోమ సారయ్య తండ్రి రాజయ్య వయసు 58 సంవత్సరాలు కులం ముదిరాజ్ ఆటో డ్రైవర్ హౌసింగ్ బోర్డ్ కాలనీ జమ్మికుంట నివాసిని అని తెలిపారు అతనిని విచారించగా తాను 2010 సంవత్సరంలో తన భార్య సోమ సత్యమ్మను హత్య చేసిన కేసులో జీవిత ఖైదు శిక్ష పడింది సుమారు 15 సంవత్సరాలు జైల్లో శిక్ష అనుభవించినట్లు చెప్పాడు జైల్లో ఉన్న సమయంలో కొంతమంది దొంగలతో పరిచయం ఏర్పడి వారి వద్ద నుండి దొంగతనాలు చేసి సులభంగా డబ్బు సంపాదించవచ్చని నేర్చుకున్నట్లు తెలిపారు జైలు నుండి విడుదలైన అనంతరం జీవనోపాధి కోసం ఒక ప్యాసింజర్ ఆటో కొనుగోలు చేసుకొని దాని నడుపుతూ రోజుకు సుమారు మూడు వందలు మాత్రమే వచ్చిందని ఆదయం రావడంతో సులువైన మార్గంలో డబ్బు సంపాదించాలని ఉద్దేశంతో దొంగతనాలకు పాల్పడినట్టు ఒప్పుకున్నాడు ఆటోలో గడ్డపార. ఎల్లప్పుడు ఉంచుకొని రాత్రి



సమయంలో షాపులను లక్ష్యంగా తీసుకొని దొంగతనాలు చేసినట్టు తెలిపారు మొదటి నేరం ధర్మారం గ్రామం లో 16 తారీకు ఐదో నెల 2005 రోజున ఒక ఇంటిలో తాళం పగలగొట్టి సుమారు అర తులం బంగారం నగదు 20వేల రూపాయలు అలాగే 12 తారీకు 7వ నెల 2005 రాత్రి కళ్యాణం జువెల్లర్ జమ్మికుంట లో సెట్టర్ తాళం పగలగొట్టిరెండు కిలోల వెండి ఆభరణాలు రెండు తులాల బంగారు ఆభరణాలు అదే రోజున కొండూరు కాంప్లెక్స్ జమ్మికుంట కిరానం సెట్టర్ తాళం పగలగొట్టిలోపలికి ప్రవేశించి 20000 నగదు దొంగతనం చేసినట్లు ఒప్పుకున్నారు 28 తారీకు పదో నెల 2025 అర్ధరాత్రి ఇల్లంతకుంట మండలం రాచపల్లి గవర్నమెంట్ స్కూలు తాళం పగలగొట్టి లాప్టాప్ బ్యాగు దొంగతనం చేసినట్లు 29 తారీకు 10వ నెల 2025 రాత్రి సుమారు రెండు గంటల సమయంలో ఎస్ఎల్ఎస్ జ్యువెలరీ అండ్ వర్క్స్ కొండూరు కాంప్లెక్స్ జమ్మికుంట లోని డిస్కౌంట్ స్టోర్ మొబైల్ షాప్ వెళ్లి తాళం



విరగొట్టి దొంగతనానికి ప్రయత్నించాడు అయితే ఆ సమయంలో అక్కడ ప్రజలు సంచరిస్తూ ఉండడంతో అక్కడి నుండి రాత్రి మూడు గంటల సమయంలో ఎస్ ఎల్ ఎస్ జ్యువెలరీ షాప్ వద్దకు వెళ్లి షట్టర్ లిఫ్ట్ చేసి అందులో నుండి ఐదు గ్రాముల ముక్కుపుడకలు దొంగతనం చేసుకొని అక్కడినుండి అర్ధరాత్రి హనుమకొండకు పారిపోయారు పోలీసు వారు నేరస్తుడి నుండి ఒక్క కిలో 535 కిలో గ్రాముల వెండి వస్తువులు ఐదు గ్రాములు బంగారం ముక్కుపుడకలు 38,500 నగదు స్వాధీనం చేసుకున్నట్లు ఏసిపి మాధవి మీడియా సమావేశంలో తెలిపినారు క్రిమినల్ దొంగ సోమసారయ్యపై రౌడీ షీటర్ కేసు బుక్ చేస్తూ జీవిత ఖైదీ శిక్ష వేసి రిమాండ్ పంపిస్తున్నట్టుగా తెలిపారు క్రిమినల్ నేరస్తుడిని ధైర్యసహకారాలతో పట్టుకున్న ఇద్దరు కానిస్టేబుల్ రాజు. రవి కి నగదు రివార్డు అందజేసుకుంటూ సీఐ రామకృష్ణ గౌడ్ ను పోలీస్ సిబ్బందిని అభినందించినటుగా తెలిపారు.

## పంచామృత అభిషేకం కుంకుమార్చన చండీ హెూమం ఆశీర్వచనం దీపోత్సవం



**హుస్నాబాద్ టౌన్ : (పీపుల్స్ డైరీ)** నవంబర్ 5 దేవాదాయ ధర్మాదాయ శాఖ శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయం హుస్నాబాద్ టౌన్ సిద్దిపేట జిల్లా ఉదయం కార్తీక పౌర్ణమి పర్వదినం సందర్భంగా దేవాలయం ముఖ మండపం లో మహాగణపతి పూజ పంచామృత అభిషేకం కుంకుమార్చన చండీ హెూమం ఆశీర్వచనం దీపోత్సవం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో దేవాలయ మాజీ చైర్మన్ పూదరి లక్ష్మీనారాయణ గౌడ్ అరుణ దంపతులు అన్నదానం చేయగా బొలిశెట్టి శివయ్య పుష్ప సింగిల్ విండో చైర్మన్ ఆకుల వెంకన్న రజిత ఐలేని శ్రీనివాస్ రెడ్డి అనిత చిత్తారి రవీందర్ పద్మ పచ్చిమట్ల రవీందర్ గౌడ్ సుమలత పూదరి చంద్రమౌళి వల్లపు రాజు పున్న సది పచ్చిమాట్లశ్రీకాంత్ గౌడ్ పెరుమాండ్ల నర్సాగౌడ్ దేవాలయ అర్చకులు తాటికొండ పరమేశ్వర్ శర్మ కొత్తకొండ దేవాలయ అర్చకులు టి వినయ్ శర్మ రవి శర్మ శ్రవణ్ శర్మ శశాంక్ శర్మ దేవాలయ సిబ్బంది నీల కుమారస్వామి పున్న హనుమంతు గీ కురు రమేష్ వీర రాజు మరియు భక్తులు పాల్గొన్నారు పి కిషన్ రావు కార్యనిర్వాహణాధికారి శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయం హుస్నాబాద్ టౌన్

## సైదాపూర్ మండలం లో ప్రకృతి వ్యవసాయం

- **ప్రాజెక్ట వ్యవసాయ రైతులతో అజీమ్ ప్రేమ్జీ ఫౌండేషన్ క్షేత్ర సందర్శన మరియు చర్చా కార్యక్రమం**



**సైదాపూర్ నవంబర్ 5 ( పీపుల్స్ డైరీ)**సైదాపూర్ మండలంలో బుధవారం రోజున ఆధ్వర్యంలో అమానగుర్తి, బొమ్మకల్, రామచంద్రపూర్ గ్రామంలో అజీమ్ ప్రేమజీ ఫౌండేషన్ వారు నెల్సన్ రాయల్ ,కండె నరేందర్ , కృషి విజ్ఞాన కేంద్రం జనరల్ సెక్రెటరీ విజయ్ గోపాల్ రెడ్డి , వెంకటేశ్వర రావు , శాస్త్రవేత్తలు, విజయ్ కుమార్ , ప్రకృతి వ్యవసాయ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ కుమార్ , వెంకటేశ్వర్లు గారు, ఇంచార్జ్ మురళీధర్ పాల్గొని రైతులతో ముఖాముఖి నిర్వహించారు. రైతులను ప్రకృతి వ్యవసాయం చేయడం వల్ల మీకు లాభం జరిగిందా నష్టం జరిగిందా అని తెలుసుకోవడం జరిగింది.

## 6 తేదీ నుండి ప్రారంభంకానున్న 11వ జోనల్ క్రీడలు..

- **8 వ తేదీ వరకు జరగనున్న పోటీలు..**



**రాయపర్తి నవంబర్ 5 (పీపుల్స్ డైరీ ):** వరంగల్ జిల్లారాయపర్తి సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో 11వ జోనల్ స్పోర్ట్స్ టోర్నమెంట్స్ 6 నుండి 8వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు పాఠశాల ప్రిన్సిపల్ ఎస్ సరిత ఒక ప్రకటనలో తెలిపారు. ఈ క్రీడా పోటీలకు ముఖ్య అతిథులుగా పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, అడిషనల్ కలెక్టర్ సంధ్యా రాణి, జెడ్ ఓ విద్యా రాణి, డి సి ఓ అపర్ణ పాల్గొనున్నట్లు తెలిపారు. 14 పాఠశాల నుండి1190 విద్యార్థులు ఈ క్రీడా పోటీల్లో పాల్గొన్నట్టు తెలిపారు. అన్ని పాఠశాల ల నుంచి విద్యార్థులు హాజరయ్యారని తెలిపారు. క్రీడ పోటీలు నిర్వహించే గ్రౌండ్ తో పాటు కావాల్సిన అన్ని ఏర్పాట్లను పూర్తి చేసినట్లు తెలిపారు. ఈ పోటీలలో ఖో ఖో, కబడ్డీ,వాలీబాల్, హ్యాండ్ బాల్, బాల్ బ్యాడ్మింటన్, టెన్నికాయిట్, చెస్, క్యారం,అథ్లెటిక్స్, లను అండర్ 14,17, 19 ఇయర్స్ విభాగాల్లో క్రీడా పోటీలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మంత్రి కొండ సురేఖ, ఎంపీ కడియం కావ్య, ఎమ్మెల్యే యశస్విని రెడ్డి,కలెక్టర్ సత్య శారద, జెడ్వ విద్యా రాణి, స్పోర్ట్స్ ఆఫీసర్ రుత్మని పాల్గొననున్నారు.

## బీఆర్ఎస్ గెలుపుతో కాంగ్రెస్ పార్టీకి కనువిప్పు కలగాలి



**సంగారెడ్డి నవంబర్ 05 పీపుల్స్ డైరీ :-** మన బతుకులకు భరోసానిచ్చిన కారు గుర్తుకు ఓటు వేయాలి. బీఆర్ఎస్ గెలుపుతో కాంగ్రెస్ పార్టీకి కనువిప్పు కలగాలని జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక సందర్భంగా ప్రచారం లో పుల్కల్ మండల బి ఆర్ స్ పార్టీ నాయకులు అన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలను పురస్కరించుకొని షేక్ పేట్ డివిజన్ మాగంటి సునీత గోపీనాథ్కు మద్దతుగా ప్రచారం నిర్వహించారు. అనంతరం ఎర్రగడ్డ ప్రజలతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా సింగూర్ బి ఆర్ స్ పార్టీ అధ్యక్షులు చిట్టెపు వీరారెడ్డి మాట్లాడుతూ పేద ప్రజల బ్రతుకులకు భరోసానిచ్చిన పార్టీ బీఆర్ఎస్ అయితే, అబద్ధపు హామీలతో ఇచ్చిన హామీలను నిలబెట్టుకోలేక ప్రజలకు మొండి చెయ్యి చూపిన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు. కాబట్టి నవంబర్ 11న జరిగే ఎన్నికల్లో మన బతుకులకు భరోసానిచ్చిన బీఆర్ఎస్ పార్టీకి మద్దతు తెలుపుతూ 3వ నెంబర్పై ఓటు వేసి మాగంటి సునీత గోపీనాథ్ను భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు.

## హుస్నాబాద్ గొప్ప కళాకారున్ని కోల్పోయింది



**హుస్నాబాద్ టౌన్:( పీపుల్స్ డైరీ) నవంబర్ 5**తెలుగు వాళ్లంతా గర్వించదగిన కళాకారుడు వేముగంటి ప్రసాద్ అని, తను లేకపోవడం హుస్నాబాద్ ప్రాంతానికి గొప్ప లోటు అని జనజాగృతి కళా సమితి అధ్యక్షుడు ముక్కెర సంపత్ కుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం రోజు ప్రముఖ జానపద కళాకారుడు, గాయకుడు, రచయిత వేముగంటి ప్రసాద్ 12వ వర్ధంతిని పురస్కరించుకుని జన జాగృతి కార్యాలయంలో సంపత్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ హుస్నాబాద్ మండలం పోతారం కు



చెందిన వేముగంటి ప్రసాద్ ప్రసిద్ధమైన గాయకుడు అన్నారు. తను పాడిన అనేక సామాజిక, జానపద, భక్తి, యుగళ గీతాలు ఈనాటికీ శ్రోతలను రంజింపచేస్తున్నాయని అన్నారు. తను అనారోగ్యం పాలై 2013లో మరణించడం చాలా బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రసాద్ తన పాటల ద్వారా హుస్నాబాద్ కీర్తి ప్రతిష్టలను ప్రపంచవ్యాప్తం చేశారని గుర్తు చేశారు. త్వరలో ఆయన జ్ఞాపకార్థం విద్యార్థులకు జానపద పాటల పోటీలు నిర్వహిస్తామని సంపత్ వెల్లడించారు.

## మాజీ మంత్రి హరీష్ రావ్ ను పరమార్శించిన అప్పని హరీష్ వర్మ



**వీణవంక నవంబర్ 05( పీపుల్స్ డైరీ)** మండలం లోని రామకృష్ణాపూర్ గ్రామానికి చెందిన అప్పని హరీష్ వర్మ మాజీ మంత్రి ప్రస్తుత సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు తండ్రి తన్నీరు సత్యనారాయణ రావు ఇటీవల అనారోగ్యంతో మరణించారు. తన్నీరు హరీష్ రావు టీం వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు అప్పని హరీష్ వర్మ వారి నివాసంలో సత్యనారాయణ రావు చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి వారి ఆత్మకు శాంతి చేకూరాలని కోరారు ఈ కార్యక్రమం లో టీం సభ్యులు కాత్రేవుల అజయ్ శివ, నాగరాజు సుమన్ కౌశిక్, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## కేంద్రమంత్రి లలన్ సింగ్ పై కేసు నమోదు చేయాలి

- **హుస్నాబాద్ నియోజకవర్గ స్థాయిలో సన్నాక సమావేశం ఏర్పాటుచేసిన తెలంగాణ అంబేద్కర్ సంఘం......**
- **ముఖ్యఅతిథిగా తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెప్యాల ప్రకాష్.......**



**హుస్నాబాద్, నవంబర్ 5, ( పీపుల్స్ డైరీ ):** తెలంగాణ అంబేద్కర్ సంఘం హుస్నాబాద్ నియోజకవర్గ సమావేశాన్నీ హుస్నాబాద్ పట్టణ కేంద్రంలో ఏర్పాటు చేసినారు ఇట్టి సమావేశానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెప్యాల ప్రకాష్ మాట్లాడుతూ..... హుస్నాబాద్ నియోజకవర్గంలో అంబేద్కర్ ఆలోచన విధానాన్ని, సిద్ధాంతాన్ని గ్రామ గ్రామాన ప్రచారం చేసి అంబేద్కర్ సంఘంను బలోపేతం చేయాలని కోరారు. నిన్నటి రోజున కేంద్రమంత్రి లలన్ సింగ్ మాట్లాడుతూ పేద ప్రజలను పోలింగ్ బూతుల దగ్గరికి రానివ్వకండి అని మాట్లాడను రాజ్యాంగాన్ని అవమానపరచడమే కావున అతనిపై తక్షణమే కేసు నమోదు చేసి రాబోయే ఎన్నికల్లో పోటీ చేయకుండా నిషేధించాలని, మంత్రి పదవి నుంచి తొలగించాలని అన్నారు. రాబోయే నవంబర్ 26న రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని గ్రామ గ్రామాన మండల కమిటీల నిర్మాణం చేసి రాజ్యాంగాన్ని రక్షించుకుందాం అని అన్నారు అదేవిధంగా ర్యాలీలు ప్రతిజ్ఞలు చేయాలని పిలుపునిచ్చారు. ఇట్టి కార్యక్రమంలో తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర కార్యదర్శి తొందూరి ఎల్లన్న బహుజన్ ,రాష్ట్ర కార్యదర్శికండే సుధాకర్, హుస్నాబాద్ నియోజకవర్గ అధ్యక్షులు చింతకింది శంకర్, హుస్నాబాద్ మండల అధ్యక్షులు బెజ్జంకి బాబు, అక్కన్నపేట మండల ఉపాధ్యక్షులు జాల రవీందర్ , హుస్నాబాద్ మండల సీనియర్ అంబేద్కరీస్ట్ బత్తుల రవీందర్,అక్కన్నపేట మండలం సీనియర్ నాయకులు కోడముంజ బాలరాజ్, మహిళా నాయకురాలు మొలుగూరి సునీత , బీసీ నాయకులు వేముల జగదీష్, తదితరులు పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రచార జోరు ఇంటింటి ప్రచారంలో నాయిని, కావ్య, నవీన్ యాదవ్..



**జూబ్లీహిల్స్:** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీ నవీన్ యాదవ్ గారికి మద్దతుగా ఈ రోజు బోరబండ డివిజన్ పరిధిలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచార కార్యక్రమంలో వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు శ్రీమతి కడియం కావ్య గారు, ఉప ఎన్నికల ఇంచార్జ్గా వ్యవహరిస్తున్న వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ నాయిని రాజేందర్ రెడ్డి గారు పాల్గొన్నారు. ప్రచారంలో భాగంగా ప్రతి ఇంటిని సందర్శన చేస్తూ ప్రజలతో మమేకమై, కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ పథకాలను వివరించారు. నవంబర్ 11వ తేదీన జరగబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ "హస్తం" గుర్తుకు ప్రజలు ఐక్యంగా ఓటు వేసి శ్రీ నవీన్ యాదవ్ గారిని ఘన విజయం సాధింపజేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా నాయిని రాజేందర్ రెడ్డి గారు మాట్లాడుతూ జనహితమే మా ధ్యేయం. ప్రజల ఆశీర్వాదంతో కాంగ్రెస్ పతాకం ఎగరనుంది. అభివృద్ధి, సంక్షేమం కొనసాగాలంటే హస్తం గుర్తుకు ఓటు వేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఘనంగా దాశరథి కృష్ణమాచార్యులు 38వ వర్ధంతి

- చిన్నగుడూరు మండల కేంద్రంలో నా తెలంగాణ కోటి రతనాల వీణ ప్రపంచానికి చాటి చెప్పిన మహాకవి దాశరథి



**మరిపెడ, అక్టోబర్ 05(పీపుల్స్ డైరీ):** మహబూబాబాద్ జిల్లా చిన్నగుడురు మండల కేంద్రంలో దాశరధీ 38వ వర్ధంతిని కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు బత్యాం రమేష్ సభ అధ్యక్ష జరిగినా కర్యమనికి సీనియర్ రిపోర్టర్ జంపాల చక్రధర్ ,తెలంగాణ విద్యార్థి ఉద్యమకారులు చిత్తారి సోమన్న ,కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు సుధగాని నాగేష్ ,మాట్లాడుతూ దాశరధి కృష్ణమాచార్యులు 38వ వర్ధంతి సభను గూడూరు గ్రామంలో దాశరధి కృష్ణమాచార్యుల జన్మించిన గ్రామంలో నిర్వహించుకోవడం సంతోషకర విషయం అని నా తెలంగాణ కోటి రతనాల వినని ప్రపంచానికి చాటి చెప్పిన మహాకవి దాశరధి కృష్ణమాచార్యులు గారు నిజాం రాజులకు వ్యతిరేకంగా భూస్వాములకు వ్యతిరేకంగా జరిగిన తెలంగాణ సాయుధ పోరాటంలో దాశరధి కృష్ణమాచార్యులు,రంగాచార్యులు, పాత్ర చాలా ముఖ్యమైన పాత్ర జంట కవులు మన చిన్నగూడూరు గ్రామంలో పుట్టడం అంటే ఏ జన్మలు చేసుకున్న పుణ్యమో అని వారు మాట్లాడుతూ దొరల పాలన వ్యతిరేకంగా నిజాం పాలనకు, వ్యతిరేకంగా జరిగిన ఉద్యమంలో దాశరధి గారు జైలు జీవితం సైతం గడిపడం జరిగింది జైల్లో జీవితం గడుపుతూ కూడా జైలు గోడల పైన నా తెలంగాణ కోటి రతనాల వీణాని నిజం రాజు మాకు తరతరాల బూజు అని వారు ఉద్యమంలో ఒక అడుగు వెనక్కి వేయకుండా నిజం రాజులకు భూస్వాములకు వ్యతిరేకంగా పోరాటం చేసినటువంటి మహాకవులు ఆ కవులకు వర్ధంతి సందర్భంగా పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో దాసరి శీను వాస్, పట్ల కిరణ్,దుండి వెంకన్నా,వెంకన్న, పాషా,మల్లేషం, తదితరులు పాల్గొన్నారు.

## కార్తీక పౌర్ణమి సందర్భంగా భక్తి పారవస్యంతో పెద్ద ఎత్తున తరలివచ్చి అయ్యప్ప మాలలు ధరించిన అయ్యప్ప స్వాములు

- శరణు ఘోషతో మారబోయిన అయ్యప్ప ఆలయ ప్రాంగణం



ఏటూరు నాగారం నవంబర్ 5 (పీపుల్స్ డైరీ) మండల కేంద్రంలోని ఆకుల వారి గణపురం నందు ఈ సంవత్సరం ఏప్రిల్ 16న శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి విగ్రహ విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించిన సంగతి విధితమే. కాగా బుధవారం కార్తీక పౌర్ణమి పురస్కరించుకొని అయ్యప్ప స్వామి ఆలయంలో పెద్ద ఎత్తున అయ్యప్ప భక్తులు భక్తి పారవశ్యంతో తరలివచ్చి అయ్యప్ప మాలలు ధరించి దీక్షబూనారు. ఈ సందర్భంగా అయ్యప్పలు చేసిన ఆలయ ప్రాంగణం మారు మోగింది. బుధవారం సుమారుగా 50 మంది ఏ ఉపాధిక్ష మండల పూజకై తీసుకున్నారు. అయ్యప్ప మాలదారులు ఎవరైనా మండల కేంద్రంలో గల అయ్యప్ప స్వామి ఆలయంలో దీక్ష తీసుకోవాలని ఆలయంలో అలలు దుస్తులు పూజ సామాగ్రి కూడా లభిస్తుందని ఆలయ కమిటీ వారు తెలిపారు.

## టీమ్ఇండియా వరల్డ్ క్లాస్ టీమ్.. ప్రపంచ కప్ గెలవడానికి అర్హులు

- న్యూజిలాండ్ ప్రధాని



**హైదరాబాద్,పీపుల్స్ డైరీ:–**మహిళల వన్డే ప్రపంచ కప్ సాధించిన భారత జట్టును న్యూజిలాండ్ ప్రధాని క్రిస్టఫర్ లుక్సాన్ అభినందించారు. న్యూజిలాండ్ ఉమెన్స్ టీమ్ టైటిల్‌ను గెల్చుకోలేకపోయినందున భారత్ ప్రపంచ కప్ గెలవాలని తాను కోరుకు న్నానని లుక్సాన్ అన్నారు. ముఖ్యంగా సెమీ ఫైనల్ లో కఠినమైన ప్రత్యర్థి ఆస్ట్రేలియాను టీమ్ఇండియా మట్టికరిపించడం తనకెంతో నచ్చిందన్నారు .'భారత్, దక్షిణాఫ్రికా మధ్య జరిగిన ఫైనల్ మ్యాచ్ హైలైట్స్ నేను చూశాను. ఛాంపియన్‌గా నిలిచిన టీమ్ఇండియాకు అభినందనలు. భారత్ ప్రపంచ స్థాయి జట్టు. వారి ఆటతీరు అద్భుతం. వరల్డ్ కప్ గెలవడానికి అర్హులు. న్యూజిలాండ్ గెలిస్తే బాగుం డేది. అయినప్పటికీ మా జట్టు ప్రదర్శన పట్ల గర్వపడుతున్నాం. ఆస్ట్రేలియాను ఏ జట్టు ఓడించినా మేం సంతోషిస్తాం. భారత్ ఈ విషయం లో ముందుంటుంది' అని లుక్సాన్ పేర్కొన్నారు.తాజాగా ముగిసిన ప్రపంచ కప్‌లో న్యూజిలాండ్‌తో జరిగిన మ్యాచ్‌లో భారత్ డక్‌వర్త్ లూయిస్ ప్రకారం 53 పరుగుల తేడాతో గెలిచిన సంగతి తెలిసిందే. టోర్నీలో కివీస్ ఏడు మ్యాచ్‌ల్లో నాలుగే పాయింట్లు సాధించి లీగ్ దశకే పరిమితమైంది. 2025కు ముందు ఆస్ట్రేలియా ఏడుసార్లు, ఇంగ్లాండ్ నాలుగుసార్లు, న్యూజిలాండ్ ఒకసారి వరల్డ్ కప్ సాధించాయి. ఇటీవల ముగిసిన టోర్నీలో టీమ్ఇండియా ఛాంపియన్‌గా నిలిచి ప్రపంచ కప్ సాధించిన నాలుగో దేశంగా నిలిచింది.

### హైడ్రోజన్ బాంబ్ పేల్చిన రాహుల్.. ఈసీ కౌంటర్



**హైదరాబాద్,పీపుల్స్ డైరీ:–** హరియాణా అసెంబ్లీ ఎన్నికల్లో ఓట్ల చోరీ జరిగిందని బుధవారం కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆరోపించారు. హైడ్రోజన్ బాంబ్ పేరిట ఎన్నికల సంఘం, భాజపాపై తీవ్ర విమర్శలు గుప్పించారు. వాటికి ఎన్నికల సంఘం నుంచి కౌంటర్ వచ్చింది. గత ఏడాది హరియాణాలో ఎన్నికలు జరిగాయని, వాటికి ముందు హస్తం పార్టీ నుంచి ఎలాంటి అభ్యంతరాలు రాలేదని చెప్పారు. "రాహుల్ గాంధీ ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ సమర్థిస్తున్నారా? వ్యతిరేకిస్తున్నారా..? హరియాణాలో అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఓటర్ జాబితాపై కాంగ్రెస్ ఎలాంటి అభ్యంతరాలు వ్యక్తంచేయలేదు. పోలింగ్ స్టేషన్లలో కాంగ్రెస్ పోలింగ్ ఏజెంట్లు ఏం చేస్తున్నారు" అని ప్రశ్నించింది.

## ఢిల్లీ వాయు కాలుష్యం... భారత్‌కు సహాయం చేసేందుకు సిద్ధమన్న చైనా

- గాలి నాణ్యత దిశగా గణనీయ విజయాలు సాధించిన చైనా



**హైదరాబాద్,పీపుల్స్ డైరీ:–**ఢిల్లీలో గాలి నాణ్యత ప్రమాదకర స్థాయికి పడిపో యిన నేపథ్యంలో సహాయం చేయడానికి సిద్ధంగా ఉన్నామని చైనా ప్రకటించింది. ఢిల్లీ, ఎన్‌సీఆర్ ప్రాంతాలు తీవ్రమైన వాయు కాలుష్యంతో ఉక్కిరిబిక్కిరి అవుతున్నాయి. కేంద్ర కాలుష్య నియం త్రణ బోర్డు (సీపీసీబీ) గణాంకాల ప్రకారం చాలా ప్రాంతాల్లో గాలి నాణ్యత సూచి 400 మార్కును దాటింది. గాలి నాణ్యతను మెరుగుపరచడంలో చైనా గణనీయమైన విజయాలు సాధించిందని, ఈ విషయంలో భారత్‌కు సహకరించడానికి తాము సిద్ధంగా ఉన్నామని భారత్‌లోని చైనా ఎంబసీ అధికార ప్రతినిధి యూజింగ్ సామాజిక మాధ్యమం 'ఎక్స్' వేదికగా ఒక ప్రకటనలో తెలిపారు. ఒకప్పు డు తమ దేశం కూడా తీవ్రమైన పొగమంచుతో ఇబ్బంది పడిందని, అలాంటి సమస్యలను ఎదు ర్కొంటున్న వారితో తమ అనుభవాలను పంచుకోవడానికి తాము సిద్ధంగా ఉన్నామని యూజింగ్ పేర్కొన్నారు. భారత్ త్వరలోనే ఈ పరిస్థితి నుంచి బయటపడుతుందని ఆశిస్తున్నామని ఆయన అన్నారు. గతంలో పొగమంచుతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్న చైనా, గాలి నాణ్యతను మెరుగుపరుచుకోవడంలో అద్భుతమైన ఫలితాలు సాధించింది. ఒకప్పుడు బీజింగ్‌తో పాటు పలు చైనా నగరాలు, పారిశ్రామిక కేంద్రాల్లో కాలుష్యం తీవ్రంగా ఉండేది. దీనిని గుర్తించినా చైనా ప్రభుత్వం కఠినమైన నియంత్రణ చర్యలు చేపట్టింది. గాలి నాణ్యత ప్రమాణాలను నిర్దేశించి వాటిని తప్పనిసరిగా పాటించేలా చర్యలు తీసుకుంది. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠినమైన జరిమానాలు విధించడంతో పాటు శిక్షలు కూడా అమలు చేసింది. ఫలితంగా గాలి నాణ్యత గణనీయంగా మెరుగుపడింది.కాలుష్యాన్ని తగ్గించే క్రమంలో చైనా వేగంగా పునరుత్పాదక ఇంధన వనరుల వైపు మళ్లింది. విద్యుత్ వాహనాలు, పవన, సౌర విద్యుత్ ఉత్పత్తిపై భారీగా పెట్టుబడులు పెట్టింది. వాయు కాలుష్యం తీవ్రంగా ఉన్న సమయాల్లో కాలుష్య కారక కర్మాగారాలను తాత్కాలికంగా మూసివేయడంతో పాటు కొన్ని కర్మాగారాలను పట్టణాలు, నగరాలకు దూరంగా తరలించింది. ఈ చర్యల ద్వారా పట్టణ ప్రాంతాల్లో గాలి నాణ్యత మెరుగుపడింది. ఢిల్లీతో సహా భారత్‌లోని నగరాల్లో కూడా చైనా తరహా కఠిన చర్యలు తీసుకుంటే పరిస్థితి మెరుగుపడుతుందని పర్యావరణ నిపుణులు సూచిస్తున్నారు.

## ప్రభుకు గౌరవ డాక్టరేట్ రావడం అభినందనీయం

- సామాజిక సేవలో అపూర్వ కృషి గుర్తించిన ఏసియా ఇంటర్నేషనల్ యూనివర్సిటీ.
- నిత్య జనగణమన రూపకర్త ఏసీపీ పింగళి ప్రశాంత్ రెడ్డి ప్రశంశం ..




**జమ్మికుంట, నవంబర్ 5 పీపుల్స్ డైరీ.** తమిళనాడు రాష్ట్రంలోని హెూసూర్ నగరంలో ఇటీవల ఏసియా ఇంటర్నేషనల్ రీసెర్చ్ యూనివర్సిటీ వారు జమ్మికుంట మండలం అంబాల ప్రభాకర్ (ప్రభు) కు సామాజిక సేవా రంగంలో గౌరవ డాక్టరేట్ పట్టా ప్రధానం చేశారు. ఈ సందర్భంగా పలువురు సామాజిక కార్యకర్తలు, సీనియర్ జర్నలిస్టులు పాల్గొని ప్రభును శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా నిత్య జనగణమన రూపకర్త, ఖాజిపేట అసిస్టెంట్ పోలీస్ కమిషనర్ పింగళి ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ ప్రభు తన స్వలాభం కన్నా సమాజ సేవను పెద్దదిగా భావిస్తాడు. ఎవరికైనా కష్టం, ఆపద వచ్చినప్పుడు ముందుండి సహాయం చేయడం ఆయన అలవాటు. దశాబ్దం పైగా నిస్వార్థంగా సేవ చేస్తున్న ఈయన నిజంగా కైండ్ హార్టెడ్ పర్సన్, హీ ఈజ్ బ్రాడ్ మైండెడ్ ఐ యామ్ ప్రౌడ్ ఆఫ్ హిమ్," అని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు యం.డి. నసీరుద్దీన్, అన్వర్, ముస్తఫా తదితరులు పాల్గొన్నారు.

## బీసీ సంఘం జిల్లా అధికార ప్రతినిధిగా పెసరు కుమారస్వామి ముదిరాజ్ నియామకం

- బీసీల హక్కుల కోసం కృషి చేస్తానన్న కుమారస్వామి



**సైదాపూర్ నవంబర్ 5 ( పీపుల్స్ డైరీ )** తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం కరీంనగర్ జిల్లా అధికార ప్రతినిధిగా సైదాపూర్ మండలం లస్మన్నపల్లి గ్రామానికి చెందిన పెసరు కుమారస్వామి ముదిరాజ్ నియమితులయ్యారు. జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు నాగుల కనకయ్య గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్ బుధవారం రోజు అధికార నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కుమారస్వామి ముదిరాజ్ మాట్లాడుతూ "బీసీల ఐక్యత కోసం, ఆర్థికంగా రాజకీయంగా ఎదగడానికి కృషి చేస్తాను. నా మీద నమ్మకంతో జిల్లా అధికార ప్రతినిధి బాధ్యతలు అప్పగించిన నాయకులందరికీ కృతజ్ఞతలు," అన్నారు.కార్యక్రమంలో సైదాపూర్ మండల బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు జంపాల భూపతి, మండల నాయకులు దోకిడి తిరుపతి, ఉపాధ్యక్షులు నీర్ల సతీష్ ముదిరాజ్, ఈరాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## మొలంగూర్ శివాలయంలో కార్తీక పౌర్ణమి వేడుకలు



**పీపుల్స్ డైరీ: శంకరపట్నం :05** శంకరపట్నం మండల పరిధిలోని మొలంగూర్ గ్రామంలో కొలువైన పురాతన శివాలయంలో కార్తీక మాసం పురస్కరించుకుని, బుధవారం నాడు కార్తీక పౌర్ణమి వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాలు విజయవంతంగా పూర్తయినట్లు ఆలయ పూజారి బంగిమట్టం శివప్రసాద్ తెలిపారు. కార్తీక పౌర్ణమి విశేషాలు శివాలయంలో పౌర్ణమి సందర్భంగా విశేషమైన అభిషేక కార్యక్రమాలు నిర్వహించారు. ముఖ్యంగా పంచామృతాలతో స్వామివారికి అభిషేకం చేశారు. ఈ సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని దీప దానాలు చేశారు.భక్తులు 365 వత్తులతో స్వామివారికి దీపోత్సవ మహెూత్సవాన్ని నిర్వహించారు. ఈ దీపోత్సవాన్ని భక్తులందరూ ముట్టించడం (వెలిగించడం) జరిగిందన్నారు.కార్యక్రమం అనంతరం భక్తులందరికీ ఆలయ పూజారి శివప్రసాద్ ఆశీర్వచనం ఇచ్చి, తీర్థప్రసాదాలను అందజేశారు.

# జయ్యారం గ్రామంలో చేప పిల్లల పంపిణీ

- 100% సబ్సిడీ తో చాప పిల్లల పంపిణీ చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం కు ధన్యవాదాలు తెలియజేసిన మత్స్యకారుల
- సాహకర సంఘం జయ్యారం గ్రామం అధ్యక్షుడు మారబోయిన వెంకటేశ్వర్లు వెంకటేశ్వర్లు



**మరిపెడ , అక్టోబర్ 05(పీపుల్స్ డైరీ):** మహబుబాబాద్ జిల్లా చిన్నగుడురు మండలం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకం గా,మత్స్యకారులకోసం ప్రవేశ పెట్టిన ఉచిత పధకం ఉచిత చేప పిల్లల పధకం ఉచిత రెండు లక్షల ముప్తై వొదు వేల చేప పిల్లల కాంగ్రెస్ ప్రభుత్వం ఇవ్వడం ద్వారా మత్స్యకారుల ఆర్థికంగా అభివృద్ధి చెందుతారని మత్స్యకారుల సాహకర సంఘం గ్రామ అధ్యక్షుడు,అధ్యక్షుడు మారబోయిన వెంకటేశ్వర్లు మాట్లాడం జరిగింది ఈ కార్యక్రమంలో అధికారులు జిల్లా మత్సి శాఖ శాఖ, అధికారులు గంగన్ శివ, ప్రసాద్, జిల్లా మత్స్య శాఖ పర్యవేక్షకులు దామర శ్రీనివాస్ ,ఏవో భాస్కర్, చిప్ ప్రమోటర్, కొత్తూరు రమేష్, రాష్ట్ర ఉపాధ్యక్షులు గోడుగు శ్రీనివాస్, జిల్లా అధ్యక్షులు సహదేవ్, జిల్లా కార్యదర్శి పిట్టల ధనంజయ, మరిపెడ అధ్యక్షులు భయ్యా ఉపేందర్, చిన్నగూడూరు మండల అధ్యక్షులు గంగారబోయిన శ్రీనివాస్, కేసముద్రం మార్కెట్ డైరెక్టర్ ఆవుల శ్రీనివాస్,ఈ కార్యక్రమంలో బీస్ మల్లేశం, వీరభద్రం, వెంకన్న, ఉప్పలయ్య రమేష్ వెంకన్న వీరన్న తదితరులు పాల్గొన్నారు.

## అన్నిరకాల పంటలకు మద్దత్తు ధర ఇవ్వాలిలిఆళ్ళపల్లి మండల కేంద్రంలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి




**ఆళ్ళపల్లి నవంబర్ 5(పీపుల్స్ డైరీ):**మండల పరిధిలో అకాల వర్షాలవలన పంటలు నష్ట పోయిన రైతంగాన్ని ఆదుకోవాలని, అన్ని రకాల పంటలను మద్దత్తు ధరతో కొనుగోలు చేయాలనీ, మర్కోడు. రామాంజి గూడెం. ఆళ్ళపల్లి.. అనంతోగు లో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని, కోతులకు కుటుంబ నియంత్రణ చేసి కోతుల నుండి పంట నష్టాలను నివారించాలని, తడిచిన ధాన్యం, మొక్కజొన్న కొనుగోలు చేయాలనీ డిమాండ్ చేస్తూ అఖిలభారత రైతుకులి సంఘం ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ నిర్వహించడం జరిగింది .అనంతరం ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి బట్టు సురేష్. జిల్లా నాయకులు పూనెం రంగన్న. బత్తిని సత్యం. మెస్సు గోపాల్ మాట్లాడుతూ రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంటలు చేతికొచ్చే దశలో అకాలంగా కురుస్తున్న వర్షాలకు తీవ్రంగా నష్టపోయాయని ఆవేదన చెందారు. లక్షల రూపాయల అప్పులు చేసి పెట్టుబడులతో పండించిన పంటలు వర్షాల వల్ల తడిసి మొలకెత్తి కొన్నిచోట్ల పూర్తిగా, కొన్ని చోట్ల పాక్షికంగా దెబ్బతిన్నాయని తెలిపారు. నష్టపోయిన పంటలను ప్రభుత్వం సర్వే చేసి రైతులను ఆదుకోవాలని, తడిచిన ధాన్యాన్ని షరతులు లేకుండా కొనుగోలు చేయాలని కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలనీ డిమాండ్ చేసారు.మధ్య దళారీల దోపిడీని అరికట్టాలని డిమాండ్ చేశారు.ఈ సమస్యలు పరిష్కరించక పోతే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.అలాగే నవంబర్ 10 తారీకు న రైతు సమస్య లపై ఛలో కలెక్టర్ ఆఫీస్ ముట్టడి ని జయప్రదం చేయాలని రైతులకు పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో నాయకులు పూనెం లక్ష్మన్. రాంబాబు. మంగ ముతక్క శిరోమణి సుభద్ర. బొజ్జన్న. శేఖర్. లాజర్. వెంకన్న. రామన్న. గదేరాజు. వెంకటేశ్వర్లు. తదితరులు పాల్గొన్నారు.

# సంపాదకీయం

## ప్రాణాలు పోతున్నా పాఠాలు నేర్వరా?



మరోసారి తెలుగు నేలపై గుడిలో జరిగిన తొక్కిసలాటలో భక్తుల ప్రాణాలు గాలిలో కలిసిపోయాయి. శనివారం నాడు శ్రీకాకుళం జిల్లా కాశీబుగ్గలో కార్తిక ఏకాదశి సందర్భంగా శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయానికి భక్తులు పోటెత్తారు. తొక్కిసలాటలో రైలింగ్ విరిగి పోయి భక్తులు ఒకరి మీద ఒకరు పడి అక్కడికక్కడే 9 మంది మరణించారు. తీవ్రంగా గాయాల పాలైన భక్తులు మరికొందరు ఉన్నారు యథావిధిగా పాలకులు జరిగిన దుర్ఘటనకు దిగ్భ్రాంతి, విచారం వ్యక్తం చేశారు. ఎక్స్‌గ్రేషియా కూడా ప్రకటించారు. ఆలయాల వద్ద పర్వదినాలలో భక్తులు ఎంతమంది వస్తారో అందుకు తగిన ఏర్పాట్లు చేసుకోకపోవడం ఆలయ నిర్వాహకుల వైఫల్యమే. అంబులెన్సులు కూడా అందుబాటులో లేకపోవడం ఆందోళనకరమైన విషయం. అది ప్రైవేట్ ఆలయమనీ, నిర్వాహకులు భక్తులకు భద్రతా విషయంలో సరియైన చర్యలు తీసుకోలేదనీ స్వయానా ముఖ్యమంత్రి ఆరోపించడం గమనార్హం. సహజంగా ప్రైవేటైజేషన్ పాలసీని మనసా వాచా కర్మణా ఆహ్వానించి సమర్థించే మనిషి ఆలయం విషయంలో అది ప్రైవేటు వ్యక్తి నడిపిస్తున్నా డనీ, దానిలో భద్రతా చర్యలు కొరవడ్డాయనీ, అధికారులకు సరైన సమాచారం లేదనీ ఆరోపించడం వింతగా ఉంది. దేవుడి విషయంలో భక్తులకు అది ప్రైవేట్ ఆలయమా, లేక టీటీడీ నిర్వహిస్తున్న ఆలయమా అనే విచక్షణ ఉండదు. వాళ్లకు దేవుడు, భక్తి ప్రధానం కానీ ఆలయ నిర్వాహకులు కాదు. ఈ సంవత్సరం ఏప్రిల్ 30వ తేదీన సింహాచలంలో కొలువై ఉన్న శ్రీ వరాహ లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయంలో కూడా వర్షాలకు తడిసి ఉన్న గోడ కూలి ఏడుగురు భక్తులు దుర్మరణం పాల య్యారు. అక్కడ కూడా సరైన భద్రతా ఏర్పాట్లు లేవనేది సుస్పష్టం. ఈ సంవత్సరం జనవరిలో తిరుపతిలో వైకుంఠ ఏకాదశి టికెట్ల కొనుగోలుకై జరిగిన తోపులాటలో ఆరుగురు తమ విలువైన ప్రాణాలు పోగొట్టుకొన్నారు. మరి తిరుపతిలో కొన్ని వేలమంది రక్షక భటులు భద్రతా పర్యవేక్షణ చేస్తుంటారు. భక్తుల క్యూలను ఎప్పటికప్పుడు నియంత్రిస్తుంటారు. అయినా భక్తుల తోపులాటలు తొక్కిస లాటల ముందు రక్షకభటుల పనితనం తెల్లబోయింది.

### కాశీబుగ్గ ఆలయం ప్రైవేటు వ్యక్తులది కావచ్చు.

మరి సింహాచలం, తిరుపతి దేవస్థానాలు ప్రభుత్వమే నిర్వహిస్తున్నది కదా! మరి అక్కడ ఎవరిని నిందించాలి? పోయిన ప్రాణాలు తిరిగిరావు. దిగ్భ్రాంతి, ఎక్స్‌గ్రేషియా, సంతాపం అన్ని యథా ప్రకారమే జరిగాయి. కానీ ఎవరు పాఠాలు నేర్చుకుంటున్నట్లు కనపడటం లేదు. అసమర్థతను కప్పిపుచ్చుకోవడానికి సమస్యను పక్కదారి పట్టించే ప్రయత్నాలు కూడా మనం చూశాం. అధికారులు కూడా తాము చేయాల్సిందంతా చేశామని చేతులు ఎత్తేస్తే జరిగే ఘోర ప్రమాదాలు ఇలాగే ఉంటాయి. ఇవి ప్రకృతి విపత్తులు కావు, మానవ తప్పిదాలు మాత్రమే అని గమనించాలి.

# తుపాను బాధిత రైతులందరికీ పంట బీమా వర్తింపజేయాలి

- కృష్ణా జిల్లాలో జగన్ పర్యటన
- తుపాను ప్రభావిత ప్రాంతాల్లో రైతుల పరామర్శ
- కూటమి ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు



**హైదరాబాద్,పీపుల్స్ డైరీ:**-టీడీపీ నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం రైతు వ్యతిరేక విధానాలను అవలంబిస్తోందని, మొంథా తుపాను కారణంగా నష్టపోయిన రైతులందరికీ తక్షణమే పంటల బీమా పథకాన్ని అమలు చేయాలని వైసీపీ అధినేత జగన్ డిమాండ్ చేశారు. ప్రకృతి వైపరీత్యాల వల్ల నష్టపోయిన రైతులకు ఈ పథకం ద్వారానే ఉపశమనం లభిస్తుందని ఆయన అన్నారు. మంగళ వారం కృష్ణా జిల్లాలోని తుపాను ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించిన జగన్, పంట నష్టపోయిన రైతులను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా మొంథా తుపాను వల్ల 15 లక్షల ఎకరాల్లో పంటలు దెబ్బతిన్నాయని, కేవలం వరి పంటే 11 లక్షల ఎకరాల్లో నష్టం వాటిల్లిందని ఆవేదన వ్యక్తం చేశారు. నష్టపరిహారం ఎగ్గొట్టేందుకే ప్రభుత్వం పంట నష్టం అంచనాలను తూతూమంత్రంగా చేపట్టిందని ఆరోపించారు. ఒక్క రోజులోనే లెక్కింపు పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారని, కానీ క్షేత్రస్థాయిలో ఏ అధికారి పర్యటించలేదని 25 జిల్లాల రైతులు ముక్తకంఠంతో చెబుతున్నారని అన్నారు. పంటల బీమాను రద్దు చేసి ముఖ్యమంత్రి చంద్రబాబు పెద్ద తప్పు చేశారని, దాని ఫలితంగా రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని జగన్ విమర్శించారు. బీమా ప్రీమియం చెల్లించకపోవడం ప్రభుత్వ తప్పిదమే కాబట్టి, బకాయిపడ్డ రూ.600 కోట్లను ప్రభుత్వమే చెల్లించి, రాబోయే రబీ సీజన్‌కు కూడా ప్రీమియం కట్టాలని డిమాండ్ చేశారు. ఈ 18 నెలల సంకీర్ణ ప్రభుత్వ పాలనలో 16 సార్లు తుపానులు, కరవు వంటి విపత్తులు వచ్చినా రైతులకు అండగా నిలవలేదని మండిపడ్డారు. "రైతులు తీవ్ర కష్టాల్లో ఉంటే, చంద్రబాబు ఏరియల్ సర్వే చేసి లండన్ వెళతారు... ఆయన కుమారుడు లోకేశ్ ఏమో ముంబైలో క్రికెట్ మ్యాచ్ చూస్తారు.... రైతులను గాలికి వదిలేశారు" అని జగన్ తీవ్రస్థాయిలో విమర్శించారు. రెండేళ్లుగా ఇస్తానన్న రూ.20,000 ఇన్‌పుట్ సబ్సిడీ ఇవ్వకుండా కేవలం రూ.5,000 ఇచ్చి చేతులు దులుపుకున్నారని ఆరోపించారు. తమ ప్రభుత్వ హయాంలో ఇన్‌పుట్ సబ్సిడీ, పంటల బీమాను సకాలంలో అందించామని గుర్తుచేశారు. "మేము అధికారంలో ఉన్నప్పుడు 85 లక్షల మంది రైతులకు ప్రీమియం చెల్లించాం. రూ.3,000 కోట్ల ధరల స్థిరీకరణ నిధి ఏర్పాటు చేసి రైతులకు మద్దతు ధర కల్పించాం. మొత్తం రూ.78,000 కోట్లు రైతుల కోసం ఖర్చు చేశాం. కానీ, ఈ ప్రభుత్వం కేవలం బ్యాంకు రుణాలు తీసుకున్న 19 లక్షల మందికి మాత్రమే బీమా వర్తింపజేసి మిగతా వారిని వదిలేసింది" అని జగన్ వివరించారు. ప్రభుత్వం ప్రీమియం చెల్లించడంలో విఫలమైనందున, నష్టపోయిన రైతులందరికీ బీమా మొత్తాన్ని చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు.

# ప్రజల ప్రాణాలంటే చంద్రబాబుకు లెక్కలేదా?

- బొత్స సత్యనారాయణ
- కాశీబుగ్గ ఘటన ప్రభుత్వ బాధ్యతారాహిత్యానికి నిదర్శనమన్న బొత్స
- ప్రభుత్వ వైఫల్యాల నుంచి దృష్టి మరల్చేందుకే డైవర్షన్ పాలిటిక్స్ అని విమర్శ
- నకిలీ మద్యం కేసులో టీడీపీ నేతలపై ఎందుకు చర్యలు లేవని ప్రశ్న



**హైదరాబాద్,పీపుల్స్ డైరీ:**-వైసీపీ ఎమ్మెల్సీ, మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ ఏపీలోని కూటమి ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో ధ్వజమె త్తారు. రైతుల సమస్యలు, కాశీబుగ్గ తొక్కిసలాట ఘట న వంటి పలు అంశాల్లో ప్రభుత్వ వైఫల్యాలను ఆయన ఎండగట్టారు. ప్రకృతి విపత్తులతో రైతులు తీవ్రంగా నష్టపోతే ప్రభుత్వం నుంచి కనీస భరోసా కరవైందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం మీడియాతో మాట్లాడిన బొత్స, తుపాను కారణంగా పంట నష్టపోయిన రైతులను ఆదుకోవ డంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. "వైసీపీ హయాంలో రైతులకు గిట్టుబాటు ధర, సబ్సిడీ అందించడంతో పాటు పంటల బీమా ప్రీమియంను కూడా ప్రభుత్వమే చెల్లించింది. కానీ ఈ ప్రభుత్వం ఆ భారాన్ని రైతులపైనే మోపుతోంది. ఇప్పటివరకు పంట నష్టంపై ఎలాంటి ప్రకటన చేయలేదు. సీఎం, మంత్రుల మాటలు తప్ప చేతల్లో ఏమీ కనిపించడం లేదు" అని విమర్శించారు. రైతుల పట్ల కూటమి ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. కాశీబుగ్గ ఆలయంలో జరిగిన తొక్కిసలాట ఘటనపై బొత్స తీవ్రంగా స్పందించారు. అది ప్రైవేట్ ఆలయమని చెప్పడం ప్రభుత్వ బాధ్యతారాహిత్యానికి నిదర్శనమని మండిపడ్డారు. "ఎక్కువ మంది భక్తులు వస్తారని అంచనా వేయాల్సిన బాధ్యత ప్రభుత్వానికి లేదా? ప్రజల ప్రాణాలంటే చంద్రబాబుకు లెక్కలేదా?" అని నిలదీశారు. తిరుపతి, సింహాచలం ఘటనల నుంచి ప్రభుత్వం ఎలాంటి గుణపాఠం నేర్చుకోలేదని ఆయన విమర్శించారు. ప్రభుత్వ వైఫల్యాలు బయటపడిన ప్రతిసారీ ఏదో ఒక అంశాన్ని తెరపైకి తెచ్చి ప్రజల దృష్టిని మరల్చడం కూటమి ప్రభుత్వానికి అలవాటుగా మారిందని బొత్స ఆరోపించారు. నకిలీ మద్యం కేసులో టీడీపీ నేత జయచంద్రారెడ్డిపై ఎందుకు చర్యలు తీసుకోలేదని ప్రశ్నించారు. గతంలో డ్రగ్స్ కేసులోనూ టీడీపీ నేతలను వదిలేశారని గుర్తుచేశారు. ఇదే సమయంలో ఎల్లో మీడియాను చూస్తుంటే నవ్వాలో, ఏడవాలో అర్థం కావడం లేదంటూ వ్యంగ్యాస్త్రాలు సంధించారు. భోగాపురం విమానా శ్రయం విషయంలో నిర్మాణానికి అవసరమైన అప్రోచ్ రోడ్లు, ఇతర అభివృద్ధిపై దృష్టి పెట్టాలని హితవు పలికారు. రైతులు, వైద్యం, విద్య, భక్తుల భద్రత వంటి ఏ అంశంలోనూ ఈ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని బొత్స విమర్శించారు.

## 'జూబ్లీహిల్స్ ప్రగతి నివేదిక' విడుదల చేసిన

# కేటీఆర్... రేవంత్ రెడ్డికి సవాల్

- కేసీఆర్ నిర్మించిన కమాండ్ కంట్రోల్ సెంటర్‌లోనే ఈరోజు కూర్చుంటున్నారన్న కేటీఆర్
- హైదరాబాద్ నగరాన్ని కేసీఆర్ అత్యంత భద్రత కలిగిన నగరంగా తయారు చేశారన్న కేటీఆర్

**హైదరాబాద్,పీపుల్స్ డైరీ:**-బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జూబ్లీహిల్స్‌లో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలపై ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఒక నివేదికను విడుదల చేశారు. 'జూబ్లీహిల్స్ ప్రగతి నివేదిక' పేరుతో తెలంగాణ భవన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా, గత రెండేళ్లలో నగరంలో ఒక్క ఫ్లైఓవర్ అయినా నిర్మించారా అని ఆయన ప్రశ్నించారు. కేసీఆర్ నాయకత్వంలో నిర్మించిన కమాండ్ కంట్రోల్ సెంటర్‌లోనే రేవంత్ రెడ్డి ఈరోజు కూర్చుని మాట్లాడుతున్నారని ఆయన విమర్శించారు. హైదరాబాద్ నగరాన్ని అత్యంత భద్రత కలిగిన నగరంగా బీఆర్ఎస్ ప్రభుత్వం తీర్చిదిద్దిందని అన్నారు. అయితే, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో క్రైమ్ రేటు 41 శాతం, హైదరాబాద్ కమిషనరేట్ పరిధిలో 60 శాతం పెరిగిందని ఆయన ఆరోపించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనలో పట్టపగలు నేరాలు జరుగుతున్నాయని, పారిశ్రామికవేత్తల తలకు తుపాకులు పెట్టి బెదిరించే పరిస్థితులు నెలకొన్నాయని ఆయన అన్నారు. నగరంలో తుపాకీ సంస్కృతి పెరిగిందని విమర్శించారు. రాష్ట్రానికి రేవంత్ రెడ్డే ముఖ్యమంత్రి, హోంమంత్రి అయినా, ఆయన చేతిలో పవర్ కనిపించడం లేదని ఎద్దేవా చేశారు. ముంబై పోలీసులు వచ్చి చర్లపల్లిలో రూ. 12 వేల కోట్ల డ్రగ్స్ పట్టుకున్నారంటే ప్రభుత్వం ఎంత నిర్లక్ష్యంగా ఉందో అర్థం చేసుకోవచ్చని అన్నారు. హైదరాబాద్ నగరాన్ని ఎవరు చెత్త నగరంగా మార్చారో చర్చకు రావాలని సవాల్ విసిరారు. కాంగ్రెస్ లేకుంటే ముస్లింలు లేరనే అభిప్రాయం రేవంత్ రెడ్డికి ఉందని, ఈ భ్రమ నుంచి ముఖ్యమంత్రి బయటకు వస్తే మంచిదని హితవు పలికారు. మనది లౌకికవాద దేశమని అన్నారు. దీనిని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గుర్తుంచుకోవాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఉన్నా లేకపోయినా ముస్లింలు ఉంటారని అన్నారు.

# 'వసంతం-2025' వస్త్ర ప్రదర్శన ప్రారంభించిన మంత్రి నారా లోకేశ్...

- విజయవాడలో 'వసంతం-2025' చేనేత ఎగ్జిబిషన్ ప్రారంభం ముఖ్య అతిథిగా మంత్రి నారా లోకేశ్
- 'కొత్తూరు వసంత వర్ణ' నూతన బ్రాండ్ ఆవిష్కరణ
- సహజసిద్ధ రంగులతో తయారైన కొత్త బ్రాండ్



**హైదరాబాద్,పీపుల్స్ డైరీ:**-విజయవాడ నగరంలోని ఎంజీ రోడ్డులో ఉన్న శ్రీ శేషసాయి కల్యాణ వేదికలో ఏర్పాటు చేసిన 'వసంతం-2025' చేనేత, చేతివృత్తుల ప్రదర్శనను రాష్ట్ర మంత్రి నారా లోకేశ్ బుధవారం ప్రారంభించారు. క్రాఫ్ట్ కౌన్సిల్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన సహజ రంగులతో తయారుచేసిన 'కొత్తూరు వసంత వర్ణ' అనే నూతన చేనేత బ్రాండ్‌ను ఆవిష్కరించారు. ఈ ప్రదర్శనలో దేశంలోని వివిధ రాష్ట్రాలకు చెందిన చేనేత కళాకారులు, చేతివృత్తుల వారు రూపొందించిన ఉత్పత్తులను 70కి పైగా స్టాళ్లలో ప్రదర్శనకు ఉంచారు. ప్రదర్శనను ప్రారంభించిన అనంతరం మంత్రి లోకేశ్ అక్కడి స్టాళ్లను సందర్శించి, ఉత్పత్తులను పరిశీలించారు. కళాకారులతో మాట్లాడి వారి నైపుణ్యాన్ని అభినందించారు. దీనిపై మంత్రి నారా లోకేశ్ సోషల్ మీడియాలో స్పందిస్తూ, "క్రాఫ్ట్ కౌన్సిల్ ఆఫ్ ఏపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ ప్రదర్శనను ప్రారంభించడం సంతోషంగా ఉంది. ఇక్కడ ఏర్పాటు చేసిన స్టాళ్లను పరిశీలించాను. మన కళాకారుల ప్రతిభ అద్భుతంగా ఉంది. ప్రకృతి సహజసిద్ధ రంగులతో తయారుచేసిన 'కొత్తూరు వసంత వర్ణ' బ్రాండ్‌ను ఆవిష్కరించడం ఆనందదాయకం" అని తెలిపారు. చేనేత కళకు, చేతివృత్తుల వారికి ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ఆయన హామీ ఇచ్చారు.





# కూటమి ప్రభుత్వంలోనే రైతుకు న్యాయం

- మంత్రి నాదెండ్ల మనోహర్ ఖరీఫ్‌లో 51 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలుకు ఏర్పాట్లు
- రైతులకు 24 గంటల్లోనే నగదు జమ చేసేందుకు ప్రయత్నిస్తున్నామన్న మంత్రి
- గత ప్రభుత్వం రూ.1,670 కోట్ల బకాయిలు పెట్టిందని ఆరోపణ



**హైదరాబాద్,పీపుల్స్ డైరీ:**-కూటమి ప్రభుత్వం తీసుకువచ్చిన సంస్కరణలతోనే రైతులకు నిజమైన న్యా యం జరుగుతోందని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ స్పష్టం చేశారు. ఈ ఖరీఫ్ సీజన్‌లో రైతుల నుంచి 51 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొను గోలు చేసేందుకు ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసిందని ఆయన వెల్లడించారు. విజయవాడలోని సివిల్ సప్లై భవన్‌లో బుధవారం ఆయన మీడియాతో మాట్లాడా రు. సుమారు రూ.12,200 కోట్ల విలువైన ధాన్యాన్ని కొనుగోలు చేయనున్నట్లు మంత్రి తెలిపారు. ఇందుకోసం రాష్ట్రవ్యాప్తంగా 4,041 రైతు సేవా కేంద్రాలు, 3,803 ధాన్యం కొనుగోలు కేంద్రాలను సిద్ధం చేశామని, 16,700 మంది సిబ్బంది ఈ ప్రక్రియలో పాల్గొంటారని వివరించారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకుని 6 కోట్ల గోతాలను అందుబాటులో ఉంచామన్నారు.

### గత ప్రభుత్వ నిర్వాకం.. మా ప్రభుత్వ పారదర్శకత

గత ప్రభుత్వం రైతులకు రూ.1,670 కోట్ల బకాయిలు పెట్టి వెళ్లిందని, ధాన్యం డబ్బులను 6 నుంచి 9 నెలల వరకు చెల్లించకుండా ఇబ్బంది పెట్టిందని నాదెండ్ల మనోహర్ విమర్శించారు. అయితే, తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 87 శాతం ధాన్యం డబ్బులను కేవలం 48 గంటల్లోనే రైతుల ఖాతాల్లో జమ చేసిందని గుర్తుచేశారు. ఈసారి ఆ సమయాన్ని 24 గంటలకు తగ్గించేందుకు కృషి చేస్తున్నామని హామీ ఇచ్చారు. తేమ శాతం కొలతలో పారదర్శకత కోసం ఒకే కంపెనీకి చెందిన యంత్రాలను వాడతామని, అవసరమైతే బ్లూటూత్ ద్వారా రీడింగ్ తీసుకునే వ్యవస్థ ఏర్పాటు చేస్తామని చెప్పారు. వాట్సాప్‌లో 'అని మెసేజ్ చేయడం ద్వారా రైతులు తమ ధాన్యం అమ్మకం షెడ్యూల్ చేసుకునే సౌకర్యాన్ని కూడా కల్పించామన్నారు.

### కొత్త పథకాలు, రైతులకు భరోసా

జనవరి నుంచి రేషన్ కార్డు ఉన్న ప్రతి కుటుంబానికి కిలో గోధుమపిండిని రూ.18 కే అందిస్తామని మంత్రి ప్రకటించారు. ఇందుకోసం 2,400 మెట్రిక్ టన్నుల గోధుమపిండిని సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. నవంబర్ మాసంలో వర్ష సూచన ఉన్న నేపథ్యంలో రైతులను ఆదుకునేందుకు 50 వేల టార్పాలిన్‌లను ఉచితంగా పంపిణీ చేస్తామన్నారు. ఈ-క్రాప్‌లో పంట నష్టాన్ని నమోదు చేస్తే ప్రభుత్వం ధాన్యం కొనదంటూ కొందరు తప్పుడు ప్రచారం చేస్తున్నారని, దాన్ని ఎవరూ నమ్మవద్దని మంత్రి కోరారు. ఈ-క్రాప్‌లో నమోదైన ప్రతి గింజనూ నూటికి నూరు శాతం కొనుగోలు చేసి తీరుతామని ఆయన భరోసా ఇచ్చారు. రాష్ట్రంలో ఇప్పటికే 39.51 లక్షల ఎకరాల్లో ఈ-క్రాప్ నమోదు పూర్తయిందని, 85 లక్షల మెట్రిక్ టన్నుల దిగుబడి వస్తుందని అంచనా వేస్తున్నట్లు తెలిపారు.

### ఏకేవీఆర్ కళాశాల ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల శ్రమదానం

**భీమదేవరపల్లి నవంబర్ 5 (పీపుల్స్ డైరీ):**హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ ఏకేవీఆర్ కళాశాల ఆధ్వర్యంలో ప్రత్యేక శీతకాల శిబిరంలో భాగంగా బుధవారం ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు శ్రమదానం కార్యక్రమం నిర్వహించారు. మండలంలోని శ్రీ కొత్తకొండ వీరభద్ర స్వామి ఆలయం చుట్టు ప్రక్కల ప్రాంతంలో శ్రమదానం చేయడం జరిగింది. అలాగే చంటయ్యపల్లి,ముస్తాఫాపూర్ గ్రామాల దారిలో అడ్డంగా ఉన్న చెట్ల కొమ్మలను తొలగించి, బాటను శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో 150 మంది ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్లు, ప్రిన్సిపాల్ భూపతి శ్రీకాంత్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ఓదెలు భారతి పాల్గొన్నారు.



పీపుల్స్ డైరీ
కరీంనగర్
గురువారం, 6 నవంబర్ 2025
సంపుటి : 15, సంచిక : 165


## సిరికొండ ఆత్మీయ పరామర్శ

శాయంపేట, నవంబర్5,(పీపుల్స్ డైరీ) : మండల కేంద్రంలో సీనియర్ నాయకులు ఉద్యమ నాయకుడు ,తెరాస మాజీ మండల అధ్యక్షుడు బలిజ నరసింహారావును మాజీ స్పీకర్ ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి కలిసి ఆత్మీయంగా పలకరించి ఆరోగ్య విషయాలు అడిగి తెలుసుకున్నారు. నాటి ఉద్యమ జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. అనంతరం ఇటీవల ప్రమాదానికి గురైన టిఆర్ఎస్ నాయకుడు రాజమహమ్మద్, భార్య ఫౌజియలను ఎమ్మెల్సీ మాజీ స్పీకర్ సిరికొండ మధుసూదనాచారి పరామర్శించారు. కొన్ని రోజుల క్రితం రాజమహమ్మద్ అతని భార్య ఊరికి వెళ్తున్న క్రమంలో మాందారి పేట రంగనాయకుల బోడు దగ్గర హఠాత్తుగా అడవి పంది బైక్ ను తాకడంతో ఇద్దరు కింద పడటంతో ఫౌజియాకు తీవ్ర గాయాలయ్యాయి. పక్కటెముకలు విరిగి తలకు రక్తస్రావం కావడంతో హుటాహుటిన హనుమకొండ లో ని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించి వైద్యం అందించారు. వారిని పరామర్శించిన సందర్భంలో ధైర్యంగా ఉండాలని అండగా ఉంటానని ధైర్యం చెప్పారు. వారి వెంట మాజీ మండల అధ్యక్షుడు గుర్రం రవీందర్, బగ్గి రమేష్ , పొడిశెట్టి గణేష్ , నిమ్మల మహేందర్, దుంపల మహేందర్,పల్లెబోయిన సారయ్య , కరుణాకర్,అరికిళ్ల విజయ్, ప్రభాకర్ ,శంకర్, శ్రీనివాస్, అశోక్, తదితరులు ఉన్నారు.

## అయ్యప్ప స్వామి మాల ధారణ



కేసముద్రం, నవంబర్ 5 (పీపుల్స్ డైరి) స్థానిక శ్రీ ధర్మశాస్త్ర దేవాలయంలో ఆలయ ప్రధాన తాంత్రిక వర్యులు బ్రహ్మశ్రీ విష్ణు నారాయణ పొట్టి చేతుల మీదగా బుధవారం కార్తీక పౌర్ణమి పురస్కరించుకొని అయ్యప్ప ఆలయంలో ఉమ్మడి దన్నసరి, సబ్ స్టేషన్ తండా కాలనిలోని అష్టదశ కుటీరం నుండి 33 మంది భక్తులు శ్రీధర్మశాస్త్ర దేవాలయ ప్రధాన కార్యదర్శి యాకుబ్ రెడ్డి ఆధ్వర్యంలో అయ్యప్ప మాల ధరించారు. ఈ సందర్భంగా మాల ధరించిన స్వాములు అయ్యప్ప ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గురు స్వామి మాట్లాడుతూ.. 41 రోజులు కఠోర దీక్షతో పూజలు నిర్వహిస్తే.. అయ్యప్ప స్వామి అనుగ్రహంతో అనుకున్న కోరికలు నెరవేరుతూ ప్రతి ఒక్కరూ సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని చెప్పారు. అయ్యప్ప అనుగ్రహం కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గురు స్వాములు వాంకుడోత్ బిచ్చు, వాంకుడోత్ రవి, ఉపేందర్, గుగులోత్ వీరన్న, కన్య స్వాములు, కత్తి స్వాములు, గంట స్వాములు, గదా స్వాములు, భక్తులు, పాల్గొన్నారు.

## సింగరేణి ఉద్యోగుల గైహాజరుపై కౌన్సిలింగ్



**గణపురం, నవంబర్ 05 (పీపుల్స్ డైరీ) :** మండలంలోని ఓసి త్రీ, 8 ఇంక్లైన్ గని లో పనిచేస్తున్న సింగరేణి ఉద్యోగులు గై హాజరుపై బుధవారం ప్రాజెక్ట్ గని మేనేజర్లు కౌన్సిల్ నిర్వహించారు. గై హాజరైన కార్మికులకు కీలక సూచనలు చేశారు. తక్కువ మస్టర్లు నమోదు చేసిన ఉద్యోగులకు పలు సూచనలు చేశారు. 16 కంటే తక్కువ భూగర్భ మస్టర్లు 20 కంటే తక్కువ ఉపరితల మస్టర్లు నమోదు చేసిన ఉద్యోగులు ఈ సెషన్‌కు హాజరయ్యారు. ఈ కౌన్సెలింగ్ సెషన్‌కు ప్రాజెక్ట్ మేనేజర్ రాంబాబు, గని మేనేజర్ సునీల్ కుమార్, సంక్షేమ అధికారి సాయికృష్ణ, కార్యాలయ సూపరింటెండెంట్ కిరణ్ నాయకత్వం వహించారు. యూనియన్ నాయకులు శంకర్, శ్రీనివాస్, కృష్ణారెడ్డి సమక్షంలో అధికారులు సిబ్బందికి తగిన సలహాలు అందించారు. హాజరు పట్ల ఉద్యోగులకు ఉన్న బాధ్యతను, క్రమం తప్పకుండా పనికి రావడం వలన కలిగే ప్రయోజనాలను వివరించారు. ఉత్పత్తి లక్ష్యాలను చేరుకోవడానికి, వ్యక్తిగత వృద్ధిని సాధించడానికి క్రమబద్ధమైన హాజరు అత్యంత ముఖ్యమని చెప్పారు. ఈ సందర్భంగా, ఉద్యోగులందరూ ఇకపై 150 కంటే ఎక్కువ భూగర్భ మస్టర్లు మరియు 200 కంటే ఎక్కువ ఉపరితల మస్టర్లు తప్పనిసరిగా నమోదు చేయాలని అధికారులు సూచించారు. సంస్థాగత లక్ష్యాలను చేరుకోవడంలో ఉద్యోగులందరు సహకరించాలని కోరారు.

## 28వ డివిజన్ ముంపు ప్రాంతాల్లో నిత్యావసర సరుకులు పంపిణీ



**మట్టెవాడ, నవంబర్ 5 (పీపుల్స్ డైరీ):** వరంగల్ తూర్పు 28వ డివిజన్ లోని వరద ముంపు ప్రాంతాల్లోని సంతోషిమాత కాలనీ, సంతోషిమాత కాలనీ 2లో 400 కుటుంబాలకు బుధవారం స్థానిక కార్పొరేటర్ గందె కల్పన నవీన్ 16 రకాల నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈసందర్భంగా గందె కల్పన నవీన్ కమిషనర్ చాహత్ బాజ్ పాయితో డివిజన్లోని ఉన్నటువంటి ప్రధాన సమస్యల గురించి చర్చించగా కమిషనర్ సానుకూలంగా స్పందించారని కార్పొరేటర్ గందె కల్పన తెలిపారు. అలాగే మార్వాడి సమాజ్ వారు వరదలు వచ్చినప్పుడు కాలనీ వాసులందరికీ ఆశ్రయం కల్పించినందుకు వారికి కృతజ్ఞతలు తెలిపారు. వర్షాలు తగ్గుముఖం పట్టిన తర్వాత డివిజన్లోని సమస్యలను సానుకూలంగా పరిష్కరిస్తానని కార్పొరేటర్ కల్పన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కొత్తపెల్లి రాజేష్, శంకర్ సింగ్, చకిలం సతీష్, బాగల్ కళ్యాణ్, నరసింహారెడ్డి, కనకాచారి, బోయిని రవి, పోకల రాము పాల్గొన్నారు.

## అన్నదానంలో పాల్గొన్న డీఐఈఓ


### కార్తీక పౌర్ణమి ప్రత్యేక అన్నప్రసాద వితరణ



మట్టెవాడ, నవంబర్ 5 (పీపుల్స్ డైరీ): కార్తీక పౌర్ణమి పర్వదినం సందర్భంగా శ్రీ వెంగమాంబ సేవాసమితి ఆధ్వర్యంలో గత ఏడు నెలలుగా ప్రతీ పౌర్ణమి రోజు జరుగుతున్న అన్నదానంలో వరంగల్ జిల్లా మాధ్యమిక విద్యాధికారి (డీఐఈఓ) డాక్టర్ గంగిశెట్టి శ్రీధర్ సుమన్ పాల్గొని అన్నప్రసాద సేవ ప్రారంభించారు. శ్రీ వెంగమాంబ సేవా సమితి చైర్మన్, నిర్వాహకులు దివ్వెల పూర్ణచందర్ నేతృత్వంలో వరంగల్ స్టేషన్ రోడ్డులోని ఆకారపు కాశీ విశ్వేశ్వర స్వామి దేవాలయం ఆవరణలో ప్రతీ నెల పౌర్ణమి వేళలో 400 మందికి అన్నప్రసాద వితరణ జరుగుతున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా డీఐఈఓ శ్రీధర్ సుమన్ పలువురికి అన్నప్రసాదాన్ని వడ్డించి, పేదల కోసం పని చేస్తున్న వెంగమాంబ సేవాసమితి కార్యకర్తలను అభినందించారు. ఈ కార్యక్రమంలో వెంగమాంబ సేవాసమితి నిర్వాహకుడు దివ్వెల పూర్ణచందర్, ఆలయ ప్రధానార్చకులు లంకా శివకుమార్ శర్మ, సభ్యులు యాద శ్రీనివాస్, కాసం మల్లికార్జున్, గుండా సురేష్, మధు, రవి, అరుణ్, సాగర్, లిక్కి వెంకన్న, రామేశ్వర్ రావు, బుచ్చన్న, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## రిజర్వేషన్లు అమలు చేసే వరకు ఉద్యమం ఉధృతం చేస్తాం

### ▸▸ జేఏసీ మండల కన్వీనర్ రామకృష్ణ గౌడ్




చిట్యాల, నవంబర్ 5 (పీపుల్స్ డైరీ) : కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేసేవరకు ఎస్సీ ఎస్టీ బీసీ సంఘాల ఆధ్వర్యంలో ఉద్యమం ఉధృతం చేస్తామని టేకుమట్ల మండల జేఏసీ కన్వీనర్ నేరెళ్ల రామకృష్ణ గౌడ్ అన్నారు. మేము ఎంతో మాకు అంత అనే నినాదంతో బీసీలకు విద్యా ఉద్యోగ రాజకీయల్లో 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేస్తూ హైదరాబాదు ఉస్మానియా యూనివర్సిటీలో విద్యార్థులు తలపెట్టిన నాలుగు రోజుల దీక్షలో బుధవారం టేకుమట్ల మండల బీసీ రిజర్వేషన్ సాధన సమితి జేఏసీ కన్వీనర్ నేరెళ్ల రామకృష్ణ గౌడ్ హాజరై దీక్షలో కూర్చుని మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉస్మానియా యూనివర్సిటీలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన విద్యార్థులు బిసి వాదాన్ని బలపరుస్తూ తమ తమ ప్రాంతాల్లో ప్రజలను ఏకం చేస్తూ బీసీ రిజర్వేషన్ సాధించేవరకు ఉద్యమించాలని పిలుపునిచ్చారు. విద్యార్థులు పాల్గొన్న ప్రతి ఉద్యమం ఫలించిందని నేడు బీసీ రిజర్వేషన్ సాధించేవరకు విద్యార్థి లోకం ఉద్యమాన్ని ఉధృతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఐఏఎస్ ఆఫీసర్ చిరంజీవులు భీమ్ డ్రం ఓయూ ప్రెసిడెంట్ మాదుగుల వెంకట్ సామ్రాట్ కేవీ గౌడ్ రాజారాం యాదవ్ అశోక్ సార్ తదితరులు పాల్గొన్నారని తెలిపారు.

# బ్లాస్టింగ్ తో భయాందోళన..!

- గణపురం మండలాన్ని వణికించిన బ్లాస్టింగ్
- 'మా పిల్లలు భయపడుతున్నారు' :- గ్రామస్తులు
- కొండంపల్లిలో గోడల్లో చీలికలు
- సాయంత్రం బ్లాస్టింగ్ సమయం అంటేనే ఉత్కంఠ
- "సాయంత్రం అంటే భయం" అంటున్న గ్రామస్తులు
- పేలుళ్ల శబ్దం వినగానే గుండెల దడదడ
- భద్రతా చర్యలేవీ లేవని ప్రజల విమర్శ
- ఓసి త్రీ బ్లాస్టింగ్‌పై అధికారుల మౌనం

గణపురం, నవంబర్ 05 (పీపుల్స్ డైరీ):

మండల పరిధిలోని ఓసి త్రీ ప్రాజెక్టుపై జరుగుతున్న బ్లాస్టింగ్ పనులు ఇప్పుడు ప్రజల్లో భయాందోళనకు కారణమయ్యాయి. రోజూ సాయంత్రం నాలుగు నుంచి ఐదు గంటల మధ్య భారీ పేలుళ్ల శబ్దాలు వినిపిస్తుండటంతో స్థానిక గ్రామాలు వణుకుతున్నాయి. ఒక్కసారిగా భూమి కంపినట్లు అనిపించడం, ఇళ్ల గోడలు, పైకప్పులు కదిలిపోవడంతో గ్రామస్తులు భయపడిపోతున్నారు. ఓసి త్రీ పరిసర గ్రామాలైన గణపురం, ధర్మరావుపేట, బస్వరాజ్‌పల్లి, కొండాపూర్, కొండంపల్లి, నగరంపల్లిలో పరిస్థితి మరింత తీవ్రంగా మారింది. బ్లాస్టింగ్ సమయం దగ్గర పడితే పిల్లలనుంచి వృద్ధుల వరకు అందరి గుండెల్లో పీడకల మొదలవుతుందని గ్రామస్తులు చెబుతున్నారు. షాప్ సెట్టర్లు, ఇళ్లలో అల్మారాలు, ఫ్యాన్లు, గృహోపకరణాలు కదలిపోవడం ప్రతీరోజూ జరుగుతుంది. కొందరు కుటుంబాలు భయంతో ఆ సమయానికి ఇళ్ల బయట కూర్చుంటున్నట్లుగా సమాచారం. ఈ మేరకు ఒక గ్రామస్తుడు మాట్లాడుతూ... "మా ఇల్లు గోడల్లో చీలికలు వచ్చాయి. బ్లాస్టింగ్ శబ్దం వస్తుంటే పిల్లలు కూడా భయంతో కేకలు వేస్తున్నారు. అధికారులు ఒక్కసారి వచ్చి మా పరిస్థితి చూడాలి" అంటూ వాపోయారు. మరొకరు చెబుతూ, "ఏదో రకంగా బ్లాస్టింగ్ జరుగుతూనే ఉంది కానీ భద్రతా చర్యలు మాత్రం లేవు. ముందుగానే సమాచారం ఇచ్చినా మనం జాగ్రత్తలు తీసుకోవచ్చు" అన్నారు. స్థానిక ప్రజలు అధికారులు స్పందించాలని కోరుతున్నారు. బ్లాస్టింగ్ చేయడానికి ముందు సమాచారం ఇవ్వాలని, ఇళ్లకు, దుకాణాలకు జరిగే నష్టానికి పరిహారం అందించాలని డిమాండ్ చేస్తున్నారు. అధికారులు తక్షణం స్పందించి ప్రజల్లోని భయాన్ని తొలగించే చర్యలు చేపట్టాలంటూ గ్రామస్తులు తెలిపారు. ప్రజల భయంతో పనులు స్తంభించిపోయే పరిస్థితి నెలకొంటుందనే ఆందోళన వ్యక్తమవుతోంది. పిల్లల చదువులు, మహిళల దైనందిన జీవనం



కూడా ఈ పేలుళ్లతో అస్తవ్యస్తంగా మారిందన్నారు. బ్లాస్టింగ్ కొనసాగితే పెద్ద ప్రమాదం జరగొచ్చని గ్రామస్థులు హెచ్చరిస్తున్నారు.

## నవంబర్ 7న జాబ్ మేళా నిర్వహణ

### జిల్లా ఉపాధి కల్పన అధికారి కొండపల్లి శ్రీరామ్

**ఖమ్మం, నవంబర్ 05 (పీపుల్స్ డైరీ) :** జిల్లాలోని నిరుద్యోగ యువతీ, యువకులకు ప్రైవేట్ రంగం భారత్ హ్యుందాయ్ ప్రై. లిమిటెడ్, ఖమ్మం నందు సేల్స్ కన్సల్టెంట్స్(మేల్)- 22, సర్వీస్ అడ్వయిజర్- 2 ఉద్యోగాలు కల్పించుటకు నవంబర్ 7న శుక్రవారం ఉదయం 10.00 గంటల నుండి మోడల్ కెరీర్ సెంటర్ (ప్రభుత్వ ఐటిఐ., టేకులపల్లి) ఖమ్మం నందు జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి అధికారి కొండపల్లి శ్రీరామ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.

ఖమ్మం, మధిర, సత్తుపల్లి, కొత్తగూడెం లలో పని చేసే విధంగా సేల్స్ కన్సల్టెంట్స్ (మేల్) పోస్టుకు ఏదేని డిగ్రీ, టూ వీలర్ డ్రైవింగ్ లైసెన్స్ గల 22 నుండి 30 వయస్సు కలిగిన యువకులు అర్హులని, ఎంపికైన వారికి వేతనం 18 వేల రూపాయలు ఉంటుందని అన్నారు.

సర్వీస్ అడ్వయిజర్ ఉద్యోగాల ఖాళీలకు డీజిల్ మెకానిక్/ బిటెక్ మెకానిక్ అర్హత గల 22 నుండి 30 సంవత్సరాల వయస్సు గల యువతీ, యువకులు అర్హులని, ఎంపికైన వారికి వేతనం 12 వేల రూపాయలు ఉంటుందని తెలిపారు. మొత్తం 24 ఉద్యోగాల భర్తీకి గాను జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు, తమ విద్యార్హతల సర్టిఫికెట్ జిరాక్స్ కాపీలతో జాబ్ మేళాకు అర్హత గల యువతీ, యువకులు హాజరు కావాలని, ఇతర వివరాలకు 7036902902 నందు సంప్రదించాలని జిల్లా ఉపాధి కల్పన అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## ఇనుగుర్తిలో కార్తీక పౌర్ణమి: భక్తుల కోలాహలం

**ఇనుగుర్తి నవంబర్ 05 (పీపుల్స్ డైరీ):**ఇనుగుర్తి మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానంలో కార్తీక పౌర్ణమి సందర్భంగా భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. కార్తీక మాసం ఆరంభం నుంచే భక్తిశ్రద్ధలతో పూజలు చేస్తున్న భక్తులు, ఈ పౌర్ణమి నాడు మరింత ఉత్సాహంగా ఆలయానికి హాజరయ్యారు. దేవస్థానంలో ప్రధాన అర్చకులు తిరునాహరి కృష్ణమాచార్యులు ఆధ్వర్యంలో కుంకుమ అర్చన, దీపారాధన వంటి ప్రత్యేక పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. భక్తులు "ఓం నమశ్శివాయ" నినాదాలతో ఆలయ ప్రాంగణం మార్మోగిపోయింది. చిన్న పిల్లల్లో కూడా భక్తి భావం గణనీయంగా పెరగడంతో వారు దేవుని దర్శనం కోసం ఆసక్తిగా తరలివచ్చారు. కార్తీక మాసంలోని ప్రతి పవిత్ర రోజునట్లు, ఈ పౌర్ణమి దినం ఇనుగుర్తిలో ఆధ్యాత్మిక ఉత్సాహాన్ని నింపింది. అదే విధంగా శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో భక్తులకు వజనపల్లి శ్రీధర్-కవిత దంపతులు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు ఆ దంపతులను ఆశీర్వదించారు.



# అంగరంగ వైభవంగా జరుగుతున్న గట్టు జాతర



కరకగూడెం, నవంబర్ 05,(పీపుల్స్ డైరీ)

కరకగూడెం మండలంలోని దట్టమైన అడవిలో విస్తరించిన సమ్మక్క సారలమ్మ ఆలయం వద్ద కార్తీక పౌర్ణమి సందర్భంగా గట్టు జాతర అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. ఈ పుణ్యక్షేత్రానికి వందల, వేల సంఖ్యలో భక్తులు తరలివచ్చి, ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకుంటున్నారు. రహదారి సౌకర్యాలు తక్కువగా ఉండటం వల్ల ద్విచక్ర వాహనాలు, ట్రాక్టర్లు, ఎడ్లబండ్ల సహాయంతో భక్తులు ఆలయాన్ని చేరుకుంటున్నారు. ఆహ్లాదకరమైన అడవి వాతావరణంలో సమ్మక్క సారలమ్మను దర్శించుకుంటే కోరిన కోరికలు తప్పక మానసిక శాంతి, ఆశీర్వాదం కలుగుతాయని స్థానిక భక్తులు ధర్మపరంగా నమ్మకం చూపుతున్నారు. ఈ జాతర కోయ జాతికి సంబంధించిన పోలేబోయిన వంశస్థులు ప్రతి ఏటా ఈ జాతరను నిర్వహిస్తుంటారు.

**గట్టు జాతర విశేషాలు**

గట్టు ప్రాంతంలో కార్తీక పౌర్ణమి సందర్భంగా జాతర నిర్వహించబడుతోంది. ముందు తెల్లవారుజామున నుండి భక్తులు తులసి గద్దె వద్ద దీపాలు వెలిగించి, ఆలయాలలో ప్రత్యేక పూజలు చేస్తున్నారు.నదీ తీరాలలో... ఆలయాల వద్ద పవిత్ర స్నానం చేసి, హారతులు సమర్పిస్తారు.

**రహదారి పరిస్థితి?**

ఆలయం ప్రాంతానికి రోడ్డు సౌకర్యం తక్కువగా ఉంది.ద్విచక్ర వాహనాలు, ట్రాక్టర్లు, ఎడ్లబండ్ల ద్వారా భక్తులు కష్టంగా ప్రయాణిస్తున్నారు.దట్టమైన అడవిలో ఉండటం వల్ల భక్తులకు ప్రశాంతమైన వాతావరణంలో ఆలయ దర్శనం ఆనందదాయకంగా ఉంటుంది. ఆలయం దగ్గరే పుట్ట ఉండడం వల్ల కార్తీక పౌర్ణమి సందర్భంగా పాలు పోస్తుంటారు.

**భక్తుల అనుభవాలు**

అడవి మధ్యలో ఉన్న ఈ ఆలయానికి వెళ్లి, సమ్మక్క సారలమ్మను దర్శించుకోవడం వల్ల భక్తులకు ప్రశాంతత లభిస్తుందని వారు చెబుతున్నారు. దీంతో ఆలయం ప్రత్యేక ప్రాధాన్యత సంతరించుకుంది. (5 నవంబర్) రాత్రి వందల నుంచి వేల సంఖ్యలో భక్తజనం ఈ జాతరలో పాల్గొంటారు.ఈ జాతర కార్తీక పౌర్ణమి రోజున గ్రామీణ ప్రాంత ప్రజలకు, భక్తులకు అందమైన ఆనందం, మానసిక శాంతి, మరియు దైవానుభూతి కలిగించే పండుగగా నిలుస్తోంది.ఈ ఆలయం మణుగూరు నుంచి దాదాపు 40 కిలోమీటర్ల దూరం ఉంటుంది. కరకగూడెం నుంచి ఐదు కిలోమీటర్లు అడవిలోకి ప్రయాణం చేయాల్సి ఉంటుంది. కొంతమంది భక్తులు అయితే జాతర ముందు రోజు రాత్రికే అక్కడికి చేరుకొని అడవిలో నిద్రించి ఉదయాన్నే మొక్కులు చెల్లించి కుటుంబ సమేతంగా వంట వార్పు కార్యక్రమాలు చేసుకొని సరదాగా ఆహ్లాదకరమైన వాతావరణాన్ని ఆస్వాదిస్తారు. భక్తుల సౌకర్యార్థం రహదారి మార్గాన్ని అభివృద్ధి చేయాలని పలువురు సందర్భంగా కోరుతున్నారు.

# జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి

### కాంగ్రెస్ అభ్యర్థి అఖండ విజయం ఖాయమని ధీమా

**ఖమ్మం, నవంబర్ 5 (పీపుల్స్ డైరీ) :** జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ కు మద్దతుగా ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి బుధవారం కొల్లూరు డబల్ బెడ్రూమ్ ఏరియాలో కార్నర్ మీటింగ్ లలో పాల్గొన్నారు. ప్రజల వద్దకు వెళ్లి కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. అన్ని వర్గాలు, అన్ని ప్రాంతాల సంక్షేమానికి తగిన ప్రాధాన్యం ఇచ్చిందని తెలిపారు. బీఆర్ఎస్, బీజేపీ రెండూ ఒకటేనని విమర్శించారు. అర్హులందరికీ రేషన్ కార్డులిచ్చి సన్న బియ్యం అందజేస్తున్నామని, ఉచిత విద్యుత్.. తదితర పథకాలతో ఎంతో లబ్ధి కలుగుతోందని ప్రజలకు వివరించారు. జూబ్లీహిల్స్ ప్రజల మద్దతు కాంగ్రెస్ అభ్యర్థికే ఉందని.. ఇక్కడ నవీన్ యాదవ్ అఖండ విజయం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పిసిసి మాజీ ప్రధాన కార్యదర్శి భూపతిరెడ్డి, సీనియర్ నేత సత్యనారాయణ రెడ్డి తదితరులున్నారు.




# పంచాయతీ కార్యదర్శిపై చర్య తీసుకోవాలి

### సిపిఎం మండల కార్యదర్శి సోమ మల్లారెడ్డి

గోవిందరావుపేట,నవంబర్ 5(పీపుల్స్ డైరి) గోవిందరావుపేట మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ సపాయి కార్మికుడి పై పంచాయతీ కార్యదర్శి వేధింపులు తాలలేక చిలక వెంకన్న గడ్డి మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డారని బాధ్యుడైన కార్యదర్శి దేగల శంకర్ పై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని సిపిఎం గోవిందరావుపేట మండల కార్యదర్శి సోమ మల్లారెడ్డి డిమాండ్ చేశారు, బుధవారం సిపిఎం మండల కార్యదర్శి విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ గత కొద్ది రోజులుగా వెంకన్నను పంచాయతీ కార్యదర్శి వైదిలింపులకు గురిచేసినట్లు మరణ వాంగ్మూలం ఓ చిట్టి పై రాయడం జరిగిందని తెలిపారు, వెంకన్న గడ్డి మందు తాగ డాన్నిగమనించిన కార్మికులు తోటి కార్మికులు వైద్య చికిత్స నిమిత్తంములుగు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా పరిస్థితి విషమంగా ఉండడంతో వరంగల్ ఎంజిఎంకు తరలించినట్లు మల్లారెడ్డి తెలిపారు, ఈ విషయమై ఉన్నతాధికారులు విచారణ జరిపి కార్యదర్శి పై చర్య తీసుకోవాలని మల్లారెడ్డి ప్రభుత్వాన్ని కోరారు, గ్రామపంచాయతీ లో స్వీపర్గా పర్మినెంట్ ఉద్యోగిగా చిలక వెంకన్న పనిచేస్తున్నాడని తెలిపారు. గత కొద్దిరోజులుగా పంచాయతీ కార్యదర్శి శంకర్ డబ్బుల కోసం వేధింపులకు గురి చేసినట్లు మరణ వాంగ్మూలంలో తెలిపారని ఆయన అన్నారు. అతని వేధపులు తట్టుకోలేక వెంకన్న బుధవారం ఉదయం గడ్డి మందు తాగి అపస్మారక స్థితిలోకి వెళ్ళగా ములుగు ప్రభుత్వ ఆసుపత్రికి తోటి కార్మికులు మరియు కుటుంబ సభ్యులు తరలించారని ఆయన తెలిపారు. అక్కడ ప్రాథమిక వైద్యం అందించగా నుండి వరంగల్ ఎంజిఎంకు స్థానిక ములుగు వైద్యులు పంపించినట్లు తెలిపారు. ఈ విషయంలో ఉన్నతాధికారులు వెంటనే జోక్యం చేసుకొని పూర్తిస్థాయిలో విచారణ జరిపి స్థానిక పంచాయతీ కార్యదర్శి చర్యలు తీసుకోవాలని మల్లారెడ్డి డిమాండ్ చేశారు.



సిపిఎం మండల కార్యదర్శి సోమ మల్లారెడ్డి





## ఏనుకూరులో ఘనంగా కార్తీక పౌర్ణమి

### ఆలయాలకు పోటెత్తిన భక్తులు

**ఏన్కూరు, నవంబర్ 5, పీపుల్స్ డైరీ :** మండల వ్యాప్తంగా కార్తీక పౌర్ణమి వేడుకలు బుధవారం భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఈ సందర్భంగా శివాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. శివనామస్మరణతో ఆలయాలు మారు మ్రోగాయి. ఏనుకూరు గార్ల ఒడ్డు, టిఎల్ పేట,నాచారం, బిఆర్ పురం,హిమామ్ నగర్,తిమ్మరావుపేట తదితర గ్రామాలలోని ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. తెల్లవారుజాము నుంచి మహిళలు శివాలయాల్లో ఒత్తులు వెలిగించారు. కార్తీక పౌర్ణమి పురస్కరించుకొని పగలంతా ఉపవాసం ఉండి 365 ఒత్తులతో దీపాలు వెలిగించారు. కార్తీక నోములు ఆచరించడం ద్వారా ఐశ్వర్యం,లక్ష్మీ కటాక్షం కలుగుతాయని భక్తుల నమ్మకం. శివునికి పాలు, నీరు, బెల్లం,తేనెతో అభిషేకాలు నిర్వహించారు.



# పందులు.. ఇబ్బందులు

- గ్రామాల్లో విచ్చలవిడిగా సంచారం
- కాలువలు, మురికి కుంటల్లో స్వైరవిహారం
- ఇళ్ల పక్కనే ఆవాసాలు.. ఇబ్బందుల్లో నివాసితులు
- సీజనల్ వ్యాధులు, అంటురోగాలతో భయాందోళన
- అడ్డాలుగా కాలనీలు, బస్తీలు
- గుంపులు గుంపులుగా సంచారం
- వెళ్లగొట్టేందుకు ప్రయత్నిస్తే ఎదురుదాడి
- ఫిర్యాదు చేసినా పట్టించుకోని అధికారులు
- దర్జాగా వదిలేస్తున్న పెంపకందారులు..
- ప్రశ్నిస్తే ఎదురు దాడులు





**పీపుల్స్ డైరీ - నల్లబెల్లి**

ఇదో అతి పెద్ద లాభసాటి వ్యాపారం. పెట్టుబడి తక్కువ.. లాభాలు ఎక్కువ! నష్టాల ఊసే ఉండదు.. నిర్వహణ భయం అంతకంటే లేదు.. సంరక్షణ అవసరమే కాదు! అదే పందుల పెంపకం. ఓ రెండు పందులను కొని ఊరు మీద వదిలేస్తే చాలు. అవి పదుల సంఖ్యలో పిల్లలను పెడతాయి. పెరిగి పెద్దయ్యాక వందల సంఖ్యకు చేరుతాయి. ఇక్కడ ఇబ్బందులు పడేది.. ఆరోగ్య సమస్యలు ఎదుర్కొనేది ప్రజలే! నల్లబెల్లి మండలంలో పందులు కనిపించని గ్రామం లేదంటే ఆశ్చర్యపోవాల్సిందే! వ్యాధులకు కారకమైన వీటిని అధికారులు పట్టించుకునే పాపానికి పోవడం లేదు.

మండలంలోని చాలా గ్రామాల్లో ఎక్కడ చూసినా పందులు స్వైర విహారం చేస్తున్నాయి. ఆయా గ్రామాల్లోని ఇళ్ల పక్కనే పందులకు ఆవాసం ఏర్పాటు చేసుకుంటున్నాయి. గ్రామాల్లో పందుల బెడద లేని వార్డు అంటూ ఏదీ లేదు. మండల కేంద్రంలో తదితర గ్రామాల్లో ఈ సమస్య విపరీతంగా ఉంది. ఉదయం లేచిన నుంచి రాత్రి పడుకునే వరకు పందులతోనే ఆయా ప్రాంతాల ప్రజలు సహజీవనం చేయాల్సిన దుస్థితి. కొన్ని వార్డుల్లో పందులు ఇళ్లల్లోకి చొచ్చుకువస్తున్నాయి. ఒక్కోసారి వృద్ధులు, పిల్లలపై దాడులు కూడా చేస్తున్నాయి. పెంపకందారులు ఎప్పుడూ కనిపించరని, ఎప్పుడైనా పందులను పట్టుకుని అమ్ముకోవడానికి వస్తే నిలదీసినప్పుడు ఎదురు దాడులకు దిగుతున్నారని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**విచ్చలవిడి సంచారం.. అంటురోగాల భయం**

గ్రామానికి శివారున రెండు కిలోమీటర్ల దూరంలో పందులు పెంచుకోవాలి. అయితే పెంపకందారులు పందులను తీసుకొచ్చి గ్రామాల్లోనే వదిలేస్తున్నారు. అవి వందల సంఖ్యలో పెరిగిపోతున్నాయి. పెద్దవిగా ఎదిగిన పందులను పెంపకందారులు పట్టుకుని అమ్ముకుంటున్నారు. ఇలా దర్జాగా వ్యాపారం చేసుకుంటున్నారు. ఇక, మురుగు కాలవుల్లో పందులు నిత్యం స్వైరవిహారం చేస్తుండడంతో దోమల ఉత్పత్తి పెరిగిపోతోంది. దీంతో ఎప్పుడు ఏ రోగం వస్తుందోనని జనం భయాందోళన చెందుతున్నారు. అలాగే ఇళ్లల్లోకి చొరబడి వంట పాత్రలను కలుషితం చేయడంతో పాటు పంట పొలాలకు వెళ్లి నాశనం చేస్తున్నాయి. ఈ సమస్యపై అధికారులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా పట్టించుకోవడం లేదని ఆయా గ్రామాల ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం వర్షాకాలం సమీపిస్తుండడంతో అంటురోగాలు ప్రబలే ప్రమాదం ఉందని, ప్రధానంగా మెదడువాపు వ్యాధి వస్తుందని డాక్టర్లు చెబుతున్నారని, పందుల బెడద నివారణకు అధికారులు తక్షణమే తగిన చర్యలు తీసుకోవాలని ఆయా గ్రామాల ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

# చిరస్మరణీయుడు భీష్మారావు !

**బత్తుల భీష్మారావు పుస్తకావిష్కరణ సభ లో సిపిఎం నేతలు..!**





**పీపుల్స్ డైరీ - భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి**

ఆదివాసి బడుగు బలహీన వర్గాల ప్రజల అభ్యున్నతి కోసం బూడిద భూస్వామి పెట్టుబడి దారి దోపిడీ నుండి బలహీన వర్గ ప్రజలను రక్షించేందుకు ఉద్యమ పాఠాలు నేర్పించి పోరాటాల బాటలో నడిపించి భద్రాచలం ఏజెన్సీలో విప్లవ పునాదులను నిర్మించిన బత్తుల భీష్మారావు పోరాట చరిత్రను ఆయన సతీమణి పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యురాలు హైమావతి అక్షర రూపాన్ని ఇవ్వటం అభినందనీయమని సాహసోపేతంగా జీవించిన వారే వీరోచిత మరణం పొందుతారు అనటానికి బండారు చంద్రరావు భీష్మారావ్ శ్యామల వెంకట్ రెడ్డి వంటి నాయకులే ప్రత్యక్ష నిదర్శనం అని సిపిఐ ఎం కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం అన్నారు. భీష్మ రావు 40వ వర్ధంతి సభ పుస్తకావిష్కరణ కార్యక్రమానికి పార్టీ జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించగా తమ్మినేని వీరభద్రం మాట్లాడుతూ 1985 నవంబర్ 5న విప్లవం కోసం పనిచేసే భీష్మ రావు చంద్రావుని అత్యంత కిరాతకంగా హత్య చేసి విప్లవానికి పుట్టిన వికృత శిశువులు అని పీపుల్స్ వారు మరోసారి రుజువు చేశారని తమ్మినేని తీవ్రంగా విమర్శించారు. నాటి నుండి నేటి వరకు కమ్యూనిస్టు నాయకులపై నిర్బంధాలు దాడులు కొనసాగుతూనే ఉన్నాయని అన్నారు. ఇన్ని నిర్బంధాలు ఎదురైనా ఎంతమంది నాయకులను హతమార్చిన ఈ దేశానికి ప్రత్యాయం కమ్యూనిస్టులేనని అన్నారు. రోజురోజుకీ పెరుగుతున్న మతోన్మాదానికి కమ్యూనిజం పరిష్కారం అని అని తమ్మినేని స్పష్టం చేశారు. అధికారం కోసం బిజెపి ఎంతకైనా దిగజారుతుంది అనటానికి ఎమ్మెల్యేలను ప్రజాప్రతినిధులను కొనుగోలు చేయడం నుండి చివరికి ఓటర్లను మాయం చేసే స్థితికి దిగజారారని బీహార్ లో జరగనున్న అసెంబ్లీ ఎన్నికలలో 64 లక్షల ఓట్లను చోరీ చేశారంటే బిజెపి రాజకీయ దిగజారుతనం ఏ స్థాయిలో ఉందో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదని అన్నారు. అధికారం కోసం కావలసిన అడ్డదారులన్నీ తొక్కే బిజెపిని నివారించేందుకే ఇండియా బ్లాక్ ని ఏర్పాటు చేశామని అన్నారు. అమరవీరుల పోరాట చరిత్రను అధ్యయనం చేస్తూ వారి త్యాగాలను స్మరించుకుంటూ పార్టీని అభివృద్ధి చేయడమే మన ముందు ఉన్న తక్షణ కర్తవ్యం అని తమ్మినేని ఈ సందర్భంగా కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

**హత్యా రాజకీయాలతో ప్రజా పోరాటాలను ఆపలేరు......!**

**సిపిఐ ఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ**

80 దశకంలోనే అంటరానితనంపై భీష్మ రావు చంద్రావు వంటి కమ్యూనిస్టు నాయకులు ఉద్యమాలను నిర్మించాలని ఓపక్క బూర్జువ భూస్వాముల దోపిడీకి వ్యతిరేకంగా పోరాటాలు చేస్తూనే గ్రామాలలో కుల వ్యవస్థకు వ్యతిరేకంగా ఉద్యమ నిర్మించారని అటువంటి విప్లవ వీరులను అంతమొందించి విప్లవాని అణిచివేయాలనుకోవడం పగటి కలలేనని ఒక వీరుడు మరణిస్తే వందల మంది విప్లవకారులు పుట్టుకొస్తారని సిపిఐ ఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ అన్నారు. భీష్మ రావు వంటి విప్లవ నాయకుల చరిత్రలు ఈ నేటి తరం యువతకు తెలుసుకునేందుకు పుస్తక రూపంలో వారి చరిత్రను అందుబాటులోకి తీసుకురావడం అభినందనీయమని అన్నారు. భీష్మ రావు మరణించి 40 సంవత్సరాలు గడిచిన నేటికీ ఈ ప్రాంత ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచారని దానికి ఒకే ఒక కారణం ఆయన చేసిన బడుగు బలహీన వర్గ పోరాటాలేనని స్పష్టం చేశారు. రాష్ట్రంలో మతోన్మాద శక్తులను విస్తరించకుండా నివారించేందుకే జూబ్లీహిల్స్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి సిపిఎం మద్దతు ఇచ్చిందని అన్నారు. దేశ ప్రజల మధ్య చిచ్చులు పెట్టి మత రంగులు పూసి కుల మతాల మధ్య విభేదాలు సృష్టించి అధికారం నిలుపుకోవాలని బిజెపి చూస్తుందని అటువంటి బిజెపి ఎత్తుగడలకు కమ్యూనిస్టులే ప్రతినియమని ప్రజా పోరాటాల ద్వారానే బిజెపిని నివారించాలని కోరారు. కమ్యూనిస్టుల ఎదుగుదలను చూసి ఓర్వలేకనే నాటినని నేటి వరకు ఇంకా దాడులు చేస్తూ అత్యా రాజకీయాలను కొనసాగిస్తున్నారని ఈ నేపథ్యంలోనే ఇటీవల ఖమ్మం జిల్లా రైతు సంఘం నాయకులు సామినేని రామారావును సైతం హత్య చేశారని అచ్చులతో దాడులతో కమ్యూనిస్టులు భయపడాలని వెస్లీ స్పష్టం చేశారు. అమరవీరుల స్ఫూర్తితో పార్టీని అభివృద్ధి చేసుకోవాల్సిన బాధ్యత ప్రతి కార్యకర్తపై ఉందని అన్నారు.

**నేటికీ కొనసాగుతున్న హత్యా రాజకీయాలు......**

**పోతినేని సుదర్శన్ రావు....**

ప్రజా సమస్యలపై నిరంతరాయంగా పోరాటాలు నిర్వహిస్తున్న కమ్యూనిస్టులపై ఇటు మావోయిస్టులు మరోపక్క బూర్జువ రాజకీయ పార్టీ నాయకులు నేటికీ హత్య రాజకీయాలను కొనసాగిస్తున్నారని పోతినే సుదర్శన్ రావు ఆరోపించారు. ఈ ప్రాంత ప్రజల అభివృద్ధి కోసం దూపుడికి గురవుతున్న దళిత గిరిజన ప్రజానీకం కోసం పోరాటాలు నిర్వహించిన చందర్రావు భీష్మ రావు వంటి నాయకులను కిరాతకంగా హత్య చేసి 40 సంవత్సరాలు గడిచిన నేటికీ ఈ ప్రాంత ప్రజల గుండెల్లో వారు చిరంజీవిగా నిలిచారని అన్నారు. నాయకులను ఎంతమంది ఇచ్చి విప్లవాన్ని అణిచివేయాలనుకోవడం అరచేతితో సూర్యకాంతిని ఆపటమేనని ఎద్దేవా చేశారు. ఖమ్మం జిల్లాలో సామినేని రామారావుని హత్య కూడా ముమ్మాటికి రాజకీయ హత్య అని ఆ గ్రామంలో పార్టీ ఎదుగుదలను చూసి ఓర్వలేక బూర్జువ పార్టీ నాయకులు పథకం ప్రకారం హత్య చేశారని అన్నారు. ఎన్నికలలో ఓట్లు సీట్లు తగ్గితే తగ్గి ఉండొచ్చేమో గాని ఈ ప్రాంత ప్రజల గుండెల్లో కమ్యూనిస్టులు ఎప్పటికీ కొలువై ఉంటారని భవిష్యత్తులో ప్రజా పోరాటాల ద్వారా పార్టీకి పూర్వ వైభవం తీసుకొస్తామని పోతిని ధీమా వ్యక్తం చేశారు.

అనంతరం భీష్మరావు సతిమణి భక్తుల హైమావతి సీనియర్ నాయకులు పి సోమయ్య రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బండారు రవికుమార్ ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు నున్న నాగేశ్వరరావు, రాష్ట్ర కమిటీ సభ్యులు బుగ్గ వీటి సరళ, అన్నవరపు కనకయ్య, ఏ. జె. రమేష్, శ్రీరామ్ నాయక్, బుర్రి ప్రసాద్, పార్టీ సీనియర్ నాయకులు మాజీ డిసిసిబి అధ్యక్షులు యలమంచి రవికుమార్,జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఏ సత్యనారాయణ, మండలపు జ్యోతి బ్రహ్మచారి ఎం.బి. నర్సారెడ్డి, కారం పుల్లయ్య, బాలరాజు,శ్రీనివాస్, పిట్టల రవి,పార్టీ భద్రాచలం పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి, జిల్లా కమిటీ సభ్యులు సున్నం గంగ, పాల్గొన్నారు.



# విద్యార్థులు పోరాటాలకు సిద్ధం కావాలి

**ఎస్ఎఫ్ఐ మాజీ నాయకులు**





ఖమ్మం, నవంబర్ 5 (పీపుల్స్ డైరీ) : ఎస్ఎఫ్ఐ ఖమ్మం డివిజన్ 48వ మహాసభలు ఖమ్మం నగర కేంద్రంలోని సత్తెనపల్లి రామకృష్ణ భవన్ ఇందిరానగర్ నందు నిర్వహించారు, మహాసభల ప్రారంభ సూచికగా స్వాతంత్రం ప్రజాస్వామ్యం సోషలిజం ఆశయాలు గల పతాకాన్ని రాష్ట్ర కమిటీ సభ్యురాలు సంగీత ఆవిష్కరించారు. తదనంతరం మహాసభ ప్రారంభ సభకు ముఖ్య అతిథులుగా హాజరైన మాజీ ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు ఎర్ర శ్రీనివాసరావు, వై.విక్రం లు మాట్లాడుతూ... కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్నటువంటి విద్యా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా విద్యార్థులు పోరాటాలకు సిద్ధంగా ఉండాలని కేంద్ర ప్రభుత్వం విద్యారంగంలోకి మతోన్మాద భావాజాలను నోప్పించే ప్రయత్నం చేస్తుందని అటువంటి మతతత్వ భావజాలానికి మతతత్వ పోకడలకు వ్యతిరేకంగా పోరాడుతూ శాస్త్రీయ విద్యావిధానానికై భవిష్యత్తు పోరాటాలు చేయాలని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ విద్యార్థులకు ఇవ్వవలసినటువంటి స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయడంలో నిర్లక్ష్య వైఖరిని అవలంబిస్తూ విద్యార్థుల భవిష్యత్తును ప్రశ్నార్థకంలో పడేసే విధంగా ఉందని విద్యార్థులకు స్కాలర్షిప్స్ ఫీజు రియంబర్స్మెంట్ ఇవ్వకుంటే ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు చెందినటువంటి విద్యార్థులు ఉన్నత చదువులు చదువుకోకుండా చదువులను మధ్యలోనే ఆపేసే కుట్ర ఈ రాష్ట్ర ప్రభుత్వం చేస్తుందని నిమ్న వర్గాలకు చెందినటువంటి విద్యార్థులు ఉన్నత చదువులు చదువుకుంటే వాళ్లకు ఉద్యోగ భద్రత కల్పించాల్సి వస్తుందేమో అన్న భయంతో ఈ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు స్కాలర్షిప్స్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయడంలో జాప్యం చేస్తూ పైశాచిక ఆనందం పొందుతుందని అన్నారు. ప్రభుత్వం ఇదే విధానాలు అమలు చేస్తే ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహించేటువంటి పోరాటాలలో భాగస్వాములు అవ్వడం కోసం విద్యార్థి లోకమంతా కదిలి రావాలని తెలియజేశారు. ఈ మహాసభలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సుధాకర్, ప్రవీణ్, మాజీ నాయకులు ఎంఏ జబ్బర్, దొంగల తిరుపతిరావు, జిల్లా ఉపాధ్యక్షులు వంకాయల రాజు, నాయకులు త్రినాధ్, లోకేష్, భరత్, పూజిత, సింధు, సాత్విక, రమణ, కావ్య, శ్రావ్య, మౌనిక, త్రివేణి పాల్గొన్నారు.

# వైకాపా గ్రామ చోటా కార్యకర్తపై చర్యలు తీసుకోరా?

**మాకు న్యాయం చేయండి అంటున్న బోయ నాగేష్ కుటుంబ సభ్యులు**



**పెద్దకడబూరు నవంబర్ 5 (పీపుల్స్ డైరీ) :**

పెద్ద కడుబూరు మండల పరిధిలోని చిన్న తుంబళం గ్రామ నివాసి అయిన బోయ నాగేష్ కుటుంబంపై వైఎస్సార్సీపి మండల ఇంటలెక్షువల్ వింగ్ అధ్యక్షుడు కమ్మరి బ్రహ్మయ్య ఆచారి కక్ష పరమైనచర్యలకు పాల్పడడం జరుగుతుంది గతంలో కూడా మా కుటుంబంపై కుమ్మరి బ్రహ్మయ్య కుటుంబ సభ్యులు మా కుటుంబంపై దాడి చేసి మా సోదరిని గాయపరచడం జరిగిందని వారు ఆపోయారు. అలాగే బోయ నాగేష్ విలేకరులతో మాట్లాడుతూ ఉషా చైల్డ్ మ్యారేజ్ కేసులో 25 మందిపై %ఖీ×=% కేసు అయిందని అది జీర్ణించుకోలేక మా కుటుంబంపై కమ్మరి బ్రహ్మయ్య కుటుంబ సభ్యులు తప్ప తాగి మా కుటుంబం పై దాడికి తెగపడ్డారు. మా కుటుంబం పై దాడి చేయడానికి ముఖ్య కారకులు కమ్మరి బ్రహ్మయ్య ఎందుకంటే ఆయన ఒక ఎల్.ఎల్.బి చేస్తున్నానని ధీమాతో కుటుంబ సభ్యులకు ఘర్షణ పడడానికి ప్రోత్సాహం చేసి వారిని రెచ్చగొట్టి మా కుటుంబం పై దాడికి తెగపడేలా చేస్తున్నారని బోయ నాగేష్ కుటుంబ సభ్యులు తెలియజేశారు. ఇరువర్గాల కుటుంబ సభ్యులు గాయపడిన తరుణంలో ఇరువర్గాలు ఆదోని ప్రభుత్వ ఆసుపత్రులకు వెళ్లడం జరిగింది వెళ్లిన అనంతరం చికిత్స పొంది బోయనాగేష్ కుటుంబ సభ్యులు తమ గ్రామానికి తిరిగే వచ్చారు బ్రహ్మయ్య కుటుంబ సభ్యులు మాత్రం ఆదోని ప్రభుత్వ హాస్పిటల్ లో ఉండడంతో పోలీసులు ప్రభుత్వహాస్పిటల్ కి వెళ్లి వారితో విచారణ చేస్తుండగా వారి కుటుంబ సభ్యులు మా అబ్బాయి ఎల్.ఎల్.బి చేస్తున్నాడని ఏఎస్పైను భయం భ్రాంతులకు గురిచేసి ఆయన విధులకు ఆటంకం కలిగే విధంగా వారు మాట్లాడారు ఇలాంటివారు అధికారులకే తపదారి పట్టిస్తుంటే సామాన్య ప్రజలు వారే దాడి చేసి మా పై కేసులు బనయించమని చెప్పడం చాలా సిగ్గుచేటు అని బోయ నాగేష్ కమ్మరి బ్రహ్మయ్య పై ఆగ్రహం వ్యక్తం చేశాడు. ఈ ఘర్షణ విషయం తెలుసుకున్న ఎస్సై నిరంజన్ రెడ్డి ఇరువర్గాలను పిలుచుకొని సర్దిచెప్పి ఇకపై ఒకరిపై ఒకరు దాడి చేసుకుంటే ఖచ్చితంగా బైండోవర్ కేసులు పెడతామని ఇరు వర్గాలకు సర్ది చెప్పి పంపించారు.

# నల్ల నర్సింహులు ఆశయాల సాధనకు యువత రాజకీయాల్లోకి రావాలి

**సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు చింతకింది కుమారస్వామి**

**నల్లబెల్లి , నవంబర్ 05 పీపుల్స్ డైరీ :** తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి నాయకత్వం వహించిన నాయకుల్లో ఒకరైన నల్ల నర్సింహులు స్ఫూర్తితో నేటి యువతరం నీతి వంతమైన రాజకీయాల కోసం ముందుకు రావాలనీ కుమారస్వామి అన్నారు. మల్లా నర్సింహులు 32వ వర్ధంతి సందర్భంగా మండల కేంద్రమైన నల్లబెల్లి సుమంగళి ఫంక్షన్ హాల్ లో తెలంగాణ సాయుధ పోరాట వీరుడు అయిన నల్ల నర్సింహులు వర్ధంతి సందర్భంగా నివాళులర్పించిన అనంతరం సిపిఐ మండలం కార్యదర్శి కుమార్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న కుమారస్వామి మాట్లాడుతూ నాటి భూస్వామ్య వ్యవస్థలో బలంగా ఉన్న వెట్టి చాకిరికి అణిచివేతకు, భూస్వాముల దోపిడికీ వ్యతిరేకంగా జరిగిన సాయుధరైతాంగ పోరాటానికి నాయకత్వం వహించిన నాయకుల్లో ఒకరైన నల్ల నరసింహులు పేదలను సమీకరించి భూస్వామ్య గుండాలతో పాటు నిజాం రజాకారులతో తలపడ్డాడని అన్నారు. భూస్వాముల దగ్గర ఉన్న 10 లక్షల ఎకరాల భూములను పంచడమే కాకుండా నాలుగువేల గ్రామాలను విముక్తి చేసిన ఆ పోరాటంలో భారత కమ్యూనిస్టు పార్టీ జెండాను సమున్నతంగా నిలబెట్టిన నల్ల నరసింహులు ఆశయాలను సాధించడానికి. రూపం మారినా, స్వభావం మారినా పేదలు బహుజనులు మెజారిటీ వర్గాలను పరోక్షంగా దోపిడి చేసే పాలకుల విధానం మారలేదన్నారు. విద్యా ఉద్యోగాలను బహుజనులకు అందకుండా అగ్రకుల కార్పొరేట్ పాలకులు కుట్రలు చేస్తున్నారన్నారు అందుకే బహుజనులకు ఉచిత విద్య వైద్య ఉపాధి రంగాలలో బహుజనుల వాటా బహుజన ఇవ్వడానికి పాలకుల మీద ఉద్యమం చేయడానికి నేటి యువత ముందుకు రావాలన్నారు. సమావేశంలో కోల లింగయ్య, బొద్దుల నరసయ్య. ముస్తఫా జక్కుల నర్సింహస్వామి రవి బాబు శ్రీను తదితరులు పాల్గొన్నారు



# నేడే 'తెల్లం' విచారణ

■ ఇక్కడ కాంగ్రెస్.. అక్కడ బిఆర్ఎస్ ■ ఎమ్మెల్యే వెంకట్రావు ద్విపాత్రాభినయం
■ స్పీకర్ విచారణలో ఏమి చెబుతారోయని ఉత్కంఠ ■ పదవి పదిలమేనా అని జోరుగా జనంలో చర్చ

"భద్రాచలం నియోజకవర్గంలో పొలిటికల్ టెన్షన్ ఏర్పడింది. బిఆర్ఎస్ నుంచి గెలిచి కాంగ్రెస్‌లో చేరినట్లుగా పార్టీ ఫిరాయింపు ఆరోపణలు ఎదుర్కొంటున్న భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు ఈనెల 6న, 12న రెండుసార్లు తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ముందు విచారణకు హాజరుకానున్నారు. ఇక్కడ (భద్రాచలం ప్రజాక్షేత్రంలో) కాంగ్రెస్... అక్కడ ( కోర్టుల ముందు) బిఆర్ఎస్ అన్నట్లుగా ద్విపాత్రాభినయం చేస్తున్న ఎమ్మెల్యే వెంకట్రావు ఈసారి స్పీకర్ విచారణలో ఆయన లేదా ఆయన తరపు న్యాయవాది ఏమి చెబుతారనేది ఆసక్తిగా మారింది."

పీపుల్స్ డైరీ -
భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి

భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు పదవి పదిలంగా ఉంటుందా లేక కాంగ్రెస్‌లో చేరినట్లుగా ఆరోపణలు రుజువై అనర్హత వేటుపడుతుందా అనేది నియోజకవర్గంలో ఆసక్తిగా మారింది. తెలంగాణలో పార్టీ మారినట్లుగా ఆరోపణలు ఎదుర్కొంటున్న 10 మంది ఎమ్మెల్యేల కేసు విచారించిన సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాల మేరకు స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ విచారణ చేపట్టారు. అందులో భాగంగా 6వ తేదీ గురువారం ఎమ్మెల్యే వెంకట్రావు స్పీకర్ విచారణకు హాజరు కానున్నారు. ఇప్పటికే ఆయన ప్రభుత్వ పెద్దలను, న్యాయ నిపుణులను సంప్రదించిన నేపథ్యంలో స్పీకర్‌కి ఆయన లేదా ఆయన తరపు న్యాయవాదులు ఏమి చెబుతారనేది సర్వత్రా ఆసక్తి నెలకొంది. గత అసెంబ్లీ ఎన్నికల్లో తమ పార్టీ తరఫున గెలిచిన 10 మంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీలోకి మారినందున వారిని అనర్హులుగా ప్రకటించాలని కోరుతూ బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు తొలుత స్పీకర్‌ని, అటు పిమ్మట హైకోర్టుని, ఆ తర్వాత సుప్రీంకోర్టుని ఆశ్రయించారు. తెలంగాణ ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్లపై విచారించిన సుప్రీంకోర్టు న్యాయమూర్తులు తమ తీర్పులో చేసిన సూచన మేరకు ఆ పదిమంది ఎమ్మెల్యేల అభిప్రాయాలు తెలుసుకునేందుకు స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ సంపూర్ణ విచారణ ప్రారంభించారు. ఆ విచారణలో భాగంగా ఇప్పటివరకు ప్రకాష్ గౌడ్, మహిపాల్ రెడ్డి, కాలె యాదయ్య, బి. కృష్ణమోహన్‌రెడ్డిలను విచారించారు. ఆ నలుగురికి సంబంధించిన వాదోపవాదాలు ముగిశాయి. ఇప్పుడు రెండవ విడతలో 6,12 తేదీలలో తెల్లం వెంకట్రావు (భద్రాచలం), సంజయ్, 7, 13న పోచారం శ్రీనివాస్ రెడ్డి, అరికపూడి గాంధీల విచారణ ఉంటుందని స్పీకర్ కార్యాలయం వెల్లడించింది. ఆ తర్వాత మిగిలిన మరో ఇద్దరు ఎమ్మెల్యేల విచారణ కూడా పూర్తి చేసి స్పీకర్ తన నిర్ణయాన్ని వెల్లడించే అవకాశం ఉంది.

**ఎమ్మెల్యే వెంకట్రావు ఏ పార్టీ**

భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు ఇప్పుడు ఏ పార్టీ అనేది రాజకీయంగా చర్చనీయాంశం అయింది. ఇక్కడ కాంగ్రెస్, అక్కడ (విచారణలో) బిఆర్ఎస్ అన్నట్లుగా ద్విపాత్రాభినయం చేస్తున్న వెంకట్రావు తీరు పట్ల నెటిజన్లు రకరకాల కామెంట్లు చేస్తున్నారు. పూర్వాపరాలు పరిశీలిస్తే..

2023 అసెంబ్లీ ఎన్నికల్లో ఆయన బిఆర్ఎస్ పార్టీ నుంచి పోటీ చేసి కారు గుర్తుపై గెలిచారు. రాష్ట్రంలో బిఆర్ఎస్ అధికారం కోల్పోయి కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టడంతో రాష్ట్ర వ్యాప్తంగా



జరిగిన రాజకీయ మార్పులో భాగంగా ఎమ్మెల్యే వెంకట్రావు కాంగ్రెస్ పార్టీ పంచన చేరారు. నాయకుడు నడిచేదే సరైన బాట అనుకొని ఆయన అనుచరులు కూడా అదే బాట పట్టారు. ప్రస్తుతం ఎమ్మెల్యే వెంకట్రావు బిఆర్ఎస్‌కి దూరంగా ఉంటూ కాంగ్రెస్ శ్రేణులతో కలిసిమెలిసి తిరుగుతున్నారు. కాంగ్రెస్ పార్టీ మీటింగ్‌లకు కూడా హాజరు అవుతున్నారు. ఆయన టూర్ ప్రోగ్రాంలను కాంగ్రెస్



ఎమ్మెల్యేని నిలదీస్తున్న బిఆర్ఎస్ క్యాడర్ ( ఫైల్)

నాయకులే వాట్సప్ గ్రూపుల్లో పోస్ట్ చేస్తున్నారు. ఇది జీర్ణించుకోలేని బిఆర్ఎస్ క్యాడర్, మేమంతా కష్టపడి గెలిపించుకుంటే అర్హులైన మాకు ఒక్క పథకం కూడా దక్కడంలేదని మండల పర్యటనల సందర్భంగా ఎమ్మెల్యేని నిలదీస్తున్నారు. అప్పుడు ఆయన పరిస్థితి కక్కలేక మింగలేక ఉంటోంది. ఇదిలా ఉంటే పార్టీ ఫిరాయింపు కేసుల విచారణలో ఆయన పార్టీ మారలేదని చెబుతూ కాలం వెళ్ళదీస్తున్నారు. గురువారం జరిగే విచారణలో ఆయన లేదా ఆయన తరపు లాయర్లు ఏమి చెబుతారనేది భద్రాచలం ప్రాంత ప్రజలు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

## ఏకేవిఆర్ కళాశాల ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల శ్రమదానం



**భీమదేవరపల్లి నవంబర్ 5 (పీపుల్స్ డైరీ):** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ ఏకేవిఆర్ కళాశాల ఆధ్వర్యంలో ప్రత్యేక శీతకాల శిబిరంలో భాగంగా బుధవారం ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు శ్రమదానం కార్యక్రమం నిర్వహించారు.మండలంలోని శ్రీ కొత్తకొండ వీరభద్ర స్వామి ఆలయం చుట్టు ప్రక్కల ప్రాంతంలో శ్రమదానం చేయడం జరిగింది.అలాగే చంటయ్యపల్లి, ముస్తాఫాపూర్ గ్రామాల దారిలో అడ్డంగా ఉన్న చెట్ల కొమ్మలను తొలగించి, బాటను శుభ్రం చేశారు.ఈ కార్యక్రమంలో 150 మంది ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్లు, ప్రిన్సిపాల్ భూపతి శ్రీకాంత్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ఓదెలు భారతి పాల్గొన్నారు.

## కుమారుడు అన్నం పెట్టడం లేదని ఆర్డీవోకు తల్లిదండ్రుల ఫిర్యాదు

**భూమి తిరిగి తమకు పట్టా చేయాలని విజ్ఞప్తి**



భీమదేవరపల్లి నవంబర్ 05 ( పీపుల్స్ డైరీ): హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని ముత్తారం గ్రామంలో కుమారుడు తమను పట్టించుకోవడం లేదని,అన్నం కూడా పెట్టడం లేదని వృద్ధ దంపతులు ఆవేదన వ్యక్తం చేస్తూ హనుమకొండ ఆర్డిఓ ను కలసి తాము సంపాదించిన భూమి తమకే తిరిగి పట్టా చేయాలని వేడుకున్నారు. వివరాల్లోకి వెళ్తే మట్టెడ ఆదాం,లక్ష్మి దంపతులకు ఇద్దరు కుమారులు మట్టెడ రవి,మట్టెడ దేవేందర్ ఉన్నారు.ఆదాం తన పేరుమీద ఉన్న ఐదు ఎకరాల భూమిని ఇటీవల ఇద్దరు కుమారులకు చెరో రెండు ఎకరాల చొప్పున పట్టా చేశాడు.పెద్ద కుమారుడు రవి తల్లిదండ్రుల సేవలో ఉండి వారి బాగోగులు చూసుకుంటుండగా, చిన్న కుమారుడు దేవేందర్ దంపతులు మాత్రం తల్లిదండ్రుల పట్ల నిర్లక్ష్యంగా ప్రవర్తిస్తూ వారిని మానసికంగా వేధింపులకు గురి చేస్తున్నాడని వృద్ధ దంపతులు ఆవేదన వ్యక్తం చేశారు.ఈ విషయాన్ని తట్టుకోలేక ఆదాం,లక్ష్మి దంపతులు హనుమకొండ ఆర్డీవో రాథోడ్ రమేష్‌ను సంప్రదించి చిన్న కుమారుడు దేవేందర్‌పై బుధవారం ఫిర్యాదు చేశారు.తన కొడుకుకు ఇచ్చిన రెండు ఎకరాల భూమి పట్టాను రద్దు చేసి తిరిగి తమకే పట్టా చెయ్యాలని వారు అభ్యర్థించారు.ఫిర్యాదు స్వీకరించిన ఆర్డీవో రమేష్ రాథోడ్ మాట్లాడుతూ "విషయంపై సమగ్ర విచారణ జరిపి తగిన చర్యలు తీసుకుంటాం" అని తెలిపారు.

## గార్ల ఒడ్డులో ఘనంగా స్వామివారి కళ్యాణ మహోత్సవం



ఏనుకూరు,నవంబర్ 5, పీపుల్స్ డైరీ : మండల పరిధిలోని గార్ల ఒడ్డు శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో బుధవారం స్వామివారి కల్యాణ మహోత్సవం ఘనంగా జరిగింది. ప్రతి ఏట కార్తీక పౌర్ణమి సందర్భంగా స్వామి వారి కళ్యాణం జరపటం ఆనవాయితీగా వస్తుంది. మేళ తాళాలు, వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. తొలుత స్వామి వారికి అభిషేకాలు పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో అర్చకులు బీటుకూరి వేణుగోపాలచార్యులు, నాగరాజా చార్యులు, కిరణ్ చార్యులు సిబ్బంది నారాయణ భక్తులు పాల్గొన్నారు.

# తెలంగాణ-ఛత్తీస్‌గడ్‌లో భారీ ఎన్‌కౌంటర్..

**ముగ్గురు మావోయిస్టులు మృతి**

**నక్సల్స్‌కు బిగ్ షాక్..**

పీపుల్స్‌డైరీ-క్రైం బ్యూరో : తెలంగాణ-ఛత్తీస్‌గడ్ సరిహద్దుల్లో మరో ఎన్‌కౌంటర్ జరిగింది. ఈ ఘటనలో ముగ్గురు నక్సల్స్ హతమయ్యారు. గత కొన్ని రోజులుగా జరుగుతున్న ఎన్‌కౌంటర్లలో వందల మంది మావోయిస్టులు నేలకొరగగా.. చాలా మంది పలు రాష్ట్రాల పోలీసుల ముందు లొంగిపోతున్నారు. ఇక దేశంలో మావోయిస్ట్‌ల ఉనికి లేకుండా చేసేందుకు.. కేంద్ర ప్రభుత్వం భారీ ఆపరేషన్లు చేపడుతుండగా.. మరోవైపు.. ఇలాంటి ఘటనలు వరుసగా చోటు చేసుకుంటున్నాయి.

మావోయిస్ట్‌లకు వరుస ఎదురుదెబ్బలు తగులుతున్నాయి. ఇప్పటికే ఒకవైపు.. అగ్రనేతలు, కీలక నేతలు పోలీసుల ముందు లొంగిపోతుండగా.. మరోవైపు.. కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఆపరేషన్ ఖగార్‌తో నక్సల్స్ ఉనికి ప్రశ్నార్థకంగా మారుతోంది. అలాంటి తరుణంలో తాజాగా మరోసారి మావోయిస్ట్‌లకు పెద్ద షాక్ తగిలింది. తెలంగాణ-ఛత్తీస్‌గఢ్ సరిహద్దుల్లో మరో భారీ ఎన్‌కౌంటర్ చోటు చేసుకుంది. భద్రతా బలగాలు, నక్సల్స్ మధ్య జరిగిన ఎదురుకాల్పుల్లో ముగ్గురు మావోయిస్టులు ప్రాణాలు విడిచారు. ఈ క్రమంలోనే ఆ ప్రాంతం మొత్తం తమ అధీనంలోకి తీసుకున్న భద్రతా బలగాలు.. భారీ ఎత్తున సెర్చ్ ఆపరేషన్ చేపట్టారు.



ఛత్తీస్‌గఢ్- తెలంగాణ సరిహద్దుల్లోని బీజాపూర్ జిల్లాలో బుధవారం భద్రతా బలగాలు, మావోయిస్టుల మధ్య ఈ ఎదురుకాల్పులు జరిగాయి. ఈ ఎదురుకాల్పుల్లో ముగ్గురు మావోయిస్టులు మృతి చెందారు. బీజాపూర్ జిల్లాలోని అన్నారం-మరిమల అడవుల్లో మావోయిస్టులు ఉన్నారని వచ్చిన పక్కా సమాచారంతో ఆ ప్రాంతం మొత్తం భద్రతా బలగాలు బుధవారం గాలింపు చర్యలు చేపట్టారు. ఇక ఈ విషయం తెలుసుకున్న మావోయిస్ట్‌లు భద్రతా బలగాలను చుట్టుముట్టినట్టు తెలుస్తోంది.

వారి కదలికలను గుర్తించి.. అలర్ట్ అయిన భద్రతా బలగాలు.. మావోయిస్టులను గుర్తించగా.. వారు కాల్పులు జరిపారు. దీంతో వెంటనే స్పందించిన భద్రతా బలగాలు ఎదురుకాల్పులకు దిగడంతో ఎన్‌కౌంటర్ చోటు చేసుకుంది. ఈ కాల్పుల్లో సుమారు ఇప్పటివరకు ముగ్గురు మావోయిస్టులు మృతి చెందినట్టు తెలుస్తోంది. అదే సమయంలో ఘటనా స్థలంలో భారీ మొత్తంలో ఆయుధ సామగ్రిని భద్రతా బలగాలు స్వాధీనం చేసుకున్నాయి. అయితే ప్రస్తుతం ఆ ప్రాంతంలో ఇంకా ఎవరైనా మావోయిస్టులు ఉన్నారా అనేది తేల్చేందుకు భద్రతా బలగాలు సెర్చ్ ఆపరేషన్ చేపట్టాయి. అయితే అధికారులు మాత్రం ఈ ఎన్‌కౌంటర్ గురించి ఇంకా ఎలాంటి అధికారిక ప్రకటన చేయకపోవడం గమనార్హం.

2026 మార్చి నాటికి దేశం నుంచి నక్సలిజాన్ని పూర్తిగా అంతమొందించాలనే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం చర్యలు చేపట్టింది. దీనికి సంబంధించి కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా ఇప్పటికే పలుమార్లు ప్రకటనలు చేశారు. ఈ లక్ష్యాన్ని చేరుకోవడానికి.. కేంద్ర ప్రభుత్వంతోపాటు ఆయా రాష్ట్రాల ప్రభుత్వాలు కూడా సంయుక్తంగా నక్సలిజానికి వ్యతిరేకంగా విస్తృత ప్రచారాలను చేపడుతున్నాయి. మావోయిస్టులను జనజీవన స్రవంతిలోకి తీసుకురావడానికి.. సమర్పణ మరియు పునరావాస విధానం 2025, నియాద్ నెల్లా నార్ యోజన వంటి పథకాలను అమలు చేస్తోంది. ఈ పథకాలకు ఆకర్షితులైన చాలామంది నక్సల్స్.. ఇప్పటికే లొంగిపోయి.. సాధారణ జీవితం గడుపుతున్నారు.

# జమ్మూ కాశ్మీర్‌లోకి చొరబడిన ఉగ్రవాదులు!

**ఆపరేషన్ ఛత్రు చేపట్టిన భారత సైన్యం**

**పీపుల్స్‌డైరీ-న్యూఢిల్లీ :** జమ్మూ కాశ్మీర్‌లో భారీ ఎన్‌కౌంటర్ చోటు చేసుకుంది. ఉగ్రవాదులు చొరబడ్డారన్న పక్కా సమాచారంతో రంగంలోకి దిగిన సైన్యం వారిని పట్టుకునేందుకు ఆపరేషన్ ఛత్రును ప్రారంభించింది. దీంతో ఉగ్రవాదులను భారత సైన్యం చుట్టుముట్టడంతో.. వారు కాల్పులు జరిపారు. దీంతో ఎన్‌కౌంటర్ జరిగింది. ఇంటెలిజెన్స్ ఇచ్చిన సమాచారంతో జమ్మూ కాశ్మీర్ పోలీసుల సహకారంతో వైట్ నైట్ కార్ప్స్ బలగాలు రంగంలోకి దిగాయి. ఆ ప్రాంతంలో ముగ్గురు ఉగ్రవాదులు దాక్కుని ఉన్నట్లు భావిస్తున్నారు.

జమ్మూ కాశ్మీర్‌లో మళ్లీ ఉగ్రవాద కదలికలు తీవ్ర అలజడి సృష్టించాయి. కిష్త్వార్ జిల్లాలో బుధవారం ఉదయం భద్రతా బలగాలు, ఉగ్రవాదుల మధ్య భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. కిష్త్వార్‌లోని ఛత్రు అనే మారుమూల ప్రాంతంలో ఇంటెలిజెన్స్ ఆధారిత ఆపరేషన్‌ను ప్రారంభించిన భారత సైన్యం .. అక్కడ నక్కి ఉన్న ఉగ్రవాదులను చుట్టుముట్టడంతో ఈ ఎదురు కాల్పులు మొదలయ్యాయి. దీనిపై వైట్ నైట్ కార్ప్స్ ప్రకటన చేసింది. భారత సైన్యంలోని వైట్ నైట్ కార్ప్స్ ఎక్స్ ద్వారా ఈ విషయాన్ని వెల్లడించింది. ఇంటెలిజెన్స్ వర్గాలు ఇచ్చి పక్కా సమాచారంతో రంగంలోకి దిగిన వైట్ నైట్ కార్ప్స్ బలగాలు.. జమ్మూ కాశ్మీర్ పోలీసుల సహకారంతో ఓ భారీ ఆపరేషన్‌ను చేపట్టాయి. వైట్ నైట్ కార్ప్స్ బలగాలు తెల్లవారుజామున ఛత్రు ప్రాంతంలో ఈ ఆపరేషన్ ఛత్రు చేపట్టినట్లు ఒక అధికారిక ప్రకటనలో తెలిపింది. ఇక ఉగ్రవాదులు, భద్రతా బలగాల మధ్య కాల్పులు జరిగినట్లు ఇండియన్ ఆర్మీ పేర్కొంది. విశ్వసనీయ వర్గాలు వెల్లడించిన వివరాల ప్రకారం.. ఈ ప్రాంతంలో 2, 3 మంది ఉగ్రవాదులు దాక్కుని ఉన్నట్లు భావిస్తున్నారు. ఈ టీమ్ గత కొన్ని నెలలుగా ఆ ప్రాంతంలో చురుకుగా ఉందని.. అందుకే భద్రతా బలగాలు వారి కదలికలను నిశితంగా గమనిస్తున్నాయని తెలుస్తోంది. కిష్త్వార్ జిల్లాలోని ఎత్తైన ప్రాంతాల్లో ఉన్న ఛత్రు ప్రాంతంలో గత ఏడాది కాలంగా అడపాదడపా మిలిటెంట్ కార్యకలాపాలు జరుగుతున్నాయి. దీంతో గత కొన్ని నెలలుగా భద్రతా బలగాలు ఈ ప్రాంతంలో ఉగ్రవాద వ్యతిరేక ఆపరేషన్లను ముమ్మరం చేశాయి.

మరోవైపు.. మంగళవారం జమ్మూ కాశ్మీర్ పోలీసులు జమ్మూ, కిష్త్వార్ జిల్లాల్లో ఇద్దరు నిందితులను పబ్లిక్ సేఫ్టీ యాక్ట్ కింద అదుపులోకి తీసుకున్నారు. ఇందులో జమ్మూ నివాసి అయిన తజిందర్ సింగ్ అలియాస్ హ్యాపీని పూంచ్ జిల్లా జైల్లో.. కిష్త్వార్‌కు చెందిన సలీమ్ జావేద్‌ను డ్రగ్స్ పెడ్లింగ్‌కు సంబంధించి కోట్ భల్వాల్ జైల్లో ఉంచారు. కిష్త్వార్‌లో ఆపరేషన్ ఛత్రు ఇంకా కొనసాగుతున్నందున.. ముగ్గురు ఉగ్రవాదులు ఉన్నారా మట్టుబెట్టారా అనే వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది.

పీపుల్స్ డైరీ

కరీంనగర్

గురువారం, 6 నవంబర్ 2025

సంపుటి : 15, సంచిక : 165



# హలో కామ్రేడ్ డిసెంబర్ 26న సీపీఐ ఛలో ఖమ్మంకి లక్షలాదిగా తరలిరండి

- సీపీఐ జిల్లా నాయకులు చింతల రమేష్ పిలుపు
- ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ఇంటింటికి సీపీఐ వందేళ్ల వేడుక కార్యక్రమానికి విశేష స్పందన, ఆదరణ



**ఖమ్మం, నవంబర్ 05 (పీపుల్స్ డైరీ) :** భారత గడ్డపై కమ్యూనిస్ట్ పార్టీ ఏర్పాడి వందేళ్లు ఉత్సవాల ముగింపు భారీ బహిరంగ సభకు సందర్భంగా హలో కామ్రేడ్ డిసెంబర్ 26న సీపీఐ ఛలో ఖమ్మంకి లక్షలాదిగా తరలిరావాలని సీపీఐ జిల్లా నాయకులు చింతల రమేష్ పిలుపునిచ్చారు. భారీ బహిరంగ సభను జయప్రదం చేయాలని స్థానిక రఘునాధపాలెం మండలం చిమ్మపూడి గ్రామంలో కరపత్రాలు పంచుతూ ఇంటింటికి సీపీఐ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ఇంటింటికి సీపీఐ వందేళ్ల వేడుక కార్యక్రమానికి విశేష స్పందన, ఆదరణ వస్తుంది. ఈ సందర్భంగా చింతల రమేష్ మాట్లాడుతూ... ఖమ్మంలో సిపిఐ 100 సంవత్సరాల వేడుకలను గ్రామ గ్రామాన పండుగ వాతావరణంలో ఉత్సాహపూరితంగా జరుపుకోవాలనీ భారతదేశంలో కమ్యూనిస్టు పార్టీ ఏర్పడి డిసెంబర్ 26 నాటికి నూరు సంవత్సరాలు పూర్తయితాయని, నూరు సంవత్సరాల వేడుకలను జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ దేశంలో కమ్యూనిస్టు పార్టీ చేసిన త్యాగాలను భావితరాలకు అర్థమయ్యేలా ప్రచారం నిర్వహిస్తున్నామని ఆయన కోరారు. భారత స్వాతంత్రం కంటే ముందుగాని తర్వాత గాని జరిగిన ప్రతి ఉద్యమంలో, ప్రతి పోరాటంలో సిపిఐ క్రియాశీలక పాత్ర పోషించిందని ఆయన అన్నారు. నాడు దేశంలో వున్న దొరలు, దేశముఖ్ లు, జమీందారులకు, వ్యతిరేకంగా పేద ప్రజలను సమీకరించి పోరాటాలను నిర్వహించి లక్షలాది ఎకరాల భూములను పేదలకు పంచిన ఘనత సిపిఐ దేనని ఆయన అన్నారు. నీ బాంచెన్ అనే సంస్కృతికి వ్యతిరేకంగా, ప్రజలను చైతన్యం చేసి వారిని పోరాటాల వైపు నడిపించి, ప్రతి ఒక్కరిని, ఎవరికీ భయపడకుండా ప్రశ్నించేతత్వం తీసుకొచ్చిందనీ ప్రజలలో ఆ విధమైన చైతన్యం తీసుకొచ్చింది కమ్యూనిస్టు పార్టీ అని ఆయన అన్నారు. ఎందరో కమ్యూనిస్ట్ యోధనీ, యోధులు ఎర్రజెండా కోసం ప్రాణ త్యాగాలు చేశారని, వారి పునాదుల మీద ఆశయాల సాధనకై

భారత గడ్డపై కమ్యూనిస్ట్ పార్టీ ఏర్పాడి వందేళ్లు ఉత్సవాల ముగింపు భారీ బహిరంగ సభకు సందర్భంగా హలో కామ్రేడ్ డిసెంబర్ 26న సీపీఐ ఛలో ఖమ్మంకి లక్షలాదిగా తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల సహాయ కార్యదర్శి జూల వెంకటేశ్వర్లు, సీనియర్ నాయకులు ప్రొద్దుటూరు వెంకట రెడ్డి, గ్రామశాఖ కార్యదర్శి గాడిచర్ల సత్యనారాయణ, శాఖ సభ్యులు విష్ణుమూర్తి, కృష్ణ తదితరులున్నారు.

# పత్తి కొనుగోలులో సిసిఐ నిబంధనలను సడలించాలి

## స్లాట్ బుకింగ్ రద్దు చేయాలి



చిట్యాల, నవంబర్ 5 (పీపుల్స్ డైరీ) : మండలంలోని రెండు పత్తి మిల్లులలో సిసిఐ కొనుగోలు జరుగుతుందని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పత్తికి మద్దతు ధర 8100 కేటాయించింది కానీ 10% తేమ ఉంటే ?7600 పెట్టి కొనుగోలు చేస్తున్నారని 15% శాతం తేమ ఉంటే 7200 పెట్టి కొనుగోలు చేస్తున్నారని రైతులకు ప్రభుత్వం ఇచ్చినటువంటి మద్దతు ధర ఇవ్వడంలో విఫలం అవుతున్నాయని సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ జయశంకర్ భూపాలపల్లి జిల్లా కార్యదర్శి మారేపల్లి మల్లేష్ ఆరోపించారు.

ఈ సందర్భంగా ఆయన బుధవారం నాయకులతో కలిసి మాట్లాడుతూ ఒక రైతు ట్రాలీలో రెండు క్వింటాలు పత్తి తెచ్చిన 10 క్వింటాల పత్తి తెచ్చిన తరుగు పేరుతో ఒక ట్రాలీ కి 20 కిలోల పత్తి తీస్తున్నారని రైతు ను సిసిఐ కొనుగోలు కేంద్రాలు నిలువు దోపిడీ చేస్తున్నాయని ఆరోపించారు. ఒకపక్క అకాల వర్షంతో ఒక ఎకరానికి పెట్టిన పెట్టుబడి కూడా రాలేను పరిస్థితి రైతులకు ఉందని కానీ సీసీఐ కొత్త ఆకాంక్షల పేరుతో రైతులను మాత్రం నట్టేట ముంచుతున్నారని సీసీఐ అవలంబిస్తున్న ఎల్ వన్ ఎల్ టు ఎల్ త్రీ అసమాతుల్య జాబు వర్క్ అలాట్మెంట్ స్లాట్ బుకింగ్ ను తక్షణమే రద్దు చేయాలని ఒక ఎకరానికి ఏడు క్వింటాల పత్తిని కొనుగోలు చేస్తామన్న విధానాన్ని ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. మధ్య దళారు వ్యవస్థ చిల్లర కంటాల వ్యవస్థను రైతులు ఆశ్రయించకుండా తక్షణమే చిల్లర కాంటాలను రద్దుచేసి ఒకవేళ లైసెన్సు ఉంటే కాంటాకు స్టాంపు ఉండాలి కానీ ఎక్కడ కూడా కనబడడం లేదని 20% తేమ ఉన్న పత్తికి మద్దతు ధర 8100 కేటాయించాలని రైతులు పండించిన పత్తిని మొత్తం కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. రెండు మిల్లులలో జరుగుతున్న అక్రమాలను అరికట్టాలని చర్యలు తక్షణమే చేపట్టాలని లేకపోతే రైతులతో కలిసి ఆందోళన చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కన్నూరు డానియల్ అంకుష్ శంకర్ పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా తులసి దామోదర కళ్యాణం

చిట్యాల,అక్టోబర్5(పీపుల్స్ డైరీ) : మండలంలోని నైన్ పాక గ్రామంలో గల నవగ్రహాల ఆలయ ప్రాంగణంలో కార్తీక పౌర్ణమి సందర్భంగా శ్రీ రామకృష్ణ పరమహంస ట్రస్ట్ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా తులసి దామోదర కళ్యాణం మహోత్సవం సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతం అంగరంగ వైభవంగా జరిగింది.



ఈ కళ్యాణానికి వివిధ గ్రామాల భక్తులు పాల్గొని శివాభిషేకం చేసి స్వామి వారి ఆశీస్సులు పొందారు. కార్తీక పౌర్ణమిని పురస్కరించుకొని గ్రామంలోని భక్తులు చుట్టుప్రక్కల గ్రామాల భక్తులు ఉదయం నుండి శివభిషేకాలు చేస్తూ దీప దూప నైవేద్యాలు సమర్పిస్తూ పూజలు జరిపించారు. ఈ కళ్యాణానికి భూపాలపల్లి మాజీ శాసనసభ్యులు గండ్ర వెంకట రమణారెడ్డి చిట్యాల మాజీ జెడ్పిటిసి గొర్రె సాగర్ హాజరై అభిషేకం చేసి ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో పాడిపంటలతో సుఖసంతోషాలతో ఉండాలని అన్నారు. రాష్ట్రంలో ఎక్కడలేని విధంగా నైన్ పాక గ్రామంలో ఒకే చోట నవగ్రహాలను ఏర్పాటు చేసి ఆలయాన్ని నిర్మించడం ఎంతో అదృష్టం సంతోషమని అన్నారు. నైన్ పాక గ్రామంలో ప్రజలందరూ కలిసిమెలిసి ఉండి భక్తిశ్రద్ధలతో ఇలాంటి కార్యక్రమాలు చేయడం ఎంతో సంతోషమని అన్నారు. గ్రామంలో నాపాక ఆలయం నవగ్రహాలయం పోచమ్మ ఆలయం హనుమాన్ ఆలయం రామాలయం శ్రీ రామకృష్ణ పరమాంస మందిరం నిర్మించుకొని భక్తిశ్రద్ధలతో పూజించుకోవడం ఎంతో హర్షించదగ్గ విషయం అన్నారు. గ్రామంలో ఉన్న ఆలయాలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేసి ఆలయాల అభివృద్ధి చేయాలని అన్నారు. తులసి దామోదర కళ్యాణం అనంతరం ఆలయ ప్రాంగణంలో సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతం సభ్యులు ఏర్పాటు చేశారు. ఈ వ్రతంలో సుమారుగా 150 జంటలు వ్రతంలో పాల్గొన్నారు. అనంతరం భక్తులందరికీ అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. భక్తులు కోలాట ఆటపాటలతో ఎంతో భక్తిశ్రద్ధలతో స్వామివారిని ఊరేగింపు కార్యక్రమాన్ని కొనసాగించారు. ఈ కార్యక్రమంలో శ్రీ రామకృష్ణ పరమహంస ట్రస్ట్ రామదాసు నరేంద్ర స్వామి మార్కండేయ స్వామి శ్రీ రామకృష్ణ పరమహంస ట్రస్ట్ భక్తులు వివిధ గ్రామా ల మాజీ సర్పంచ్ లు అర్చకులు పెండ్యాల ప్రభాకరచారి మియాపురం రమేష్ చారి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఈనెల 9న శివపార్వతుల కళ్యాణ మహోత్సవం

- ఆలయ ప్రాంగణంలో కళ్యాణ పత్రిక ఆవిష్కరణ

గణపురం, నవంబర్ 05 (పీపుల్స్ డైరీ) : మండల కేంద్రంలోని కాకతీయుల కళాక్షేత్రం శ్రీ నాగలింగేశ్వర స్వామి ఆలయం రెడ్డిగుడిలో ఈ నెల 9న శివపార్వతుల కళ్యాణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించనున్నట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు. ఈ మేరకు బుధవారం ఆలయ ప్రాంగణంలో ఆలయ నిర్వహకులు, గ్రామ పెద్దల సమక్షంలో కళ్యాణ పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు మాట్లాడుతూ... ప్రతి ఏడాదిలాగే ఈసారి కూడా ఘనంగా కళ్యాణోత్సవం జరగనున్నదని, భక్తులంతా పెద్ద ఎత్తున పాల్గొనాలని కోరారు. 9వ తేది సాయంత్రం 6 గంటలకు మోటాపోతుల రవీందర్ సరిత దంపతులచే కళ్యాణం ప్రారంభమవుతుందని, కళ్యాణ మహోత్సవం అనంతరం మహా అన్నప్రసాద వితరణ జరుగుతుందని తెలిపారు. అలాగే 10వ తేదీన స్వామివారి ఉత్సవ విగ్రహాలను గ్రామ పురవీధుల్లో భక్తుల నడుమ ఊరేగింపుగా తిరుగుతాయని సురేష్ వివరించారు. కావున మహిళలు పెద్ద ఎత్తున మంగళ హారతులతో స్వామివారికి స్వాగతం పలికాలని కోరారు. భక్తులు, గ్రామస్తులు అందరూ ఈ పవిత్ర ఉత్సవాలలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందాలని కోరారు. ఆలయ పరిసరాల్లో పూలతో, విద్యుత్ దీపాలతో ప్రత్యేక అలంకరణలు ఏర్పాటు చేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వహకులు రావుల సురేష్, తాళ్లపల్లి గోవర్ధన్, మాజీ ఎంపిటిసి మోటాపోతుల శివశంకర్ గౌడ్,



మార్క మొగిలి గౌడ్, మార్క రవి గౌడ్, చిర్ర మధు, పసునుంటి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# అమర వీరుల ఆశయాలను కొనసాగిద్దాం





కారేపల్లి, నవంబర్ 5 (పీపుల్స్ డైరీ) : బుధవారం స్థానిక కారేపల్లి మండల కేంద్రంలోని గల మాదారం, గుంపెల్ల గూడెం, పాత శనగలగడ్డ, రేగుల గూడెం, మంగలి తండా, గేట్ కారేపల్లి మొదలైన గ్రామాల్లో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ సబ్ డివిజన్ కార్యదర్శి భూక్య శివ నాయక్ మాట్లాడుతూ...

నవంబర్ 1 నుండి 9 వరకు అమరవీరుల సంస్కరణ సభలు జరపండని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ తెలంగాణ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా బుధవారం మాదారం, గొంపేట మొదలైన గ్రామాల్లో గ్రూప్ మీటింగ్ సభలు జండా ఆవిష్కరణ అమరవీరుల సంస్కరణ సభ జరపడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు భూక్య శివ నాయక్ మాట్లాడుతూ... భారత విప్లవ ఉద్యమ చరిత్రలో అనేకమంది కమ్యూనిస్టు విప్లవకార్లుల ఉద్యమ నిర్మాణం కోసం ప్రజల కోసం తమ అమూల్యమైన ప్రాణాలను తృణపాయంగా అర్పించారని అన్నారు. నవంబర్ నెలలోనే కమ్యూనిస్టులు విప్లవ కారులైన అగ్రశ్రేణి నాయకులు, కార్యకర్తలు అమరులు అయ్యారని అన్నారు. మార్క్సిజం, లెనినిజం మావో ఆలోచన విధానాన్ని మార్గదర్శకంగా తీసుకొని నక్సల్ బరి శ్రీకాకుళ పోరాట రైతన్న పోరాటాలు ముందుకు వచ్చాయని ఈ పోరాటాల ప్రభావంతో ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లో గోదావరి లోయ విప్లోద్యమానికి పునాదులు వేశారని ఈ విప్లవ ఉద్యమ స్ఫూర్తితో అనేక మంది ప్రజా ఉద్యమలకు నాయకత్వం వహించి ప్రజల తరఫున నిలబడి వారి హక్కుల కోసం నిరంతరం పోరాటాలు చేశారని అన్నారు. ప్రభుత్వం ఉద్యమాలను ఉక్కు పాదంతో అణిచి వేయాలని అనేక కుట్రలు పని ఎంతోమంది విప్లవకారులను నిర్దర్శనయంగా పూర్వకంగా కాల్చి చంపిందని అన్నారు. విప్లవకారుల నాయకత్వంలో పది లక్షల ఏకరాల పైగా పోడు భూములను ప్రజలకు సాధించి పెట్టిన చరిత్ర కమ్యూనిస్టు విప్లవ కారులకు వందనాలు అమరుల వీరులను స్మరించుకుంటూ సంస్కరణ సభలు జరుపుకోవడం ఉంటే వారి త్యాగాలను ఆశయాలను ముందుకు తీసుకువెళ్లడం అమర వీరులను స్మరించుకుంటూ ప్రతిఘటన ఉద్యమాలను నిర్మించినప్పుడు మాత్రమే వారికి నిజమైన మీవాడు అర్పించిన వారు అవుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకులు ధరావత్ బాలు, చందు, సైదులు, బంగారి, శైలజ కుమారి, పద్మ, పద్మజార్యాలి అశోక్, శ్రీరాములు, కుటుంబరావు, తదితరులున్నారు.

# మార్కెట్ ఆధునీకరణ పనులు సత్వరం పూర్తి చేయండి

## -మార్కెట్ ను సందర్శించిన సిపిఐ బృందం

**ఖమ్మం, నవంబర్ 5 (పీపుల్స్ డైరీ) :** ఖమ్మం వ్యవసాయ మార్కెట్ ఆధునీకరణ పనులు సత్వరం పూర్తి చేయాలని సిపిఐ డిమాండ్ చేసింది. బుధవారం సిపిఐ నాయకులు ఖమ్మం వ్యవసాయ మార్కెట్లో జరుగుతున్న ఆధునీకరణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా సిపిఐ నగర కార్యదర్శి ఎస్ కె. జానిమియా మాట్లాడుతూ... వ్యవసాయ ఉత్పత్తుల క్రయ, విక్రయాలు జరిగే సమయం కాబట్టి వీలైనంత తొందరగా నాణ్యతతో పనులను పూర్తి చేయాలన్నారు. తెలంగాణ రాష్ట్రంలో రెండవ పెద్ద వ్యవసాయ మార్కెట్ గా ఖమ్మం ఉందని తెలంగాణలోని ఖమ్మం, వరంగల్, నల్లగొండతో పాటు ఆంధ్రా నుంచి కూడా వచ్చి ఇక్కడ వ్యవసాయ ఉత్పత్తులను రైతులు విక్రయిస్తారని ఆయన తెలిపారు. రైతుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని వ్యవసాయ మార్కెట్ పనులను పూర్తి చేయాలని జానిమియా కోరారు. మిర్చి సీజన్ త్వరలో ప్రారంభం కానుందని రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. కేంద్ర ప్రభుత్వ తీరు వ్యవసాయ రంగాన్ని మరింత సంక్షోభంలోకి నెట్టేవిధంగా ఉందని పత్తి కొనుగోలుపై విధించిన ఆంక్షలను వెంటనే ఎత్తివేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు మహ్మద్ సలాం, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పగడాల మల్లేష్, మేకల శ్రీనివాసరావు, యానాలి సాంబశివరెడ్డి, జిల్లా సమితి సభ్యులు నూనె శశిధర్, వరద నర్సింహారావు, నాయకులు భూక్యా రవీందర్ తదితరులు పాల్గొన్నారు.



# శివనామస్మరణతో మారుమోగుతున్న దేవాలయాలు



**మొగుళ్ళపల్లి నవంబర్ (పీపుల్స్ డైరీ) :** మండలంలో బుధవారం కార్తీక పౌర్ణమి పర్వదినం సందర్భంగా భక్తులు ఉదయం నుండి అన్ని గ్రామాలలోని దేవాలయాలలో ఓం నమః శివాయ అంటూ శివ నామస్మరణతో ఆలయాలు మారు మారుమ్రోగాయి. మొగుళ్ళపల్లి శ్రీ సాంబమూర్తి దేవాలయంలో ప్రధాన అర్చకులు భైరవభట్ల వెంకటేశ్వర శర్మ, శివ పార్వతులకు అభిషేకం, దీపారాధనతో, ప్రత్యేక పూజలు, నిర్వహించి సర్వేజనా సుఖినోభవంతు అంటూ ఆ పరమేశ్వరుని ఆశీర్వాదం భక్తులకు ఎల్లప్పుడూ ఉండాలని అర్చకులు వెంకటేశ్వర శర్మ దీవించారు. భక్తులు భక్తి శ్రద్దలతో తమ ఇష్ట దైవాన్ని దర్శించుకున్నారు.

# మాజీ సర్పంచ్‌కు బిఆర్ఎస్ నాయకుల పరామర్శ



**గణపురం, నవంబర్ 05 (పీపుల్స్ డైరీ) :** మండలంలోని సీతారాంపురం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ రామంచ భద్రయ్య మంగళవారం రాత్రి రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి పరకాలలోని ఓ ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా బుధవారం బిఆర్ఎస్ నాయకులు పరమశించారు. భూపాలపల్లి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పోలుసాని లక్ష్మీ నరసింహా రావు, మాజీ ఎంపిటిసి మంద అశోక్ రెడ్డి, మాజీ సర్పంచ్ గంధం ఓదాకర్, లక్ష్మీనారాయణ, భద్రయ్య, రణదీర్ తదితరులు ఉన్నారు.

# చెల్పూర్ లో కార్తీక పౌర్ణమి భక్తి శోభ

- ఆలయంలో సామూహిక సత్యనారాయణ వ్రతాలు
- వేద మంత్రములతో మార్మోగిన చెల్పూర్ ఆలయం
- భక్తి తరంగాలతో కళకళలాడిన దేవస్థానం



**గణపురం, నవంబర్ 05 (పీపుల్స్ డైరీ) :** మండలంలోని చెల్పూర్ గ్రామంలోని శ్రీ సీతారామాంజనేయ స్వామి ఆలయంలో బుధవారం కార్తీక పౌర్ణమి పర్వదినం సందర్భంగా భక్తి ప్రబోధక వాతావరణం నెలకొంది. ఉదయం నుంచే భక్తజనం దేవస్థానానికి తరలివచ్చి, స్వామివారి అనుగ్రహం కోసం పూజలు, వ్రతాలు, హారతులు నిర్వహించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో సామూహిక రమా సత్యనారాయణ స్వామి వ్రతాలు ఘనంగా నిర్వహించారు. ఆలయ చైర్మన్ హనుమంత రావు, వేదపండితులు ఆకాష్ శుక్ల ఆధ్వర్యంలో వ్రత మహోత్సవం విజయవంతంగా పూర్తయింది. వేద మంత్రములు, శ్లోకాల మధ్య భక్తులు కుటుంబ సమేతంగా పాల్గొని భక్తి భావంతో వ్రత మహాత్మ్యాన్ని ఆస్వాదించారు. వేదపండితులు పాల్గొన్న ప్రతి కుటుంబానికీ ఆశీర్వచనములు అందించి, తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాధవరావు, పున్నం చందర్, నవీన్ రావు, గట్టు సాయి, దేవునూరి రాజు, తిరుపతి రావు, చందా అశోక్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# కార్తీక పౌర్ణమి సందర్భంగా పోటెత్తిన భక్తులు



**గోవిందరావుపేట, నవంబర్ 5 (పీపుల్స్ డైరీ) :** మండల కేంద్రంలోని కార్తీక పౌర్ణమి పురస్కరించుకొని బుధవారం శివాలయంలో భక్తుల అధిక సంఖ్యలో పాల్గొని కార్తీకదీపం వెలిగించడం జరిగింది, ఆలయ అర్చకులు గోపాలపురం సాయి తేజ భక్తులకు కుంకుమ పూజ లు, రుద్రాభిషేకాలు చేయించారు, భక్తులు తెల్లవారుజామునండి బాలేదు శివ నామసమరణతో మారం రోగింది, కార్తీక పౌర్ణమి సందర్భంగా మహిళల అధిక సంఖ్యలో పాల్గొని సామూహిక దీపారాధనలు చేయడం జరిగింది,

# మండల వ్యాప్తంగా కార్తీక పౌర్ణమి వేడుకలు



**ఆత్మకూర్, నవంబర్ 5 ( పీపుల్స్ డైరీ) :** ఆత్మకూరు మండల వ్యాప్తంగా ఉన్న ఆలయాల్లో కార్తీక పౌర్ణమి వేడుకల ను పురస్కరించుకొని భక్తులు కార్తిక దీపారాధన చేశారు. మండల కేంద్రంలోని పంచకూట శివాలయంలో, కటాక్షపూర్ గ్రామంలోని శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో భక్తులు దీపాలను వెలిగించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శివునికి అత్యంత ప్రీతికరమైన మాసం కార్తీక మాసం కావడంతో మహిళలు ఉదయం సాయంత్రం వేళల్లో వత్తుల తో దీపాలు వెలిగి పూజలు నిర్వహించారు

# చెల్పూర్ మహారాజ్ యూత్ అధ్యక్షుడుగా బీరెల్లి సుమన్

గణపురం, నవంబర్ 05 (పీపుల్స్ డైరీ) : మండలంలోని చెల్పూర్ గ్రామ పంచాయతీ పరిధి మహారాజ్ యూత్ అధ్యక్షుడుగా గ్రామానికి చెందిన బీరెల్లి సుమన్ ఎన్నికయ్యారు. గ్రామంలో మహారాజ్ యూత్ కార్యవర్గ సమావేశంలో బుధవారం నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షుడుగా బీరెల్లి కళ్యాణ్, ప్రధాన కార్యదర్శి గా అల్లూరి ప్రణయ్ కోశాధికారిగా అల్లూరి శ్రీధర్ బీరెల్లి మహేందర్, గౌరవ అధ్యక్షుడుగా బీరెల్లి నరేష్ లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా సుమన్ మాట్లాడుతూ... తన ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికీ పేరు పేరునా కృతజ్ఞతలు తెలిపారు. సంఘం అభివృద్ధికి కృషి చేస్తానని సుమన్ తెలిపారు.



EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY **KONDAPARTHI KIRAN,** PRINTED AT SATYANARAYANA PRINTERS, H.NO.4-6-144, TILAK ROAD, KARIMNAGAR-505001, KARIMNAGAR DISTRICT, TELANGANA, STATE. PUBLISHED AT H.NO. 10-3-488, OPP: RTC WORK SHOP, KARIMNAGAR-505001, KARIMNAGAR DISTRICT, TELANGANA STATE,
**EDITOR : KONDAPARTHI KIRAN.RNI NO: TEL/TEL/2009/28544, CELL:9493019044,** e-mail : peoplesdairydaily@gmail.com